సమావేశము - II
వాల్యూము - III
నెం. 1

వెల : రూ. 00-00
14 నవంబర్, 2014
శుక్రవారము,
(శక సం. 1936,
కార్తీక - 23)

# తెలంగాణ శాసన సభ కార్యకలాపాలు

## అధికార నివేదిక

## విషయ సూచిక


| | | | |
|---|---|---|---|
| 1. | నక్షత్రపు గుర్తుగల ప్రశ్నలు - వాగ్రూప సమాధానాలు | ... | 01 |
| 2. | నక్షత్రపు గుర్తుగల ప్రశ్నలు - వాగ్రూప సమాధానాలు (అనుబంధం-1) | ... | 00 |
| 3. | సభా కార్యక్రమము : వాయిదా తీర్మానాల అనుమతి గురించి | ... | 00 |
| 4. | జీరో అవర్ | ... | 00 |
| 5. | 2014-2015 సంవత్సరానికి వార్షిక ఆదాయ -వ్యయ పట్టిక (బడ్జెట్) గ్రాంట్ల కొరకు అభ్యర్థనలు | ... | 00 |
| 6. | కోత తీర్మానముల ప్రతిపాదన **(అనుబంధం-2)** | ... | 00 |
| 7. | అనధికార తీర్మానం | ... | 00 |
| 8. | 2014-2015 సంవత్సరానికి వార్షిక ఆదాయ-వ్యయ పట్టిక (బడ్జెట్)పై సాధారణ చర్చకు ఆర్థిక, ప్రణాళిక శాఖ మంత్రి ప్రత్యుత్తరం | ... | 00 |

# తెలంగాణ శాసన సభ

## ప్రధాన అధికారులు

| | | |
|---|---|---|
| సభాపతి | : | శ్రీ ఎస్. మధుసూధనాచారి |
| ఉప సభాపతి | : | శ్రీమతి పద్మా దేవేందర్ రెడ్డి |
| కార్యదర్శి | : | డా. ఎస్. రాజ సదారామ్ |
| ఉప కార్యదర్శులు | : | డా. వి. నరసింహాచార్యులు<br>శ్రీమతి టి. సుశీల |
| సహాయ కార్యదర్శులు | : | శ్రీ టి. బి. జయచందర్<br>శ్రీ ఎస్. దుర్గాప్రసాద్<br>శ్రీ సి.హెచ్. ఉపేందర్ రెడ్డి<br>శ్రీమతి ఎ. చంద్రభాగ<br>శ్రీమతి వి.ఎన్. ప్రసన్నకుమారి |
| చీఫ్ రిపోర్టర్ | : | శ్రీ పి. శ్రీనివాస్ |

# తెలంగాణ శాసన సభ కార్యకలాపాలు

## అధికార నివేదిక

## [రెండవ సమావేశము - ఏడవ రోజు]

### శుక్రవారము, నవంబరు 14, 2014

[సభ ఉ.గం. 10.00 లకు ప్రారంభమైనది]

[గౌరవ సభాపతి అధ్యక్ష స్థానములో ఉన్నారు]

### నక్షత్రపు గుర్తుగల ప్రశ్నలు – వాగ్రూప సమాధానాలు

**MR. Speaker:- Let us now start with Question Hour.** Question No. 51(371).

### ఉపాధ్యాయుల హేతుబద్ధీకరణ

ప్రశ్న నెం. 51 (371)– సర్వశ్రీ డా।।కె. లక్ష్మణ్ (ముషీరాబాద్), జి. కిషన్ రెడ్డి (అంబర్‌పేట), ఎన్.వి.ఎస్.ఎస్. ప్రభాకర్ ( ఉప్పల్), చింతల రామచంద్రారెడ్డి (ఖైరాతాబాద్), టి. రాజాసింఘ్, (ఘోషామహల్) :– గౌరవనీయులైన విద్యా శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా : (ఎ) ప్రభుత్వ పాఠశాలల్లో ఉపాధ్యాయుల, హేతుబద్ధీకరణను చేపడుతున్న విషయం వాస్తవమేనా ;

(బి) అయితే, అందుకోసం పాటించే మార్గదర్శక సూత్రాలు ఏమిటి ;

(సి) ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య పెంచేందుకు తీసుకున్న చర్యలు ఏమిటి?

51 (371)–A. విద్యా శాఖ మంత్రి ( శ్రీ జి. జగదీష్‌రెడ్డి) (ఎ) అవునండి.

(బి) 27–09–2014 తేదీగల విద్యా (పాఠశాల – సర్వీసెస్ – II) శాఖ, జి.ఓ.ఎం.ఎస్. నెం. 6 ద్వారా మార్గదర్శక సూత్రాలు జారీ చేయడమైంది.

(సి) విద్యా సంవత్సర ప్రారంభంలో ప్రత్యేక ప్రచారాలను నిర్వహించడం ద్వారా ఎక్కువ మంది విద్యార్థులు పాఠశాలల్లో పేరు నమోదు చేసుకోవడానికి అన్ని చర్యలను తీసుకోవడమయింది.

డా.కె. లక్ష్మణ్: అధ్యక్షా, సమైక్య రాష్ట్రంలో, వెనుకబడ్డ తెలంగాణ ప్రాంతంలో, ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాలలో, పేద బస్తీలలో విద్యకు నోచుకోకుండా, మన ప్రాంత బిడ్డలు అభివృద్ధిలో భాగస్వాములు కాలేదనే విషయాన్ని మనం తెలుసుకోవాలి. బంగారు తెలంగాణ దిశగా మనం బాటలు వేయాలని అనుకుంటున్నాము. మన పిల్లలను బంగారు బిడ్డలుగా తయారుచేస్తే కాని మన స్వప్నం సాకారం కాదనే విషయాన్ని నేను మీ ద్వారా ప్రభుత్వం దృష్టికి తీసుకొస్తున్నాను. హేతుబద్ధీకరణ అనేది, గత ప్రభుత్వాలు చేసాయి కాబట్టి మనం కూడా చేయాలనే ఆలోచన ఏమాత్రం సరైనది కాదు. స్థానికసంస్థలు కూడా విద్యాలయాలను నడిపించే వెసులుబాటు ఆంధ్రా ప్రాంతంలో ఉన్నాయి. ఆ ప్రాంతంలో even municipalities can run their own schools. దురదృష్టవశాత్తు తెలంగాణ ప్రాంతంలో మున్సిపాలిటీలు, స్థానిక సంస్థలు, పట్టణ ప్రాంతాలలో స్కూళ్లు నడిపించే సౌకర్యం లేదు. తద్వారా నిరక్షరాస్యత తెలంగాణలో పెద్దఎత్తున కొనసాగడం జరుగుతోంది. నేను బడ్జెట్ స్పీచ్‌లో కూడా చెప్పాను. ఆర్థికమంత్రి గారు, విద్యారంగం మీద పెట్టే ఖర్చంతా మానవ వనరుల అభివృద్ధి కోసమే అని అన్నారు. రేషనలైజేషన్ పద్ధతిని గత ప్రభుత్వాలు అవలంబించాయి. అది ఆనవాయితీగా వస్తుంది. ఆ ఆనవాయితీని కొనసాగించరాదని చెబుతున్నాను. 2011లో రేషనలైజేషన్ ప్రక్రియ జరిగింది. ఏ ఉద్దేశ్యంతో అయితే గత ప్రభుత్వాలు, ప్రభుత్వ సంస్థల ద్వారా పాఠశాలలు నెలకొల్పారో, ఆ పాఠశాలలను పటిష్టం చేయడానికి, విద్యార్థులను ఆకర్షించుకోడానికి ఇతరత్రా ప్రయత్నాలు చేస్తే బాగుంటుంది. ఏ విధంగా చేస్తే విద్యార్థుల సంఖ్య పెరుగుతుందో చూడాలి. టీచర్ల నియామకం పూర్తయ్యింది, పాఠశాలలు కొనసాగుతున్నాయి, సంఖ్య లేదనే నెపంతో రేషనలైజేషన్ చేశారు. ఇది ఒక తిరోగమన చర్యగా మనం భావించవలసి వస్తుంది. ఆచార్య జయశంకర్ గారి పేరుతో బడిబాట కార్యక్రమం జరిపిస్తామంటున్నారు. చిత్తశుద్ధితో ఈ బడిబాట కార్యక్రమాన్ని చేపడితే బాగుంటుంది. ఇవ్వాళ కనీస విద్యకు నోచుకోకుండా

ఉన్నటువంటి పిల్లలు చాలా మంది ఉన్నారు. ఆర్థిక స్థోమత లేదని, కూలికి పంపిస్తే పదిరూపాయలు వస్తాయనే ఆలోచనతో పేద కుటుంబాలు ఈరోజు ఆ పిల్లలను పనికి పంపిస్తున్నారు. వాళ్లను ఆకట్టుకునే ప్రయత్నం చెయ్యాలి. బడిబాటలకు సంబంధించి, కేవలం ప్రభుత్వం వైపు నుండే కాకుండా, అనేక సామాజిక సంస్థలను ఇందులో భాగస్వామ్యం చేసి పిల్లలను ఆకట్టుకునే ప్రయత్నం చేయాలి. ఇవ్వాళ పాఠశాలల సంఖ్య తక్కువగా ఉంది కాబట్టి, టీచర్లు ఎక్కువగా ఉన్నారు కాబట్టి రేషనలైజేషన్ చేసి టీచర్లను మరొక చోటికి పంపిస్తున్నారు. ప్రాథమిక పాఠశాలలకు సంబంధించి, ఒకవేళ మీరు చెప్పినట్లుగానే 20 మంది కంటే తక్కువ విద్యార్థులుంటే, ఒక కిలోమీటరులో దూరంలో ఉన్న పాఠశాలలకు ఆ పిల్లలను పంపిస్తామని అంటున్నారు. టీచర్లు అవసరమైన చోట ఈ టీచర్లను బదిలీ చేస్తామని అంటున్నారు. ఇది మంచిది కాదు. నాకున్న సమాచారం మేరకు సబ్జెక్ట్ టు కరెక్షన్, ఇవ్వాళ ఇరవై మంది విద్యార్థులు కంటే తక్కువగా ఉన్న ప్రాథమిక పాఠశాలలు మన రాష్ట్రంలో 2500పైచిలుకు ఉన్నాయి. ప్రాథమిక పాఠశాలలకు సంబంధించి 19 మంది, 18 మంది, 15 మంది ఉన్న పిల్లలందరినీ, మీరు ఒక కిలోమీటరు దూరంలో, అందుబాటులో ఉండే పాఠశాలలకు పంపిస్తామంటున్నారు. ఆ విధంగా బదిలీ చేస్తామంటున్నారు. అక్కడ టీచర్లను తీసివేసి ఇంకొక పాఠశాలకు నియమింపచేసే ప్రయత్నం చేస్తున్నారు. విద్యార్థులను ఆకట్టుకోలేని పరిస్థితి ఉంది కనుక మీరు ఇంకా ప్రయత్నం చెయ్యాలి. పిల్లలు చదువుకోడానికి రావడం లేదని మనం నిరాశ చెంది, ఈ గ్రామం నుండి పక్క గ్రామానికి పంపించే ప్రక్రియ మంచిది కాదు. 760పైగా అప్పర్ ప్రైమరీ స్కూల్స్ ఉన్నాయి. వాటిని మనం పూర్తిగా మూసివేయవలసిందే. హైస్కూల్స్‌కి సంబంధించి, 75 స్టూడెంట్స్ కంటే తక్కువగా ఉంటే, రేషనలైజేషన్ క్రింద టీచర్లను ఇంకొక ప్రాంతానికి బదిలీ చేసి, ఈ పిల్లలను మళ్లీ ఇతర హైస్కూల్స్‌కి పంపించే పరిస్థితి వస్తే, 4213 పాఠశాలలు మూత పడే ప్రమాదం ఉంటుంది. ఏ ఉద్దేశ్యంతో ఆ పాఠశాలలు నెలకొల్పారో, ఆ ఉద్దేశ్యం దిశగా మనం ప్రయత్నించాలి. దానిని నెరవేర్చే ప్రయత్నం చేయాలి. ఎందుకు మనం నిరాశ పడాలి, ఎందుకు వెనక్కివెళ్లాలి? అందరం కలిసి పనిచేద్దాము. పిల్లలను రప్పించే ప్రయత్నం చేద్దాము.

10.15 ఉ. తప్పకుండా ఆ ప్రయత్నం చేద్దాం. కానీ దయచేసి మీరు సంఖ్యాపరంగా విద్యార్థులు తక్కువగా ఉన్న పాఠశాలలను మాత్రం మూసివేయవద్దు. అన్ని ఉపాధ్యాయ సంఘాలు కూడా దీనిని వ్యతిరేకిస్తున్నాయి. డి.ఎస్.సి నియామకాల కోసం నిరుద్యోగ యువత ఎదురు చూస్తున్నారు. ముఖ్యంగా ఏజెన్సీ, గిరిజన ప్రాంతాలలోని పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య చాలా తక్కువగా ఉన్నదని చెప్పారు. వాస్తవానికి గిరిజన ప్రాంతాలలో పది మంది విద్యార్థులు పాఠశాలకు రావడమే కష్టం. ప్రభుత్వ పాఠశాలలను కొనసాగించాలంటే కనీసం 20 మంది విద్యార్థులుండాలని, ఏజెన్సీ ప్రాంతాలలో అయితే 15 మంది విద్యార్థులున్నా సరిపోతుందని చెప్పారు. ఇక్కడ అనేక మంది ఎస్.టి. ఎమ్మెల్యేలు ఉన్నారు, వారికి వాస్తవ పరిస్థితులు తెలుసు. గిరిజన విద్యార్థులకు విద్యను అందించడానికి ఏ రకమైన చర్యలు తీసుకోవాలనేది ప్రభుత్వం ఆలోచించాలి.

రేషనలైజేషన్ అమలు చేసినట్లైతే ఒక్క హైదరాబాదు నగరంలోనే 450 పాఠశాలలు మూతపడతాయి. హైదరాబాదు నగరంలోనే ఇటువంటి పరిస్థితి ఉంటే ఇక గ్రామాల పరిస్థితి ఆలోచించండి. హైదరాబాదులో 38 లక్షల మంది బాల కార్మికులున్నారు, వారి హక్కులను కాపాడాల్సిన బాధ్యత మనందరిది. వారి హక్కులను కాలరాసే వ్యవస్థను ఈ సమాజం కోరుకోవడం లేదు. వారందరిని పాఠశాలకు పంపించే ప్రయత్నాలు మనందరం కలిసి చేద్దాం. కాబట్టి విద్యాశాఖ మంత్రి గారు ఈ విషయాన్ని పునఃపరిశీలించాలి. మనం కోరుకున్న బంగారు తెలంగాణ రూపుదిద్దుకోవాలంటే జి.ఓ.నెం.6ను మరొక్కసారి పునరాలోచించి, మార్పులు చేసి రేషనలైజేషన్ సిస్టం కాకుండా రెండు సంవత్సరాలు నిలిపివేసి మనందరం కలిసి బాలకార్మిక వ్యవస్థను నిర్మూలించడానికి ప్రయత్నం చేసి, అప్పుడు కూడా మనం అనుకున్న లక్ష్యం నెరవేరకపోతే కచ్చితంగా రెండు సంవత్సరాల తరువాత రేషనలైజేషన్‌కు అవకాశమిద్దాం. కాబట్టి దయచేసి మంత్రి గారు సహృదయంతో ఆలోచించి బడుగు, బలహీన వర్గాలకు విద్య అందడం లేదు కాబట్టి వారందరినీ విద్యావంతులను చేయడానికి ఈ ప్రభుత్వం కృషి చేయాలని మీ ద్వారా మంత్రి గారిని విజ్ఞప్తి చేస్తున్నాను.

శ్రీ ఎన్.వి.యస్.యస్ ప్రభాకర్: అధ్యక్షా, ఇది చాలా ముఖ్యమైన ప్రశ్న. గౌరవ మంత్రి గారు కొన్ని విషయాలు చెప్పారు. నేను ఎమ్మెల్యేగా ఎన్నికైన తరువాత విద్యా దర్బార్‌ను ఏర్పాటుచేసి నా నియోజకవర్గంలోని ప్రాథమిక, ఉన్నత పాఠశాలల హెడ్‌మాస్టర్లను, ఉన్నతాధికారులను, విద్యా కమిటీలను ఆహ్వానించి సమావేశం నిర్వహించాం. ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల హాజరు పట్టిక ఎట్లా తగ్గుతున్నది, దానితోబాటు ఉత్తీర్ణత శాతం ఎలా తగ్గుతున్నది అనే అంశాలతోబాటు మధ్యాహ్న భోజనం అమలు పనితీరుకు సంబంధించి కూడా చర్చించడం జరిగింది. రాష్ట్రంలోని అన్ని ప్రభుత్వ పాఠశాలలో ఉపాధ్యాయుల కొరత చాలా తీవ్రంగా ఉన్నది. ప్రతి సంవత్సరం డి.ఎస్.సి పరీక్షలు నిర్వహించి నియామకాలు జరిగితే పరిస్థితి మెరుగ్గా ఉండేది. అందువల్ల ప్రతి సంవత్సరం డి.ఎస్.సి. నిర్వహించి నియామకాలు జరపాలని మీ ద్వారా మంత్రి గారిని కోరుతున్నాను.

ప్రైవేటు పాఠశాలలు ఒకే గల్లీలో మూడు ఉన్నప్పటికీ పోటీపడి విద్యార్థుల సంఖ్యను పెంచుకోవడంతోబాటు విద్యా ప్రమాణాలను కూడా పాటిస్తున్నారు. అదే ప్రభుత్వ పాఠశాలల విషయానికొస్తే ప్రభుత్వ పాఠశాలలో చదువుకునే విద్యార్థులకు ఉచిత విద్య, యూనిఫాంలు, మధ్యాహ్న భోజనం, పుస్తకాలు అందిస్తున్నారు. పేద, బడుగు, బలహీన, దళిత, గిరిజన, మైనారిటీ వర్గాలకు చెందిన విద్యార్థులను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించుకొని వారి విద్యా ప్రమాణాలను పెంచడానికి ప్రయత్నం చేయాలని కోరుతున్నాను. ఇంగ్లీష్, తెలుగు మీడియంలు కలిపి ఉన్న పాఠశాలలలో కూడా విద్యార్థులు చేరడం లేదు. ప్రభుత్వ పాఠశాల అనగానే దయనీయమైన పరిస్థితులు కనిపిస్తున్నాయి. దేశంలోని ప్రతి ప్రభుత్వ పాఠశాలలో మరుగుదొడ్లు నిర్మించాలని, స్వీపర్, వాచ్‌మెన్ ఉండాలని సుప్రీం కోర్టు ఆదేశించినప్పటికీ ఇంకా మనం వాటిని పూర్తి స్థాయిలో అమలు చేయలేకపోతున్నాం.

నా నియోజకవర్గంలో వెస్లీ ఎయిడెడ్ పాఠశాల ఉన్నది. ఎయిడెడ్ పోస్టులు కూడా ఉన్నాయి. ఆ బిల్డింగు శిథిలావస్థలో ఉన్నది కాబట్టి ప్రభుత్వం కొత్త బిల్డింగును నిర్మించాలని కోరుతున్నారు, ఆ ఫైలు ప్రభుత్వం దగ్గర పెండింగులో ఉన్నది. ఆ ఫైలు త్వరగా పరిష్కారమైతే మేలు జరుగుతుందని విజ్ఞప్తి చేస్తున్నారు. అంతే కాకుండా పాఠశాలల ప్రమాణాలు పెంచడానికి ఇది సరైన సమయం. ఉన్నత ప్రమాణాలను పెంచడంతోబాటు ఉత్తీర్ణతా శాతాన్ని పెంచడానికి ప్రత్యేకంగా కౌన్సిలింగ్ నిర్వహించి 80% ఉత్తీర్ణత సాధించే విధంగా గౌరవ మంత్రిగారు చర్యలు తీసుకుంటే బంగారు తెలంగాణ సాధించుకోవచ్చని మీ ద్వారా మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ జి. కిషన్ రెడ్డి: అధ్యక్షా, ప్రభుత్వ పాఠశాలలకు సంబంధించి నేను గత పది సంవత్సరాలుగా నిరంతర కృషి చేశాను. స్వాతంత్ర్యం వచ్చిన తరువాత నేను ఎమ్మెల్యేగా ఎన్నికయ్యే వరకు నా నియోజకవర్గంలో కేవలం 8 పాఠశాలలకు మాత్రమే ప్రభుత్వ భవనాలుండేవి. నేను ఎమ్మెల్యేగా ఎన్నికైన తరువాత ప్రభుత్వ పాఠశాలలలో 17 కొత్త భవనాల నిర్మాణం చేపట్టాం. ఒక ప్రభుత్వ ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో అడ్మిషన్ సమయంలో క్యూలైన్‌ను మెయింటైన్ చేయడం కోసం పోలీసులను పిలవాల్సిన పరిస్థితులు వచ్చాయి. దానిని ప్రభుత్వ పాఠశాల అనకుండా కిషన్‌రెడ్డి స్కూల్ అంటారు. మనందరం అంకిత భావంతో పనిచేస్తే సాధించలేనిది ఉండదు. ఈ పాఠశాలలో మొదటి తరగతిలో ఎ, బి, సి, డి సెక్షన్‌లు, రెండవ తరగతిలో ఎ, బి, సి, డి సెక్షన్‌లున్నాయి. మొత్తం పాఠశాల సంఖ్య 1400. దీని చుట్టుప్రక్కలున్న ప్రైవేట్ పాఠశాలలన్నీ మూసివేశారు. ఈ పాఠశాలలో వంద శాతం ఉత్తీర్ణత ఉంటుంది. ప్రభుత్వ పాఠశాలలో టాపర్స్ ఉన్నారంటే వారు ఈ పాఠశాలకు చెందినవారే ఉంటారు. ఈ పాఠశాలలో చదువుకునే చాలా మంది విద్యార్థులకు బస్తీల నుంచి వస్తారు కాబట్టి పాఠశాలలో ఉండే మరుగుదొడ్లను ఎలా ఉపయోగించుకోవాలో కూడా వారికి తెలియదు. టాయిలెట్లను శుభ్రం చేసిన పది నిమిషాలకే మళ్లీ అపరిశుభ్రం చేస్తారు. 1400 మంది విద్యార్థులున్న ఈ పాఠశాలలో టాయిలెట్ల క్లీనింగ్‌కు మనిషిని ప్రభుత్వం ఏర్పాటు చేయలేదు. అందువల్ల నేను నా జీతం నుంచి చెల్లించి టాయిలెట్ల పరిశుభ్రత కోసం మనిషిని ఏర్పాటుచేయడం జరిగింది. అంతే కాకుండా ప్రైవేటు నిధులతో అక్కడ చిన్న రూమును కట్టించి వాచ్‌మెన్‌ను కూడా పెట్టాను. 1400 మంది విద్యార్థులున్నారు కాబట్టి మరుగుదొడ్లను గంటకొకసారి శుభ్రం చేయాల్సి ఉంటుంది. కాబట్టి ఒక వ్యక్తిని కేవలం మరుగుదొడ్లు శుభ్రం చేయడం కోసమే నియమించాల్సి ఉంటుంది. అమ్మాయిలైతే అసలు టాయిలెట్‌కు వెళ్లక అనేక ఆరోగ్య సమస్యలు వస్తుంటాయి కాబట్టి ఈ రకమైన విషయాల పట్ల ప్రభుత్వం దృష్టిని కేంద్రీకరించాలి. అదే విధంగా ప్రైవేట్ ఎయిడెడ్ పాఠశాలల మెరిట్‌ను బట్టి డీఫంక్ట్ అయిపోతే గత 7 సంవత్సరాల నుంచి ప్రభుత్వం టేకప్ చేసి డి.ఇ.ఓ. గారిని దానికి స్పెషల్ ఆఫీసర్‌గా నియమించారు. కానీ అక్కడ 220 మంది విద్యార్థులుంటే కేవలం ముగ్గురు టీచర్లు మాత్రమే ఉన్నారు. ప్రభుత్వం టేకప్ చేసినప్పటికీ ఈ పాఠశాలకు విద్యా వాలంటీర్లను కూడా నియమించలేకపోతున్నది. జిల్లాల వారీగా ప్రభుత్వ పాఠశాలల స్థితిగతులను మెరుగుపర్చడం కోసం అందరు శాసనసభ్యులతో ఒక ప్రత్యేక సమావేశాన్ని నిర్వహించి పాఠశాలల నిర్వహణను మెరుగుపరచాలి. ఏ విధంగా పార్లమెంటు సభ్యులు కొన్ని పాఠశాలలను మెరుగుపర్చడం కోసం దత్తత తీసుకున్నారో అదే విధంగా మన శాసనసభ్యులం కూడా ఆయా నియోజకవర్గాలలోని కొన్ని పాఠశాలలను దత్తత తీసుకుని స్థితిగతులను మెరుగుపర్చే విధంగా చర్యలు తీసుకుంటే ప్రభుత్వ పాఠశాలల పట్ల ప్రజలకు విశ్వాసం పెరుగుతుందని నేను ఈ మధ్యనే గౌరవ ముఖ్యమంత్రికి కూడా చెప్పాను. ఆ విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని మీ ద్వారా కోరుతున్నాను.

శ్రీ చింతల రాంచంద్రారెడ్డి: అధ్యక్షా, విద్యార్థులు మంచిగా చదువుకుని సమాజంలో ఒక ఉన్నత స్థానానికి ఎదగడానికి అవకాశం కల్పించే కనీస బాధ్యత ఈ ప్రభుత్వానిదని మనం గుర్తించాలని నేను భావిస్తున్నాను. రేషనలైజేషన్ పేరు మీద గౌరవ మంత్రి గారు చెప్పిన విషయంలో ఈనాడు మన రాష్ట్రంలో 28,727 పాఠశాలలుంటే 1,27,000 మంది ఉపాధ్యాయులున్నారు. మంత్రి గారు చెప్పిన

రేషనలైజేషన్ విధానాన్ని పాటిస్తే 2,528 ప్రాథమిక పాఠశాలలు, 924 ఉన్నత పాఠశాలలు మూతపడే అవకాశమున్నది. సెకండరీ గ్రేడ్ ఉపాధ్యాయ పోస్టులు ఈనాటికి కూడా 10,033 ఖాళీగా ఉన్నాయి. 10,033 మంది ఉపాధ్యాయుల కొరతతో మన విద్యా బోధన నడుస్తుందంటే ప్రభుత్వం ఆలోచన చేయాలి. అదే విధంగా సెకండరీ గ్రేడ్ పాఠశాలలో 2,783 మంది టీచర్ల పోస్టులు ఖాళీగా ఉన్నాయి. 8, 9, 10 తరగతులకు సంబంధించి 1500 ఖాళీలున్నాయి.

నా నియోజకవర్గంలో 11 ప్రభుత్వ ఉన్నత పాఠశాలలున్నాయి. హైదరాబాదులో ఉన్న మొత్తం 181 ప్రాథమిక, ఉన్నత పాఠశాలల మెయింటెనెన్స్ గురించి రూ.280 కోట్ల ప్రణాళికను తయారుచేసి కలెక్టర్ ప్రభుత్వానికి పంపినప్పటికీ ఇప్పటివరకు ప్రభుత్వం స్పందించలేదని వారు చెప్పారు. నా నియోజకవర్గంలోని 11 ప్రభుత్వ పాఠశాలలోని టాయిలెట్లను శుభ్రం చేయడానికి నా సొంత నిధులను వెచ్చించి మనుషులను పెడతానని హెడ్‌మాస్టర్లకు చెప్పినప్పటికీ ఇప్పటివరకు అందుకు పర్మీషన్ ఇవ్వలేదు. ఈ పాఠశాలలో నీరు, లైట్లు, ఫ్యాన్లు వంటి వసతులేమీ లేవు. గ్రేటర్ హైదరాబాదు నగరంలోని అతి పెద్ద నియోజకవర్గమైన నా నియోజకవర్గంలో రెండు రాష్ట్రాల ముఖ్యమంత్రులు, గవర్నరు గారు నివాసముంటున్న ప్రాంతంలోనే ఈ రకమైన పరిస్థితులుంటే కుగ్రామాలలోని ప్రభుత్వ పాఠశాలల పరిస్థితి ఏ విధంగా ఉంటుందనేది మనం ఆలోచించాలి. కొన్ని కోట్ల రూపాయలు ఖర్చుపెట్టి కంప్యూటర్లను కొనుగోలుచేసి పాఠశాలలకు ఇచ్చినప్పటికీ విద్యార్థులకు బోధించడానికి ఇన్‌స్ట్రక్టర్లు లేరు.

కె.జి. నుంచి పి.జి. వరకు ఉచిత నిర్బంధ విద్య అని గౌరవ ముఖ్యమంత్రి గారు చెప్పారు. కానీ ఇప్పటికి కూడా 15 యాజమాన్యాలతో మన పాఠశాలలు నడుస్తున్నాయి. మండల పరిషత్, జిల్లా పరిషత్, రెసిడెన్షియల్ పాఠశాలలు, ఐ.టి.డి.ఏలు, కస్తూర్బా, ఆదర్శ పాఠశాలలు మొదలైనవి 15 రకాల యాజమాన్యాల కింద రాష్ట్రంలోని పాఠశాలలు నడుస్తున్నాయి. ఈ 15 రకాల పాఠశాలల్లో ప్రభుత్వం ఉచిత విద్యను అందిస్తున్నది. ఇంటర్మీడియట్, డిగ్రీ విద్యను ఉచితంగా అందిస్తున్నారు. ఫీజు రీయింబర్స్‌మెంటు పేరుమీద కొన్ని వేల కోట్ల రూపాయలు ప్రభుత్వం చెల్లిస్తున్నప్పటికీ కె.జి. నుంచి పి.జి. వరకు ఉచిత నిర్బంధ విద్య అని ఎందుకు ఈ ప్రభుత్వం చెబుతున్నదో నాకైతే అర్థం కావడం లేదు.

10.30 ఉ.

(అంతరాయం)

శ్రీ జి.జగదీష్ రెడ్డి : మీరు ప్రశ్న ఏమి వేశారు. దానికి సంబంధించి ఎంత మంది అయినా అడగండి? కాని డీవియేట్ కావద్దు. ప్రశ్న అడ్మిషన్స్‌కు సంబంధించిన విషయం . ప్రశ్న వేరే వుంది. ఈ ప్రశ్న రేషియోకు సంబంధించినది. దానికి సంబంధించి మాట్లాడండి?

(అంతరాయం)

శ్రీ డా. కె. లక్ష్మణ్ : కొత్త సాంప్రదాయం తేవద్దు. ప్రశ్న వేశాము. మంత్రిగారు జవాబు ఇచ్చిన తరువాత మిగతా సభ్యులకు అవకాశం ఇవ్వండి? అన్నిటికి కలిపి ఒక్కటే సమాధానం చెప్పితే ఎట్లా ? అది మంచి పద్ధతి కాదు.

మిస్టర్ స్పీకరు: సిగ్నెటరిస్ అందరు అయిన తరువాత మినిష్టరుగారు సమాధానం చెప్పుతారు.

శ్రీ జి. జగదీష్‌రెడ్డి: లక్ష్మణ్ గారు చేసిన సూచనలు మంచిగా వున్నాయి. ఎవరు అయితే సిగ్నెటరీస్ వున్నారో వారికి ముందు అవకాశం ఇవ్వాలి. ఈ సాంప్రదాయం గతంలో కూడా వుంది. ఎవరు ప్రశ్న వేసినా సబ్జెక్ట్ డీవియేట్ కాకూడదు. కానీ డీవియేట్ అవుతున్నారు. వాస్తవానికి లక్ష్మణ్, ప్రభాకర్‌గారు మంచి విషయాలు ప్రస్తావించారు. సంతోషం. నేను వారికి ధన్యవాదాలు తెలియచేస్తున్నాను. ఒక్క ప్రభుత్వమే కాదు, ఇతర సభ్యులు అందరి మీద భాధ్యత వుంది. వారు స్ఫూర్తిని ఇచ్చి కొనసాగించాలి. నేను వారికి విజ్ఞప్తి చేస్తున్నాను. గౌరవ సభ్యులు ప్రశ్న వేసిన సందర్భంలో టీచర్సు ఒప్పుకోలేదు, యూనియన్స్ వ్యతిరేకిస్తున్నారన్నారు. అది కరెక్టు కాదు. 40 టీచర్ యూనియన్స్‌ను పిలిచి అందరి సమక్షంలో మాట్లాడడం జరిగింది. ఏకగ్రీవంగా నిర్ణయం తీసుకున్నాము. అది మొదటి సారిగా చరిత్రలో, మేము వచ్చిన తరువాత అట్లా చేయడం జరిగింది. సభలో గందరగోళం వుంది. రేషనలైజేషన్ అంటె తీసివేయడం కాదు. లేని చోట ఇవ్వడం అని గుర్తు పెట్టుకోవాలి. స్కూలులో 20 మంది వున్నారో అక్కడ 10 మంది టీచర్సువున్నారు. అది ఎట్లా కరెక్టు అవుతుందో ఆలోచనచేయాలి. ఆ పరిస్థితి ఎందుకు ఏర్పడింది? ఆనాడు వున్న పరిస్థితిలో అప్పుడు విద్యార్థులు ఎక్కువగా వుండవచ్చు. ఆ పరిస్థితిలో శాంక్షన్ అయి వుండవచ్చు. టీచర్సు కౌన్సిలింగ్ ద్వారా వెళ్లి వుండవచ్చు. తరువాత కాలంలో విద్యార్థులు సంఖ్య తగ్గవచ్చు. మొదట 50 మంది వుండవచ్చు. మొదట తరగతిలో 10 మంది చేరవచ్చు. ఇతర కారణాలు వుండవచ్చు. తల్లిదండ్రులు షిఫ్టు కావడం వల్ల వెళ్లి పోవచ్చు. విమర్శ చేయడం లేదు. ఇవాళ వున్న వాస్తవ పరిస్థితిని దృష్టిలో పెట్టుకుని, ప్రభుత్వ డబ్బు వృధా కాకుండా ఉపాధ్యాయులందరిని సరిగా వినియోగించుకుని మంచి విద్యను అందించడానికి చేసిన రేషనలైజేషన్ ఉద్దేశ్యం . ఎవరు ప్రవేశ పెట్టినా, మంచి ఉద్దేశ్యం వుంది. మంచి పనికొనసాగించాలి. ఎవరు చేశారని కాదు. వదిలివేయాలని

ప్రభుత్వం భావంచడం లేదు. అది అవసరం . రద్దు చేస్తున్నారు అన్నారు. ఎక్కడ కూడా రేషనలైజేషన్ అంటె, తీసివేయడం కాదు. దీంట్లో ఒకపద్ధతి ప్రకారం వ్యవస్థను నిర్వహించుకోవడం . 10 మంది టీచర్సు వున్న చోట 20 మంది విద్యార్థులు వున్నారు. అవసరమైన వారిని వుంచి, మిగతా వారిని తీసివేయడం జరుగుతున్నది. 150 విద్యార్థులు వున్న చోట ముగ్గురు, నలుగురు టీచర్సు వున్నారు. అక్కడికి ఆ పరిస్థితిలో పంపిస్తున్నాము. నాకు ఆశ్చర్యం కలిగింది. ఆర్.టి.ఎ. ప్రకారం 1:30 వుంది. నిజానికి 1: 25 టీచర్సు పాఠశాలలో వున్నారు. రేషియో చూస్తే ఉపాధాయులు ఎక్కువగా వున్నట్లు కనిపిస్తున్నది. కాని, ప్రాక్టికల్‌గా చాలా స్కూలులో టీచర్సు లేరు, తక్కువగా వున్నారు. ఎందుకు జరిగిందని పరిశీలిస్తే, ఆనాడు వున్న పరిస్థిలో ఎక్కడి నుంచి డిమాండు వున్నా, వెంటనే ఆలోచించి పాఠశాలలను మంచి ఉద్దేశ్యంతో ఏర్పాటు చేశారు దాన్ని తప్పు పట్టడం లేదు. కౌన్సిలింగు ద్వారా ఉపాధ్యాయులు రెండు సంవత్సరాలు కాగానే దగ్గరగా వున్న ప్రాంతాలకు వెళ్లడం జరుగుతున్నది. వారు జాయిన్ అయిన పరిస్థితుల్లో కొంత గందరగోళం ఏర్పడింది. తద్వారా imbalance వచ్చింది. 43 మంది విద్యార్థులు వున్న చోట 10 మంది ఉపాధ్యాయులు , 200 మంది వున్న చోట ఐదారు మంది ఉపాధ్యాయులు వుండడం జరిగింది. తేడా వుంది. వాస్తవానికి ప్రతి సంవత్సరం మారుతుంది. ఎప్పుడూ ఒకే తీరుగా వుండదు. ఆ కారణాల చేత imbalance అవుతున్నది. దానిని సరిచేయడానికి rationalisaion ప్రక్రియ మంచిది తప్పు మరేమి కాదు. ఎవరు ప్రవేశపెట్టినా మంచి ఉద్దేశ్యంతో ప్రవేశపెట్టారు. ప్రభుత్వం నిర్వహించిన పరిస్థితి. అవసరం వున్న చోట పెట్టుకోవాలి. వారికి మంచి సాలరీస్ వున్నాయి. రు. 40-50 వేలు జీతాలు ఇస్తున్నాము. సరిగా వారితో పని తీసుకోవాలి. ఈ ప్రక్రియ ప్రారంభించారు. స్కూళ్లు మూసివేయడానికి కాదు. ట్రన్స్ఫర్ చేయడానికి కాదు. ఒకపద్ధతి ప్రకారం స్కూలు నడపడానికి , ప్రభుత్వం విశ్వాసం కల్పించడానికి చేసింది తప్ప వేరే కాదు. అట్లాగే మిత్రులు మాట్లాడుతూ, హైదరాబాదు గురించి కిషన్ రెడ్డిగారు చెప్పారు. వాస్తవమే. ఈ మధ్యకాలంలో ఇంగ్లీషు మీడియం మీద మోజు ఏర్పడింది. అది ప్రభుత్వ పాఠశాలలను దెబ్బ తీస్తున్న మాట వాస్తవం. అది మనం కూడా మార్చుకోవాలి. రోజురోజుకు పాలసి మార్చాలి. ఎట్లా కంట్రోలు చేయాలి? ఎట్లా విలువలు పాటించాలి. ఎందుకంటె, గతంలో 5 సంవత్సరాలు నిండితే పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో తీసుకోవడానికి అవకాశం వుంది. కాని ఇప్పుడు గౌరవ సభ్యులు చెప్పినట్లు, కూలీనాలి చేసుకునేవారు కూడా ఎంత కష్టం అయినాసరే, మూడు సంవత్సరాలు కాగానే అధిక ఫీజులు చెల్లించి ఇంగ్లిషు మీడియం స్కూలుకు పంపుతున్నారు. ప్రభుత్వ పాఠశాలలో ఇంగ్లిషు మీడియంను ప్రవేశపెట్టి, 3 సంవత్సరాల పిల్లలకు అనుమతి ఇస్తే, బాగుంటుంది. చాలా మంది నుంచి సూచనలు వస్తున్నాయి. సమాజం నుంచి విజ్ఞప్తులు వస్తున్నాయి. జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో మార్చడం సరి అయింది. మాతృభాష మార్చడం సరైంది. ఇంకో వాదన కూడా వుంది. ప్రపంచవ్యాప్తంగా రెండు విషయాలను పరిశీలించాలి. గౌరవసభ్యులు చేసిన సూచన తీసుకుని, ప్రజలకు విశ్వాసం పెంపొందించడం ప్రధాన కర్తవ్యం . క్వాలిటి వున్న టీచర్సు మన దగ్గర వున్నారు. అవసరమైన మేరకు టీచర్సు వున్నారు. బాగా చెప్పగలిగిన టీచర్సు ఉన్నారు. అయినా, గౌరవసభ్యులు చెప్పినట్లు, ప్రభుత్వ పాఠశాలలు ఖాళీగా వుంటున్నాయి. ప్రైవేటు పాఠశాలలు పూర్తిగా పని చేస్తున్నాయి. ఈ సమాజంలో ఇంగ్లిషు మీడియం చదువడంవల్ల పోటీపడుతున్నారు. ఆ వాదన పెరిగింది. అదివాస్తవం అధ్యక్షా. కాదు అనడం లేదు. కాన్వెంటు పల్లలతో పోటీ పడడం మంచి పద్ధతి.మా పిల్లలను చేర్పించాలని కోరుకోవడం న్యాయం . మనమందరం కలిసి ప్రత్యేకించి, నేను విద్యామంత్రికాగానే, చాలామంది నా దగ్గరకు వచ్చి ఇప్పుడు కార్పొరేట్ వద్యను నిషేధిస్తారా అని అడిగారు. నేను స్పష్టంగా చెప్పాను. ప్రభుత్వం విద్యను అందించి ప్రజలు కోరిన విద్యను అందించి విశ్వాసం కల్పించి మనవైపు పిల్లలను రాబట్టాలి. ప్రైవేటు విద్యను నిర్వీర్యం చేసే పద్ధతిలో చేసి, ప్రజలకు విశ్వాసాన్ని కల్పించాలని ఆ రోజు చెప్పాను.

**10.45 ఉ.** శ్రీమతి డి. కె. అరుణ (గద్వాల): అధ్యక్షా, ఈ రోజు స్కూల్స్ రేషనలైజేషన్ విషయంలో వచ్చిన ప్రశ్నలో భాగంగా టాయిలెట్స్ విషయం గురించి మేము ఒక ప్రశ్నను అడుగుతున్నాము. దాదాపుగా ప్రతి రోజు ఒకే ప్రశ్నతో క్వశ్చన్ అవర్ అయిపోతున్నది. ఇది 8వ ప్రశ్నగా ఉన్నది. కావున, ఆ ప్రశ్నను కూడా దీనికి క్లబ్ చేయమని అడుగుతున్నాము. ఈ రోజు పాఠశాలలో విద్యార్థుల సంఖ్యకు తగిన విధంగా టీచర్స్ ఉండటం లేదు. RTI యాక్ట్ ద్వారా విద్యపై నిర్బంధ చట్టాన్ని తీసుకువచ్చినప్పటికి కూడా ఈ రోజు పాఠశాలల్లో తగినంత మంది టీచర్స్ లేరు. ఉచితంగా పుస్తకాలు, యూనిఫామ్స్, మధ్యాహ్న భోజనం అందిస్తూ, ఉచిత హాస్టల్స్‌ను ఇచ్చి వారందరికి పెద్దఎత్తున విద్యను అందించాలనే ఉద్దేశంతో UPA, కాంగ్రెస్ ప్రభుత్వం చాలా కార్యక్రమాలు చేపట్టింది. ప్రతి సంవత్సరం కూడా బడిబాట కార్యక్రమాన్ని నిర్వహిస్తూ ప్రతిఒక్కరికి విద్య అందించాలని పెద్దఎత్తున కార్యక్రమాలు చేపట్టడం జరుగుతున్నాయి. దీనిలో లోకల్ రిప్రజెంటేటీవ్స్ అందరూ కూడా పాల్గొని పిల్లలందరికి

కూడా విద్య అందించే విధంగా చేయాలని కోరుతున్నాను. అనేక కారణాల వల్ల ఇంకా చదువుకు దూరమయి గ్రామాల్లో చాలా మంది మిగిలిపోతున్నారు.

మంత్రిగారికి సూటిగా నా ప్రశ్న ఏమనగా చాలా పాఠశాలల్లో ఉపాధ్యాయులు లేరు. డియస్సీ నిర్వహణకు లేటవుతున్నందువల్ల మీరు ఇమ్మీడియేట్‌గా పాఠశాలల్లో విద్యా వలంటీర్లను నియమించండి. రెండు వందలు, మూడునాలుగువందల మంది విద్యార్థులున్నప్పటికి విద్యావలంటీర్లు లేకపోవడం వల్ల ఒకరే టీచర్ ఉన్నారు. అలాంటి స్కూల్స్ ఎన్ని ఉన్నాయో వాటన్నింటిలోనూ విద్యార్థుల సంఖ్యకు సరిపోయే విధంగా విద్యా వాలంటీర్స్‌ను నియమించాలని మీ ద్వారా మంత్రిగారిని కోరుతున్నాను. అదేవిధంగా పాఠశాలల్లో టాయిలెట్స్ విషయంలో. సుప్రీం కోర్టు కూడా ప్రతి స్కూల్‌లో టాయిలెట్స్ ఉండాలని ఆదేశాలిచ్చింది. గతంలో పెద్ద ఎత్తున టాయిలెట్స్‌ను నిర్మించినప్పటికి అవి నిరుపయోగంగా ఉంటున్నాయి. 100శాతం టాయిలెట్స్‌లను పూర్తి చేయలేదు, సరైన ప్రోత్సాహం లేక పాఠశాలల్లో కొన్ని టాయిలెట్స్ ఇంకా నిర్మాణంలో ఉన్నాయి. సాంక్షన్ అయి ఇంకా పూర్తి కాని టాయిలెట్స్, ఇంకా సాంక్షన్ కాకుండా ఉన్నటువంటి టాయిలెట్స్‌ను యుద్ధప్రాతిపదికగా నిర్మాణం చేసి వాడుకలోకి తేవాలని మీ ద్వారా మంత్రిగారిని కోరుతున్నాను. పాఠశాలల్లో నీటి వసతి చాలా ఇబ్బందిగా ఉన్నది.

ప్రతి పాఠశాలలో స్వీపర్, వాచ్‌మెన్‌ను కంపల్సరీగా నియమించడానికి చర్యలు చేపట్టాలని మంత్రిగారిని కోరుతున్నాను. గతంలో లేరని అనొచ్చు కానీ, గతం గురించి కాకుండా ప్రస్తుతం మన బంగారు తెలంగాణాలో ప్రతి పాఠశాలలో టాయిలెట్‌లను, వాటికి నీటి వసతి కల్పించాలని కోరుతున్నాను. ఇంతకు ముందు గర్ల్స్ పాఠశాలల్లో టాయిలెట్స్‌ను యూజ్ చేయకపోవడానికి కారణం

మనం టాయిలెట్స్‌ను నిర్మించిన కొంత కాలానికే డోర్స్ పోవడం జరుగుతుంది, నల్లాలు పోవడం జరుగుతుంది, రకరకాల కారణాల వల్ల ఇబ్బందులు కలుగుతున్నాయి. మంత్రి గారు తమ సమాధానంలో స్వీపర్స్‌ను, వాచ్‌మెన్‌ను నియమించే అంశం గురించి చెప్పాలని కోరుతున్నాను. ఈ రోజు మా మహబూబ్‌నగర్ జిల్లాలో దాదాపుగా 272 పాఠశాలలు టీచర్లు లేకమూతపడే అవకాశమున్నది.

శ్రీ జి. జగదీశ్వర్ రెడ్డి: అధ్యక్షా, చాలా మంది గౌరవసభ్యులు మాట్లాడాల్సిన అవసరమున్నది. అందరి ఉద్దేశం నాకు అర్థమయింది. గ్రామాల్లో ఎక్కడైనా ప్రజలకు చాలా సమస్యలున్నాయి. సన్మానాలకు ఎక్కడకు పెళ్లాలన్న భయంగా ఉంటుంది. వాళ్లిచ్చే శాల్వలకన్నా వారిచ్చే పిటిషన్ బరువు చాలా ఎక్కువగా ఉంటుంది. సమస్యలు చాలా ఉన్నాయి. వాస్తవానికి మేము గతాన్ని తవ్వలేదు. ఎందుకనగా గౌరవసభ్యులు తీసుకొచ్చిన అంశాలన్ని కూడా వాస్తవమే. ఒక్క అంశం, ఒక్క అక్షరం కూడా అబద్ధం లేదు. మా ప్రభుత్వం వచ్చిన తరువాత ఒకటీచర్‌ను కూడా ఒక చోట నుండి వేరే చోటకు ట్రాన్స్‌ఫర్ చేయలేదు, నియామకం కూడా చేయలేదు. స్వీపర్స్‌కు సంబంధించి గత 14 సంవత్సరాలుగా చనిపోయిన వారి స్థానంలో వారి వారసులను తీసుకోవడం జరుగుతుంది. దాదాపు 2002 నుంచే బ్యాన్ పెట్టిన పరిస్థితి. నిర్వహణ లేకనే మేం కట్టించినవన్ని కూడా పనిచేయకుండా ఉన్నాయని గౌరవసభ్యురాలు చెప్పడం కూడా 100శాతం వాస్తవమే. వీరడిగిన ప్రశ్నను కూడా క్లబ్ చేయమని గౌరవసభ్యులు కిషన్ రెడ్డి గారు చెప్పి మంచి వాతావరణాన్ని తయారుచేసినందుకు సంతోషం.

రాష్ట్రంలో సుమారు 28వేలకు పైగా పాఠశాలలుంటే 2,100-2,200 స్కూల్స్‌లో గర్ల్స్ టాయిలెట్స్ లేవు. 4,600 స్కూల్స్‌లో మంచినీటి వసతి లేదు. గర్ల్స్ కొన్ని పాఠశాలల్లో మంచి నీళ్లు కూడా త్రాగడం లేదనే బాధాకరమైన విషయాన్ని ఉపాధ్యాయులు చెప్పడం జరిగింది. నీరు త్రాగితే టాయిలెట్స్ వస్తది. కానీ, టాయిలెట్స్ అందుబాటులో లేవనే బాధకరమైన విషయాం కూడా మాదగ్గరకు వచ్చింది. దగ్గరిపట్ల ఏమైనా ఇండ్లు ఉంటే వారిని రిక్వెస్ట్ చేసుకొని ఉపయోగించుకోవడం జరుగుతుందని చెప్పడం జరిగింది. పాఠశాలలకు దగ్గర పట్ల ఇల్లు లేని వారి పరిస్థితి చాలా బాధకరంగా ఉంటుందని చెప్పడం జరిగింది.

సుప్రీం కోర్టు కూడా ప్రతి పాఠశాలలో కూడా టాయిలెట్స్, మంచి నీటి వసతులను వచ్చే సంవత్సరం ఆగస్టు లోపు పూర్తి చేయాలని చెప్పడం జరిగింది. ఆ దిశగా కేంద్ర, రాష్ట్రప్రభుత్వాలు ఒక నిర్ణయాన్ని తీసుకోవడం జరిగింది. గత సంవత్సరం వరకు నిర్మల్ భారత్ అభియాన్ ద్వారా కేంద్ర ప్రభుత్వం నిధులను సమకూర్చేది. ఈ సంవత్సరం ప్రారంభంలో పంచాయతీ రాజ్‌శాఖ మంత్రి ఢిల్లీకిపెళ్లి కేంద్రమంత్రిని కలవడం, వారు కూడా కావాల్సిన నిధులిస్తామని, తొందరగా పూర్తి చేయాలని, సుప్రీం కోర్టు ఆదేశాలిచ్చిందని చెప్పడం జరిగింది. విద్యాశాఖ, పంచాయతీ శాఖా కలిసి ఏర్పాట్లు కూడా చేసినాం. మేము బడ్జెట్‌లో రూ.195కోట్లు కేటాయించాలని కేంద్రప్రభుత్వానికి నివేదిక పంపాం. కానీ, అనుకోకుండా మొన్న కేంద్రప్రభుత్వం నుంచి దీనిని నిర్మల్ భారత్ అభియాన్ నుండి స్వచ్ఛభారత్‌కు మార్చామని దీనికి

మేము ఫండ్స్ ఇవ్వడం కాదు, సోషల్ రెస్పాన్సిబిలిటి కింద కొన్ని కంపెనీలకు ఆదేశాలిస్తున్నామని వాటి ద్వారా పూర్తి చేయమని కేంద్రం నుంచి ఉత్తర్వులు ఇచ్చారు.

కేంద్ర ప్రభుత్వం వారు  కొన్ని సంస్థలను సూచించారు, అవి ఇప్పటికే కొన్ని పాఠశాలల పనులను టెకప్ చేశాయి. మిగతావాటికి సంబంధించి గౌరవ ఐటీ శాఖా మంత్రిగారు, నేను కలిసి  మిగతా సంస్థల వారు రకరకాల పనులకు సిఎస్ఆర్ ఫండ్‌ను ఉపయోగిస్తున్నారని తెలిసింది, వారిని మిగతా వాటికన్నా దీనికి మొదటి ప్రియారిటీ ఇవ్వాలని వారందరిని కూడా ఆహ్వానించాం. గత వారంలోనే నేను, ఐటి శాఖామంత్రి గారు 75పైగా సంస్థలతో సమావేశం నిర్వహించి ఈ 25వేలపైగా ఉన్న ప్రతి స్కూల్‌లో మంచి నీటి వసతి, టాయిలెట్‌లను వచ్చే ఆగస్టులోగా నిర్మించాలని నిర్ణయం తీసుకున్నాము. నిర్వహణ లేక పోతే ఒకరోజు తరువాత మరల వాడటానికి ఉపయోగపడవు. ఆ ఉద్యోగులను కూడా తీసుకోవడానికి కేంద్ర ప్రభుత్వానికి నివేదికలు పంపించడానికి నిర్ణయం తీసుకుంది. కేంద్రప్రభుత్వం నుంచి కూడా సహాయం తీసుకొని పూర్తిస్థాయిలో నిర్మాణం, నిర్వహణకు సంబంధించి పనులను వచ్చే ఆగస్ట్‌లోగా పూర్తి చేయాలని నిర్ణయించుకోవడం జరిగింది.

మెదక్ జిల్లాలోని హుస్నాబాద్‌లో బయోటాయిలెట్‌లు మంచిగా పనిచేస్తున్నాయంటే స్వయంగా నేనే వెళ్లి పరిశీలించి రావడం జరిగింది. అవి మంచిగా పనిచేస్తున్నాయి.  వీటిని ఆర్డర్స్ ఇస్తే 40–45రోజులలో పూర్తి చేయడానికి వీలవుతుంది, వాటిని తీసుకోవడానికి మేము అన్నిరకాల ఆలోచనలు చేసినాం. తొందరగా ఆ సంస్థలను పిలిచి వీరిని హుస్నాబాద్‌లో ఏర్పర్చిన వారితో టైఅప్ చేసి నెల, రెండుమూడు నెలలని టార్గెట్ పెట్టుకోకుండా వీలైనంత తొందరగా పూర్తి చేసేవిధంగా చర్యలు తీసుకుంటాము. ఇండ్లల్లో ఏవిధంగా టాయిలెట్స్‌ను ఉంచుకుంటామో పిల్లల్ని బడికి పంపించినప్పుడు  పాఠశాలలో కూడా అదేవిధంగా ఉంచడం మనందరి ప్రాథమిక బాధ్యత. వీటన్నింటిని కంప్లీట్ చేయడానికి టార్గెట్‌ను ఆగస్ట్‌గా పెట్టుకున్నప్పటికి ఆలోపే వీలైనంత త్వరలో కంప్లీట్ చేసే విధంగా  ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని మీ ద్వార తెలియజేస్తున్నాను.

## నక్షత్రపు గుర్తుగల ప్రశ్నలు – వాగ్రూప సమాధానాలు

11.00 ఉ.

*315-Q-Sarvasri Koppula Eshwar, Gampa Govardhan and Kalvakuntla Vidya Sagar Rao:- Will the Minister for Agriculture be pleased to State:

a) whether there is any proposal to release input subsidy to the farmer, who lost their crops due to natural calamities from 2009-2013 in the State:

b) if so, the number of farmers to be benefited by the same; and

c) the burden on the State Exchequer due to said subsidy?

Minister for Agriculture: (Sri Pocharam Srinivas Reddy):- a) Yes, Sir.

b) 12,14,776 farmers are benefited.

c) Rs. 460.2037 crores.

*36-Q-Sarvasri Manchireddy Kishan Reddy, Sandra Venkata Veeraiah, Maganti Gopinath and Challa Dharma Reddy:- Will the Minister for Transport be pleased to State:

a) whether it is fact that the Road Transport Corporation has incurred huge losses for the last few years;

b) whether it is also a fact that there is long pending demand from the workers in Road Transport Corporation to regularize their servies; and

c) if so, the action to be taken in the matter?

Minister for Transport: (Sri P. Mahender Reddy):- a) Yes, Sir. It is a fact that the Corporation has been incurring losses during past several years and the accumulated loss of the Corporation is Rs. 1,095.12 Crs. and accumulated borrowings is Rs. 2,056.75 Crs. as on 01-06-2014.

b) No sir. As per MOU entered with recognized union on 04-07-2013 it was agreed to appoint the existing 10,150 contranct drivers and 7,137 contract conductors who were recruited till the end of December 2012, on regular time scale in 4 phases.

c) The following number of contract conductors and drivers have been placed on regular time scale in four phases in Telangana State.

| Sl. No. | No. of Drivers | No. of Conductors | w.e.f. |
|---|---|---|---|
| 1. | 2494 | 1944 | 01-09-2013 |
| 2. | 295 | 129 | 01-11-2013 |
| 3. | 1076 | 1358 | 01-05-2014 |
| 4. | 1219 | 776 | 01-09-2014 |
| **Total** | **5084** | **4207** | |

*175-Q-Sarvasri Chinta Prabhakar and Solipeta Ramalinga Reddy:- Will the Hon'ble Chief Minister be pleased to State:

a) whether there is any proposal the Government to waiver the personal loans of the powerloom workers.

b) if so, the number of workers likely to be benefited; and

c) the total financial burden on the State Exchequer due to the said waiver?

Chief Minister: (Sri K. Chandrashekar Rao):- a) Yes, Sir. It is decided to waive off the Bank/SFC/ Co-operative Bank loans of Rs. 565.06 Lakhs to the Powerloom weavers restricting the waiver upto Rs. 1.00 Lakh.

b) 1325 workers

c) The likely amount of Rs. 565.06 Lakhs is the financial burden on the State exchequer on the said loan waiver.

*81-Q-Smt. Gongidi Sunitha:- Will the Hon'ble Chief Minister be pleased to State:

a) whether it is a fact that so far Telangana Culture, Customs and Arts were subjected to great neglect during the previous tenure Governments;

b) if so, the steps proposed to be taken by the Government to preserve the same;

c) whether Bonalu and Bathukamma Festivals have been declared as State Festivals; and

d) if so, the details thereof?

Chief Minister: (Sri K. Chandrashekar Rao):- a) Yes, Sir.

b) Several steps, including the following, have been taken by the Government to protect and develop the Literary and Cultural Heritage of Telangana State.

1. "Bonalu" and "Bathukamma" festivals were declared as "State Festival" and celebrated on a grand scale throughout the State.

2. Birth anniversary of Poet Dasarathi Krishnama Charyulu was celebrated by the Department of Culture and a Literary Award was instituted in the memory of the Late poet for the presentation to a distinguished literary personality every year.

3. Bith centenary of Praja Kavi Kaloji Narayana Rao, was celebrated on a grand scale and foundation stone was laid for the construction of 'Kaloji Cultural Centre' at Warangal. It was decided to celebrate the birht anniversary of Praja Kavi Kaloji Narayana Rao as "Telangana Basha Dinotsavam" by the Government.

4. A Tableau depicting the Alampur Temple was displayed in Mysore Dussera Celebrations, which was adjudged as the best among the Tableaus displayed there.

5. Steps are being taken for documentation of the Telangana Art Forms.

6. Pension to the old age artists of the State was enhanced from Rs. 500/- to Rs. 1500/- with effect from 1st November, 2014.

7. The maintenance grant of Ravindra Bharathi was increased from Rs. 30,00 Lakhs per annum to Rs. 1.00 Crore to improve the up keep of the Auditorium.

8. The renovation of Lalitha Kala Thoranam is also being taken with an outlay of Rs. 50.00 lakhs.

c) Yes, Sir.

d) Celebration of Bonalu as a State Festival was condinated by the Department of Endowments. Department of Culture has spent Rs. 25.00 lakhs involving 1500 Folk Artists who participated in the event in the month of July, 2014. Bathukamma Festival was organized by the Department of

Culture, Government have sanctioned an amount of Rs. 10.00 crores. An amount of Rs. 10.00 lakhs was released to each district of Telangana to conduct Bathukamma programmes. The Department has organized various programmes involving Folk Artists in the Bathukamma Festival on 2nd October, 2014 and tableaux from differenct districts participated in the grand procession of the Tank Bund at Hyderabad.

*44-Q-Sri T. Prakash Goud :- Will the Minister for Forest and Environment be pleased to State:

a) whether it has been brought to the notice that steps have not been taken till now for implementation of orders issued in respect of shifting of polluting industries;

b) if so, whether there is any proposal to shift the polluting industries locatd in Rajendranagar to any non residential area; and

c) the action being taken in the matter?

Minister for Forest and Environment: (Sri Jogu Ramanna):- a) No, Sir.

b) Yes, Sir.

c) The Govt. of A.P. has issued G.O. No. 111, M.A., Dt. 08-03-96, prohibiting polluting industries, Major Hotels, Residential colonies or other establishments that grnerate pollution in the catchment of the Himayathsagar and Osmansagar Lakes upto 10 Kms. from Full Tank Level (FTL) of the lakes. **Rajendranagar (M) of RR District falls in this area.**

The Board has identified 176 industries in the catchment area and taken action on polluting units. 117 units have been closed over the period. There are remaining 59 units which are being monitored closely for preventing pollution and out of which 15 units (Red category-11, Orange-3, Green-1) are in Rajendranagar (M).

Vide G.O.No. 237, Dt. 06-04-2006, the Red category units were ordered for shifting of their activity to alternate site. In this regard, a Committee is constituted with Principal Secretary of Industries & Commerce as the Chairman by the Govt. of A.P. The Member Secretary, A.P.P.C.B. is a member of this Task Force. The APIIC is designated as the agency responsible to facilitate physical relocation of the said industries. The A.P.I.I.C., has proposed to develop two Industrial Parks in Medak District and one Industria Park in Rangareddy District for the purpose of re-locating the remaining untis.

The Industrial Park at Indrakaran in Medak District obtained Environmental Clearance and the other parks are in the process of obtaining ECs.

The Committee at Govt. level is revlewing the progress from time to time. APPCB is issuing directions including closure orders to such of the units causing pollution in the area.

*220-Q-Sarvasri Solipeta Ramalinga Reddy and Chinta Prabhakar:- Will the Minister for Forest and Environment be pleased to State:

a) whether it is fact that Government is contemplating to establish Forest Research Centre and Forest College in Mulugu Mandal of Medak District?

b) the details of funds allotted for the prupose; and

c) if so, the time by which the said Research Centre and College will be established.

Minister for Forest and Environment: (Sri Jogu Ramanna):- a) No, Sir.

b) No funds allotted, Sir.

c) Does not arise.

MR. SPEAKER: Question Hour is over. The remaining questions are deemed to have been answered.

(INTERRUPTIONS)

## సభా కార్యక్రమము

ఒక క్వశ్చన్‌కి గంట సమయం అయ్యింది. మినిస్టర్ గారు సమాధానం చెప్పారు. ఇప్పుడు వాయిదా ప్రతిపాదనలు తీసుకుందాము.

(బీజేపికి చెందిన డా.కె.లక్ష్మణ్ చే అంతరాయం)

డిమాండ్స్‌పై డిస్కస్ చేసేటప్పుడు మాట్లాడండి.

(INTERRUPTIONS)

డా.కె. లక్ష్మణ్ : ప్రభుత్వ పాఠశాలకు సంబంధించి చర్చ జరిగింది. చర్చ సందర్భంగా బీజేపి వైపు నుండి మేము రెండు డిమాండ్లు ప్రభుత్వంపై పెట్టాము. ప్రభుత్వం సమాధానం చెప్పకుండా దాటవేసే ప్రయత్నం చేసింది. ప్రభుత్వ పాఠశాలల యొక్క నిర్వహణ కోసం, ఎంత ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ఏర్పాటుచేసినా, నైట్‌వాచ్‌మేన్, స్వీపర్లు లేకపోతే వృథా అని చెప్పాము. టాయిలెట్స్ గురించి చెప్పారు తప్ప నైట్‌వాచ్‌మేన్, స్వీపర్ల గురించి ఎక్కడా స్పందన లేదని ప్రొటెస్ట్ చేస్తూ వాకౌట్ చేస్తున్నాము.

(ఈ సందర్భంగా బీజేపి సభ్యులు సభ నుండి వాకౌట్ చేశారు)

శ్రీ జి. జగదీశ్ రెడ్డి: అధ్యక్షా, గౌరవసభ్యులు గమనించలేదు. వాకౌట్ చేద్దామని వారు ముందే నిర్ణయించుకొని సభకు వచ్చారేమో తెలియదు. ప్రతిపాదనలు సిద్ధం చేసాము, కేంద్రప్రభుత్వానికి పంపించాము. అది సమాధానంలో ఉంది. వాళ్లను రికార్డులలో చూడమనండి. నేను ఎవరినీ విమర్శించడం లేదు. మజ్లిస్ సభ్యులు ఒక అంశాన్ని లేవనెత్తారు. ఉర్దూ పాఠశాలల్లో టీచర్ల నియామకం గురించి, ఇతర వసతుల గురించి అడిగారు. ఆ విషయాలు ప్రభుత్వ పరిశీలనలో ఉన్నాయి. తొందరలో మిగతా వాటితోబాటు ఉర్దూ పాఠశాలల్లోని టీచర్ల నియామకాలు పూర్తి చేస్తామని మీ ద్వారా తెలియజేస్తున్నాను.

(అంతరాయం)

మిస్టర్ స్పీకర్: క్వశ్చన్ అవర్ అయిపోయింది. సెకెండ్ అజెండాకి వెళ్లాము. మళ్లీ అవకాశం ఏంటండీ?

శ్రీ టి. జీవన్‌రెడ్డి (జగిత్యాల): అధ్యక్షా, టీచర్స్ రేషనలైజేషన్ విషయమై మా గౌరవసభ్యురాలు స్పెసిఫిక్‌గా అడిగారు. పాఠశాలల్లో విద్యార్థుల దామాషాకు అనుగుణంగా ఉపాధ్యాయులు లేని పాఠశాలల్లో విద్యావాలంటీర్లను నియామకం చేయవలసిన అవసరం ఉంది. గతంలో ప్రభుత్వ పరంగా ఉపాధ్యాయుల నియామకం చేయలేని పరిస్థితులలో, విద్యావాలంటీర్లను నియమించేవారు. ఈ ప్రభుత్వం టీచర్లను నియమించడం లేదు. విద్యావాలంటీర్ల ఏర్పాటు విషయంలో జిల్లా కేంద్రాల నుండి, డిఈఓల నుండి రాష్ట్రప్రభుత్వానికి నివేదిక వచ్చినప్పటికీ ఇంతవరకూ అనుమతినివ్వలేదు. విద్యాసంవత్సరం సగం ముగిసింది. రెండవది, దశాబ్దాల కాలం నుండి పార్ట్‌టైమ్ స్వీపర్లు పనిచేస్తున్నారు. వారిని రెగ్యులరైజ్ చేయడం లేదు. వారిని రెగ్యులరైజ్ చేసి, స్వీపర్లు లేని పాఠశాలల్లో స్వీపర్లను నియమించాలని కోరుతున్నాను. పాఠశాలల్లో టాయిలెట్స్ నిర్మించినా, నీటిసౌకర్యం అదే విధంగా మిగిలిన సౌకర్యాలు లేని కారణంగా వాటిని ఉపయోగించుకోలేకపోతున్నారు. బయో టాయిలెట్స్ అని అంటున్నారు. అవి అమలుకావడానికి ఎంత సమయం పడుతుందో తెలియదు. ముందుగా నిర్మించిన టాయిలెట్స్ సక్రమంగా నిర్వహించాలని కోరుతూ ఈ విషయాలపై మంత్రి గారు రెస్పాండ్ అవ్వాలని తెలియజేస్తూ సెలవు తీసుకుంటున్నాను.

మిస్టర్ స్పీకర్ : మీరు ప్రొటెస్ట్ చేస్తామని మంత్రి గారిని సమాధానం అడుగుతున్నారు.

శ్రీ జి. జగదీశ్ రెడ్డి : అధ్యక్షా, ఈ అంశం పై ఎంత సేపైనా చర్చించడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉంది. గౌరవసభ్యులు ఎందుకు ప్రొటెస్ట్ చేశారో అర్థం కావడం లేదు. వారు ఇంకొక రూపంలో వచ్చినా చర్చకు మేము సిద్ధంగా ఉన్నాము. మెయింటనెన్స్ ప్రధానమైనదని, సిబ్బందికి సంబంధించిన ప్రతిపాదనలు పంపించడం జరిగింది. జవాబు చెప్పినా, చెప్పలేదని వాకౌట్ చేశారు. ఇది పద్ధతి కాదు. మెయింటనెన్స్‌కి సంబంధించిన సిబ్బందిని మేము తీసివెయ్యలేదు. కొత్తగా తీసుకోవడానికి ప్రతిపాదనలు సిద్ధం చేసామని మేము తెలియజేసాము. ఈ విద్యాసంవత్సరం, మన ప్రభుత్వం ఒకేసారి మొదలయ్యాయి. జూన్ రెండవ తేది ప్రభుత్వం ఏర్పడింది, 12వ తేది విద్యాసంవత్సరం ప్రారంభమయ్యింది. మా కమీషనర్ నాలుగైదు శాఖలకు అధికారిగా పనిచేస్తున్నారు. గత పది, పన్నెండు సంవత్సరాలుగా ఉపాధ్యాయుల ఏకీకృత సర్వీసులకు సంబంధించి సుప్రీంకోర్టులో కేసు పెండింగ్‌లో ఉంది. 40కి పైగా డిఈఓ పోస్టులు, 400 పైగా ఎంఈఓ పోస్టులు ఖాళీగా ఉన్న మాట గౌరవసభ్యులకు తెలుసు. ప్రారంభంలోనే నేను ప్రస్తావించాను. సూపర్‌వైజర్ పోస్టుల పరిస్థితి గందరగోళంగా ఉంది, ఎక్కడ ఏముందో చెప్పడానికి ఇబ్బందిగా ఉంది, రేషనలైజేషన్‌కి సంబంధించి సమాచారం తీసుకోడానికి ఇబ్బందిగా ఉంది. నేను సభ్యులపై విమర్శ చేయలేదు. ఇప్పటికే అయిదు నెలలు అయ్యింది. ప్రధాన మంత్రి గారు అరగంట సేపు దృష్టిసారిస్తే మన రికార్డులు మనకి వస్తాయి. ఒక్కొక్క అధికారి అయిదారు శాఖలను చూస్తున్నారు. ప్రభుత్వం పాజిటివ్‌గా ఉంది. గౌరవసభ్యులు అర్థం చేసుకోవాలి. తప్పకుండా తొందరలోనే రేషనైలేజేషన్‌కి సంబంధించి సమాచారం వస్తుంది. సమాచారం రాగానే, ఎక్కడెక్కడైతే ఖాళీలుండి, తక్షణ అవసరం ఉన్నచోట, పిల్లలకు చదువు చెప్పడం కోసం, అక్కడ విద్యావాలంటీర్లను నియమించడానికి ఈ ప్రభుత్వం సిద్ధంగా ఉంది. సమాచారం రాగానే తప్పకుండా నియామకాలు చేయడానికి ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకుంటుంది.

## వాయిదా తీర్మానాల అనుమతి గురించి

MR. SPEAKER: We have four adjournment motions.

1. వాయిదా ప్రతిపాదన ఇచ్చిన వారు డా.కె. లక్ష్మణ్ గారు తెలంగాణ రాష్ట్రంలో బీడి కార్మికులకు ప్రభుత్వం రూ. 1000/ ప్రత్యేక భృతి కల్పిస్తామన్న అంశం చర్చించుట గూర్చి ఇచ్చిన వాయిదా ప్రతిపాదన తిరస్కరించడమైనది.

2. వాయిదా ప్రతిపాదన ఇచ్చిన వారు శ్రీ పాయం వెంకటేశ్వర్లు గారు, శ్రీ తాటి వెంకటేశ్వర్లు సింగరేణి కార్మికుల వారసత్వ ఉద్యోగాల పై చర్చించుట గురించి ఇచ్చిన వాయిదా ప్రతిపాదన తిరస్కరించడమైనది.

3. వాయిదా ప్రతిపాదన ఇచ్చిన వారు శ్రీ ఆర్. రవీంద్రకుమార్ గారు, శ్రీ సున్నం రాజయ్య గారు రాష్ట్రవ్యాప్తంగా గూడులేని పేదల గుడిసెలు వేసుకొని నివసిస్తున్న ఆయా స్థలాలను క్రమబద్ధీకరించి, పక్కా ఇండ్లను నిర్మించుట కొరకు ఇచ్చిన వాయిదా ప్రతిపాదన తిరస్కరించడమైనది.

## జీరో అవర్

శ్రీ ఎస్.ఏ. సంపత్ కుమార్ (అలంపూర్): అధ్యక్షా, ఈ శాసనసభలో అవకాశం ఎప్పుడు వస్తుందోనని వేచి చూస్తున్నాం. మొదటి సమావేశంలో అయిదు రోజులు, రెండవ సమావేశంలో అయిదు రోజులు గడిచినప్పటికీ అవకాశం రాకపోయినా నిరుత్సాహపడకుండా ఈరోజు మొదటిసారిగా అవకాశం ఇచ్చినందుకు ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. నేను ప్రస్తావించబోయే అంశం రెవెన్యూ శాఖకి, ఇరిగేషన్ శాఖకి సంబంధించినది. రెవెన్యూ శాఖామాత్యులు లేరు, ఇరిగేషన్ శాఖామాత్యులు కూడా లేరు. అయినప్పటికీ ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తున్నాను. ఇక్కడున్నటువంటి అన్ని రాజకీయ పక్షాలు, ప్రత్యేక తెలంగాణా రాష్ట్రం వస్తే మన నీళ్లు, నిధులు, ఉద్యోగాలు, సహజ సంపద మనకు వస్తాయని చెప్పి ఎన్నికలకు వెళ్లడం జరిగింది. రాష్ట్రం వచ్చింది, కాంగ్రెస్ పార్టీ అధినేత తల్లి సోనియా గాంధీ గారు తెలంగాణా రాష్ట్రం ఇచ్చారు. తెలంగాణా రాష్ట్రం వచ్చినప్పటికీ ఇంకా సీమాంధ్రులు తెలంగాణా నీటిని దోచుకోడానికి చేసే కుటిల ప్రయత్నాన్ని శాసన దృష్టికి తీసుకురావడానికి ప్రయత్నిస్తున్నాను. ఈ విషయాన్ని సభ్యులు గ్రహించవలసిందిగా కోరుతున్నాను. నా నియోజకవర్గమైన ఆలంపూర్ ఏపి బార్డర్‌లో ఉంది. ఈ విషయం చాలా సున్నితమైనా, తెలియజేయవలసిన అవసరం ఉంది. ఇంతకు ముందున్న ప్రభుత్వం జీఓ నెం. 100 ను మార్చి 3 వ తేదీన జారీ చేసింది. అప్పటికే తెలంగాణా రాష్ట్రాన్ని కాంగ్రెస్ పార్టీ ఇచ్చేసింది. తుంగభద్ర నదికి ఒకవైపు కర్నూలు జిల్లా ఉంది. కర్నూలు జిల్లా సిపినగరం మండలం గుండ్రెల గ్రామంలో 16 నుండి 20 టిఎంసీల నీటిని నిల్వ ఉంచడానికి అవసరమైన ఒక రిజర్వాయర్‌ను నిర్మించడానికి జీఓను విడుదల చేశారు. జీఓ ప్రకారం రిజర్వాయర్‌ను నిర్మించడం జరిగింది. తుంగభద్ర నదికి ఇటువైపున్న తెలంగాణా ప్రాంతంలో నా నియోజకవర్గంలో ఏడు మండలాలు మునిగిపోయే ప్రమాదం ఉంది. ఈ విషయం సభ దృష్టికి మీ దృష్టికి తీసుకొస్తున్నాను.

(మైక్ కట్ చేయబడింది)

శ్రీ కె. తారక రామారావు (పంచాయతీరాజ్ శాఖ మంత్రి) : సభ్యులు చెప్పిన విషయాన్ని నోట్ చేసుకున్నాను. ఆర్‌డిఎస్‌కి సంబంధించిన సమస్య. నా విజ్ఞప్తి ఒక్కటే. లిఖితపూర్వకంగా వారు ఇస్తే తప్పకుండా ప్రభుత్వం స్పందిస్తుంది.

11.15 ఉ.

శ్రీ గువ్వల బాలరాజు (అచ్చంపేట): అధ్యక్షా, అచ్చంపేట నియోజకవర్గంలోని నల్లమల అటవీ ప్రాంతానికి సంబంధించిన అంశం కావున గౌరవ అటవీ శాఖామాత్యులు జోగు రామన్న గారు దయచేసి వినాల్సిందిగా కోరుతున్నాను. నా నియోజకవర్గంలోని అమ్రాబాద్, బల్మూర్ మండలాలలో అటవీ శాఖ నుంచి చాలా ఇబ్బందులు వస్తున్నాయి. అమ్రాబాద్ మండలం మొత్తం ఎత్తైన ప్రాంతంలో ఉంటుంది. అదే విధంగా బల్మూర్ మండలంలో నిజాం కాలంనాటి రుసుల్ చెరువు ఉన్నది. ఆ ప్రాంత ప్రజల దాహార్తిని తీర్చడం కోసం, సాగునీటిని అందించడం కోసం ఎటువంటి అవకాశాలు లేవు. ఆ ప్రాంతంలో గారవాగు, మానబడ్డ వాగు అని రెండు వాగులున్నాయి. ఇక్కడ ప్రతి ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ, తెలుగుదేశం పార్టీలతోబాటు టి.ఆర్.ఎస్ పార్టీ నుంచి నేను కూడా హామీనివ్వడం జరిగింది. ఆ వాగులపైన చెక్‌డ్యాముల నిర్మాణం చేపడితే తప్ప ఆ ప్రాంత ప్రజలకు తాగు, సాగునీటిని అందించే అవకాశం లేదు. కాబట్టి ఈ విషయంలో ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను.

శ్రీ జి.జగదీశ్ రెడ్డి: అధ్యక్షా, గౌరవ సభ్యులు చెప్పింది నోట్ చేసుకున్నాను. ఇరిగేషన్ శాఖ మంత్రి గారికిచ్చి తగిన సమాధానం పంపిస్తాం.

శ్రీ ఆర్. రవీంద్ర కుమార్ : అధ్యక్షా, ఇది పంచాయతీరాజ్ శాఖామాత్యులకు సంబంధించిన సమస్య. గ్రామ పంచాయతీ, మండల ప్రజాపరిషత్తులలో పనిచేసే గౌరవ సర్పంచులు, ఎం.పి.టి.సి.లకు సంబంధించినది. గ్రామ పంచాయతీలు నిధుల లేమితో కరెంటు బిల్లులు చెల్లించలేక, గ్రామ పంచాయతీలను

నిర్వహించలేకసర్పంచులు ఇబ్బందులు పడుతున్నారు. న్యాయపరంగా వారికి రావలసిన నిధులు, హక్కులు రావడం లేదు కాబట్టి వాటి గురించి ప్రభుత్వం ఆలోచించి గ్రామ పంచాయతీలను పరిపుష్టం చేయాల్సిన అవసరమున్నది. అలాగే ఎంపీటీసీలు మండలాలలో సభ్యులుగా ఉంటున్నారే తప్ప వారికి తగిన గౌరవం లేకపోవడం వల్ల, వారికి గౌరవ వేతనం లేకపోవడం వల్ల వారు చాలా ఇబ్బందులు పడుతున్నారు. వారికి గౌరవ వేతనంగా నెలకు రూ.10,000 చెల్లించేలా, మండలంలో పర్యటించేందుకు వారికి ఉచిత బస్ పాస్ సౌకర్యం కల్పించినచో గౌరవప్రదంగా ఉంటుంది. కాబట్టి ఆ విషయాలపై ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను.

శ్రీ కె.తారకరామారావుః అధ్యక్షా, గౌరవసభ్యులు రవీంద్ర కుమార్ గారు ప్రస్తావించిన సమస్య చాలా ముఖ్యమైనది. నేను నిన్న కూడా ఒకమండల కేంద్రంలో ఉన్నాను. ఆ సమయంలో కూడా గ్రామ పంచాయతీల సమస్యల మీద, గ్రామాలలో కరెంట్ కనెక్షన్లు తీసివేస్తున్నట్లు కూడా తెలియవచ్చింది. ఆ విషయాన్ని పెద్దలు ప్రస్తావించారన్న విషయాన్ని మా గౌరవ సహచర మంత్రివర్యులు రాజేందర్‌గారు చెప్పారు. ప్రస్తుతం ఒక విషయాన్ని సభ దృష్టికి తీసుకొస్తున్నాను. ఈ అంశంపై సవివరమైన సమాధానం కూడా ఇవ్వడానికి సిద్ధంగా ఉన్నాను. 13వ ఆర్థిక సంఘం నిధులు గత నాలుగు సంవత్సరాలుగా పెద్దమొత్తంలో రాలేదు. ఆ నిధులు ప్రస్తుతం వచ్చినందున వాటిని విడుదల చేస్తూ ఆ మొత్తంలో నుంచి 25 శాతం నిధులను గ్రామ పంచాయతీల విద్యుత్ బిల్లుల బకాయిలు చెల్లించాలని జిల్లా కలెక్టర్లకు ఆదేశాలు ఇవ్వడం జరిగింది. ఎంపీటీసీలకు గౌరవ వేతనం గురించి సభ్యులు ప్రస్తావించారు. గ్రామ సర్పంచులు, జడ్పీటీసీలు, జడ్పీ చైర్మన్లకు గౌరవ వేతనం చెల్లింపు విషయం ప్రభుత్వ పరిశీలనలో ఉందని మీ ద్వారా గౌరవసభ్యులకు తెలియజేస్తున్నాను.







శ్రీ జి.జగదీశ్‌రెడ్డిః అధ్యక్షా, గౌరవ సభ్యులు రాజా సింగ్ గారు ప్రస్తావించిన విషయాన్ని పరిశీలించి తప్పకుండా తగు చర్యలు తీసుకుంటామని తెలియజేస్తున్నాను.

శ్రీ సున్నం రాజయ్య (భద్రాచలం)ః అధ్యక్షా, నేను ప్రస్తావిస్తున్న అంశం పంచాయతీరాజ్ శాఖకు సంబంధించినది. భద్రాచలం మేజర్ గ్రామ పంచాయతీలో 60,000 జనాభా ఉంది. గోదావరి నది ఒడ్డునే ఉన్న భద్రాచలం పంచాయతీకి తాగునీటి సమస్య ఉన్నది. రూ.15 కోట్లు వెచ్చించి నిర్మించిన తాగునీటి పథకం బాగా లేదు. మేజర్ పంచాయతీలోని 44 కాలనీలకు తాగునీటి సౌకర్యం కల్పించలేదు. కాలనీలో రెండు, మూడు రోజులకొకసారి నీటిసరఫరా జరుగుతున్నది. మంత్రిగారు ఈ విషయంలో దృష్టి కేంద్రీకరించి పట్టణంలోని అన్ని కాలనీలకు ప్రతిరోజూ తాగునీటి సరఫరా చేసేలా చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను. భద్రాచల పట్టణంలో దేశంలోనే ప్రముఖ దైవక్షేత్రంగా

ఉంది. అంతర్గత రోడ్లు, డ్రైనేజ్ వ్యవస్థ బాగాలేకపోవడంతో ప్రజలు చాలా ఇబ్బందులు పడుతున్నారు. కాబట్టి వెంటనే పై రెండు విషయాలపై తగు చర్యలు తీసుకొని నిధులు కేటాయించాలని మీ ద్వారా మంత్రి గారిని కోరుతున్నాను.

శ్రీ కె.తారకరామారావుః అధ్యక్షా, గౌరవసభ్యులు సున్నం రాజయ్య గారు ప్రస్తావించిన సమస్యను నోట్ చేసుకున్నాను. వారు లిఖితపూర్వంగా కూడా ఇచ్చినట్లైతే మరింత వెసులుబాటు ఉంటుంది కాబట్టి వారికి విజ్ఞప్తి చేస్తున్నాను. వారు ప్రస్తావించిన విషయాలపై తగు చర్యలు తీసుకొని తెలియజేస్తాం.

శ్రీ పాయం వెంకటేశ్వర్లు (పినపాక)ః అధ్యక్షా, ఖమ్మం జిల్లా పినపాక నియోజకవర్గంలోని పినపాక మండలం, వరంగల్లు జిల్లా ములుగు నియోజకవర్గంలోని తాడ్వాయి, గుండాల మండలాలకు ప్రయోజనం కలిగే పులుసువంక ప్రాజెక్టుకు సంబంధించిన అంశం. గతంలో పులుసువంక ప్రాజెక్టుకోసం సర్వే చేయడానికి, కాలువల భూసేకరణకు జీవో నం.20 ద్వారా రూ.22 కోట్లు ప్రభుత్వం మంజూరు చేసింది. ఇప్పటివరకు ఆ ప్రాజెక్టుకు అవసరమైన భూమికోసం గానీ, కాలువలకోసం గానీ ఇంతవరకు సర్వే ప్రారంభించలేదు. ఈ ప్రాజెక్టు నిర్మిస్తే సుమారు 15,000 ఎకరాలకు సాగునీరు అందించే అవకాశముంది. ఏజెన్సీ ప్రాంతంలో నిర్మించనున్న ఈ ప్రాజెక్టు పూర్తయితే గిరిజనుల భూములకు సాగునీటి సౌకర్యం కల్పించవచ్చు. ఈ ప్రాజెక్టుకు అవసరమైన భూసేకరణ ఎప్పటిలోగా ప్రారంభిస్తారు? కొత్తగా ఏర్పడిన తెలంగాణ రాష్ట్రం ఏజెన్సీ ప్రాంతంలోని గిరిజనులకు చెందిన 15,000 ఎకరాలకు సాగునీరు అందించే ప్రాజెక్టును వెంటనే చేపట్టాలని మీ ద్వారా మంత్రి గారిని కోరుతున్నాను.

శ్రీ జి.జగదీశ్ రెడ్డిః అధ్యక్షా, గౌరవ సభ్యులు వెంకటేశ్వర్లుగారు ప్రస్తావించిన విషయాన్ని నోట్ చేసుకున్నాను. వారు లిఖితపూర్వకంగా వినతిని అందిస్తే బాగుంటుంది. పరిశీలించి తప్పకుండా తగు చర్యలు తీసుకుంటామని తెలియజేస్తున్నాను.

మిస్టర్ స్పీకర్ః జీరో అవర్ ఇంతటితో పూర్తయింది. గౌరవ ముఖ్యమంత్రి గారి తరపున పంచాయతీరాజ్ శాఖ మంత్రి గారు పద్దులను ప్రతిపాదించవలసిందిగా కోరుతున్నాను.

## 2014–2015 సంవత్సరానికి వార్షిక ఆదాయ–వ్యయ పట్టిక (బడ్జెట్) గ్రాంట్ల కొరకు అభ్యర్థనలు

SRI K.TARAKA RAMARAO: (HON'BLE MINISTER FOR PANCHAYAT RAJ AND INFORMATION TECHNOLOGY) : (DEPUTIZING THE HON'BLE CHIEF MINISTER) :Speaker Sir, on behalf of the Hon'ble Chief Minister: I beg to move:

" That the Government be granted a sum not exceeding Rs.1041,23,34,000/- under Demand No.XVIII (18) – Housing."

" That the Government be granted a sum not exceeding Rs.3255,86,65,000/- under Demand No.XXI (21) – Social Welfare."

" That the Government be granted a sum not exceeding Rs.1549,10,26,000/- under Demand No.XXII (22) – Tribal Welfare."

" That the Government be granted a sum not exceeding Rs.2022,12,13,000/- under Demand No.XXIII (23) – Backward Classes Welfare."

" That the Government be granted a sum not exceeding Rs.1033,87,54,000/- under Demand No.XXIV (24) – Minority Welfare."

" That the Government be granted a sum not exceeding Rs.1499,00,67,000/- under Demand No.XXV (25) – Women, Child and Disabled Welfare."

MR.SPEAKER: Demands moved.

## కోత తీర్మానముల ప్రతిపాదన (అనుబంధం – 2)

1. Sri Challa Vamishi Chand Reddy:- Speaker Sir, I beg to move.

To reduce the allotment of Rs. 1041,23,34,000/- for Housing Rs. 100/-

నిర్మాణాలు పూర్తయినప్పటికి అనేక ఇందిరమ్మ గృహాలకు బిల్లుల చెల్లింపును నిలిపివేసినందుకు నిరసనగా.

2. Sri S. A. Sampath Kumar:- Speaker Sir, I beg to move.

To reduce the allotment of Rs. 1041,23,34,000/- for Housing Rs. 100/-

అట్టడుగు వర్గాలకు చెందిన లబ్దిదారుల గృహ నిర్మాణాలను అసంపూర్తిగా వదిలివేసినందుకు నిరసనగా.

3. Sri S. Venkata Veeraiah:- Speaker Sir, I beg to move.

To reduce the allotment of Rs. 1041,23,34,000/- for Housing Rs. 100/-

రాష్ట్రంలో పేదలకు పక్క ఇల్లు కట్టిస్తామని ప్రణాళికలో తెలిపినప్పటికి వాటికి సరిపడ నిధులు కేటాయించనందులకు నిరసనగా.

4. Sri R. Ravindra Kumar:- Speaker Sir, I beg to move.

To reduce the allotment of Rs. 1041,23,34,000/- for Housing Rs. 100/-

రాష్ట్ర వ్యాప్తంగా అర్హులైన పేదలకు రెండు గదుల ఇంటి నిర్మనాలలోను కేటాయింపులలోను జరుగుతున్నా జాప్యాన్నికి నిరసనగా.

5. Sri R. Ravindra Kumar:- Speaker Sir, I beg to move.

To reduce the allotment of Rs. 1041,23,34,000/- for Housing Rs. 100/-

పేద, మధ్యతరగతి కుటుంబాల వారికి మూడు గదుల ఇల్లు నిర్మిస్తానని, నిర్మించి ఇవ్వనందుకు నిరసనగా.

6. Sri Sunnam Rajaiah:- Speaker Sir, I beg to move.

To reduce the allotment of Rs. 1041,23,34,000/- for Housing Rs. 100/-

రాజీవ్ స్వగృహ పథకం క్రింద ప్రభుత్వం నిర్మించిన జవహర్ నగర్, బండ్లగూడ హౌసింగ్ ప్రాజెక్టులకు ఇండ్లు లేని నిరుపేదలకు తక్కువ ధరలకు యివ్వాలని కోరుతూ.

7. Speaker Sir, I beg to move.

To reduce the allotment of Rs. 1041,23,34,000/- for Housing Rs. 100/-

గతంలో ప్రభుత్వం కేటాయించిన ఇండ్లు బిల్లులు రాక మధ్యలో నిర్మాణాలు ఆగిపోయిన ఇండ్లకు రావలసిన నిధులు వెంటనే యివ్వాలని, అదనంగా అవసరమైన కేటాయించి పూర్తిచేయాలని కోరుతున్నా పట్టించుకోనందుకు నిరసనగా.

8. Speaker Sir, I beg to move.

To reduce the allotment of Rs. 1041,23,34,000/- for Housing Rs. 100/-

గత ప్రభుత్వాలు ఇందిరమ్మ పథకం ద్వారా నిర్మించిన ఇండ్లు మధ్యలో అసంపూర్తిగా నిలిచిపోయినందుకు అదనపు నిధులు ఖర్చు పెట్టి, ప్రభుత్వం యిచ్చిన హామీ ప్రకారం రెండు బెడ్ రూములు, ఒక కిచెన్, టాయిలెట్, బాత్ రూంలు నిర్మించి పూర్తి చేయాలని కోరుతున్నా పట్టించుకోనందుకు నిరసనగా.

## DEMAND NO. XXI - SOCIAL WELFARE

9. Sri S. Venkata Veeraiah:- Speaker Sir, I beg to move.

To reduce the allotment of Rs. 3255,86,65,000/- for Social Welfare Rs. 100/-

రాష్ట్రంలో సంక్షేమ వసతి గృహలలో మౌళిక సదుపాయాలు లేక విద్యార్థులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నవారికి బడ్జెట్‌లో సరిపడ నిధులు కేటాయించనందులకు నిరసనగా.

10. Sri K. Laxman:- Speaker Sir, I beg to move.

To reduce the allotment of Rs. 3255,86,65,000/- for Social Welfare Rs. 100/-

నల్లగొండ జిల్లా కనెగల్లు మండలం చిన్నమందారంలో ఎత్తివేసిన హస్టలును పునరుద్దరించడానికి నిధులు కేటాయించనందుకు నిరసనగా.

11. Sri R. Ravindra Kumar:- Speaker Sir, I beg to move.

To reduce the allotment of Rs. 3255,86,65,000/- for Social Welfare Rs. 100/-

కల్లుగీత, మత్స్య గొర్రెల, కమ్మరి, కంసాలి, శిల్పి, కుమ్మరి, రజక, మంగలి వంటి తదితర వృత్తిదారులకు జనాభా ప్రాతిపదికన నిధులు కేటాయించి వారి అభివృద్ధికి దోహదపడే చర్యలు చేపటన ందులకు నిరసనగా.

12. Speaker Sir, I beg to move.

To reduce the allotment of Rs. 3255,86,65,000/- for Social Welfare Rs. 100/-

రాష్ట్రంలో వున్న ప్రభుత్వ సాంఘీక, సంక్షేమ హాస్టల్సులో సరైన సదుపాయాల కల్పనలో విఫలమైనందుకు నిరసనగా.

13. Speaker Sir, I beg to move.

To reduce the allotment of Rs. 3255,86,65,000/- for Social Welfare Rs. 100/-

2013-2014 విద్యా సంవత్సరంలో చదువుకున్న ST, SC, BC మైనారిటి విద్యార్థులకు నేటివరకు వారికి చెల్లించే స్కాలారుషిప్పులను చెల్లించకపోవడానికి నిరసనగా

14. Sri Sunnam Rajaiah:- Speaker Sir, I beg to move.

To reduce the allotment of Rs. 3255,86,65,000/- for Social Welfare Rs. 100/-

తెలంగాణా రాష్ట్రంలో ఎస్సి, ఎస్టి, సబ్‌ప్లాన్ చట్టానికి రూల్స్ రూపొదించనందులకు నిరసనగా.

15. Speaker Sir, I beg to move.

To reduce the allotment of Rs. 3255,86,65,000/- for Social Welfare Rs. 100/-

రాష్ట్రంలో రజక వృత్తిదారులకు ఎస్సి, ఎస్టి అట్రాసిటి చట్టం వలె సామాజిక భద్రత చట్టం తేవాలని కోరుతున్నా పట్టించుకోనందుకు నిరసనగా

16. Speaker Sir, I beg to move.

To reduce the allotment of Rs. 3255,86,65,000/- for Social Welfare Rs. 100/-

కొత్తగా ఎర్పడిన తెలంగాణా ప్రభుత్వం ప్రకటించిన పథకాలన్నింటికి మార్గదర్శకాలు ఏర్పాటు చేసి ఈ పథకాలను నిర్ణీత కాలంలో అమలు జరిగేలా చుడాలని కోరుతూ

17. Speaker Sir, I beg to move.

To reduce the allotment of Rs. 3255,86,65,000/- for Social Welfare Rs. 100/-

ఎస్సి, ఎస్టి, కమిషనుకు ఛైర్మన్ నియమించాలని కోరినా నేటికి నియమించకుండా తాత్సారం చేస్తున్న దానికి నిరసనగా

18. Speaker Sir, I beg to move.

To reduce the allotment of Rs. 3255,86,65,000/- for Social Welfare Rs. 100/-

ఎస్సి, ఎస్టి, సబ్‌ప్లాన్ చట్టానికి రూల్స్ రూపొందించకుండా, నిధులు సక్రమంగా ఖర్చు చేయకుండా యితర రంగాలకు అక్రమంగా ఖర్చు పెడుతూ ఆ వర్గాల అభివృద్ధిని ఆటంక పరుస్తున్న దానికి నిరసనగా

19. Speaker Sir, I beg to move.

To reduce the allotment of Rs. 3255,86,65,000/- for Social Welfare Rs. 100/-

ఎస్సి, ఎస్టి, సబ్‌ప్లాన్ చట్టానికి దానికి నియమనిబంధనలు రూపొందించకుండా నిధుల్ని డైవర్షన్ కావడానికి కారణమవుతున్న ప్రభుత్వ వైఖరికి నిరసనగా

20. Speaker Sir, I beg to move.

To reduce the allotment of Rs. 3255,86,65,000/- for Social Welfare Rs. 100/-

రాష్ట్రంలో దళిత గిరిజనులు, బలహీన వర్గాలపై జరుగుతున్న కుల వివక్ష అంటరానితనం నేటికి కొనసాగుతున్నా ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోకుండా నిర్లక్ష్యం వహిసున్నందుకు నిరసనగా

**DEMAND NO. XXII - TRIBAL WELFARE**

21. Sri Mallu Bhatti Vikramarka:- Speaker Sir, I beg to move.

To reduce the allotment of Rs. 1549,10,26,000/- for Tribal Welfare Rs. 100/-

ఎస్టి, సబ్‌ప్లాన్‌ని సరి అయిన రీతిలో అమలుచేయనందుకు నిరసనగా

22. Speaker Sir, I beg to move.

To reduce the allotment of Rs. 1549,10,26,000/- for Tribal Welfare Rs. 100/-

అనేకమంది పేద గిరిజనులకు సొంత గృహాలను నిర్మంచనందుకు నిరసనగా

23. Speaker Sir, I beg to move.

To reduce the allotment of Rs. 1549,10,26,000/- for Tribal Welfare Rs. 100/-

రాష్ట్రంలో ఏజెన్సీ ప్రాంతాలలో అంటువ్యాధులు, వైరల్ ఫివర్‌లను నియంత్రించటంలో చర్యలను తీసుకోనందుకు నిరసనగా

24. Sri T. Ram Mohan Reddy:- Speaker Sir, I beg to move.

To reduce the allotment of Rs. 1549,10,26,000/- for Tribal Welfare Rs. 100/-

రాష్ట్రంలో ఏజెన్సీ ప్రాంతాలలో డెంగ్యు, వైరల్ ఫీవర్స్‌ను అదుపు చేయుటలో వైఫల్యం చెందుతున్నందుకు నిరసనగా

25. Sri R. Ravindra Kumar :- Speaker Sir, I beg to move.

To reduce the allotment of Rs. 1549,10,26,000/- for Tribal Welfare Rs. 100/-

నల్గొండ దేవరకొండ ప్రాంతాలలో గిరిజన ఆడ శిశువుల విక్రయాలను అరికట్టడంలో విఫలమైన ప్రభుత్వ చర్యలకు నిరసనగా

26. Speaker Sir, I beg to move.

To reduce the allotment of Rs. 1549,10,26,000/- for Tribal Welfare Rs. 100/-

నల్గొండ జిల్లా దేవరకొండ నియోజకవర్గంలో ఎస్‌టిల సంక్షేమానికి బడ్జెట్‌లో తగిన నిధులను కేటాయించక పోవడానికి నిరసనగా

27. Speaker Sir, I beg to move.

To reduce the allotment of Rs. 1549,10,26,000/- for Tribal Welfare Rs. 100/-

తెలంగాణా రాష్ట్రంలోని ఎస్సీ, ఎస్టిల అభివృద్ధి కొరకు ఎటువంటి ప్రణాళికలను ఇంతవరకు చేపటనందుకు అభ్యంతరం తెలియచేస్తున్నాను.

28. Speaker Sir, I beg to move.

To reduce the allotment of Rs. 1549,10,26,000/- for Tribal Welfare Rs. 100/-

రాష్ట్రవ్యాప్తంగా ఉన్న గిరిజన తండాలను పంచాయితీలుగా గుర్తించగలమని ఇచ్చిన హామీలు ఇంతవరకు అమలు కాబడనందులకు నిరసనగా

29. Sri Sunnam Rajaiah :- Speaker Sir, I beg to move.

To reduce the allotment of Rs. 1549,10,26,000/- for Tribal Welfare Rs. 100/-

కొండ రెడ్లకు, గిరిజనులకు 50 సంవత్సరాల వారికి పెషన్లు యిస్తామని ప్రభుత్వం ప్రకటించి, అమలుపర్చనందుకు నిరసనగా

30. Speaker Sir, I beg to move.

To reduce the allotment of Rs. 1549,10,26,000/- for Tribal Welfare Rs. 100/-

ఏజెన్సీ మారుమూల ప్రాంతాల్లో మొబైల్ కేంద్రాల వైద్య సౌకర్యాలు కల్పించాలని కోరుతున్నా పట్టించుకోనందుకు నిరసనగా

31. Speaker Sir, I beg to move.

To reduce the allotment of Rs. 1549,10,26,000/- for Tribal Welfare Rs. 100/-

గిరిజన గురుకులాల్లో పంట శాలల్లో సంవత్సరాల తరబడి 4వ తరగతి ఉద్యోగులుగా పనిచేస్తూ ఆరోగ్యం దెబ్బతిని అనేక యిబ్బందులకు గురౌతున్నారు, వీరిని అటెండర్లుగా కన్వర్షన్ చేయాలని కోరుతున్నా పట్టించుకోనందుకు నిరసనగా

32. Speaker Sir, I beg to move.

To reduce the allotment of Rs. 1549,10,26,000/- for Tribal Welfare Rs. 100/-

SC & ST గురుకులాలు మరియు సంక్షేమ హాస్టల్స్‌లో మౌళిక వసతులు (భవనాలు, ప్రహరీ గోడ, టాయిలెట్స్, రక్షిత మంచినీరు, పెరుగుతున్నధరలకు అనుగుణంగా మెస్ ఛార్జీలు, కరెంటు సరఫరా) కల్పించనందుకు నిరసనగా

33. Speaker Sir, I beg to move.

To reduce the allotment of Rs. 1549,10,26,000/- for Tribal Welfare Rs. 100/-

తెలంగాణా గిరిజన గురుకుల విద్యాలయాల సంస్థకు ప్రభుత్వం నుండి రావలసిన గ్రాంట్లు సకాలంలో రాక విద్యార్థులకు మెస్ ఛార్జీలు, కాస్మోటిక్స్, బట్టల కుట్టు ఛార్జీలు మరియు బోధన, బోధనేతర సిబ్బందికి మూడు మాసాల నుండి జీతాలు రాక అఘరిసున్నందుకు నిరసనగా

34. Speaker Sir, I beg to move.

To reduce the allotment of Rs. 1549,10,26,000/- for Tribal Welfare Rs. 100/-

గిరిజన ఏజెన్సీ ప్రాంతంలో డి.ఎస్సీ ద్వారా ఖాళీగావున్న ఉపాధ్యాయ పోస్టులను గిరిజన యువతీ, యువకులతో నింపకపోవడానికి నిరససగా

35. Speaker Sir, I beg to move.

To reduce the allotment of Rs. 1549,10,26,000/- for Tribal Welfare Rs. 100/-

ఇంటర్, డిగ్రీ స్థాయి గిరిజన విద్యార్థులకు ఎస్.ఎం.హెచ్ హాస్టల్స్ ఏర్పాటు చేయాలని కోరినా, చేయనందుకు నిరసనగా

36. Speaker Sir, I beg to move.

To reduce the allotment of Rs. 1549,10,26,000/- for Tribal Welfare Rs. 100/-

ఐ.టి.డి.ఎలలో పనిచేస్తున్న ఐ.ఎ.ఎస్ ఆఫీసర్లను మూడు సంత్సరాలవరకు కొనసాగించకుండా మధ్యలో బదిలీలు చేస్తూ నిలకడగా పనిచేయ కుండా యిబ్బంది పెడుతున్నందుకు నిరసనగా

37. Speaker Sir, I beg to move.

To reduce the allotment of Rs. 1549,10,26,000/- for Tribal Welfare Rs. 100/-

గత 15 సంవత్సరాల నుండి పనిచేస్తున్న కాంట్రాక్టు బోధనేతర సిబ్బంది (500), పార్ట్ టైం యరియు ఫుల్ టెం గెస్టు టీచర్లు, ఆర్ట్ క్రాఫ్ట్ టీచర్లు మరియు ఇతర ఔట్ సోర్సింగ్ సిబ్బంది సర్వీసులు రెగ్యులరైజ్ చేయనందుకు నిరసనగా

**DEMAND NO. XXIII- BACKWARD CLASSES WELFARE**

38. Dr. G. Chinna Reddy:- Speaker Sir, I beg to move.

To reduce the allotment of Rs. 2022,12,13,000/- for B.C. Welfare Rs. 100/-

రాష్ట్రంలోని అనేక B.C. హాస్టల్‌కు సొంత భవనాలు మరియు సరైన మౌలిక సదుపాయాలూ లేనందుకు నిరసనగా.

39. Sri S.A. Sampath Kumar:- Speaker Sir, I beg to move.

To reduce the allotment of Rs. 2022,12,13,000/- for B.C. Welfare Rs. 100/-

రాష్ట్రంలోని అనేక B.C. హాస్టల్సలో విద్యార్థులకు నాణ్యమైన ఆహారాన్ని అందిచలేక పోతున్నందుకు నిరసనగా.

40. Speaker Sir, I beg to move.

To reduce the allotment of Rs. 2022,12,13,000/- for B.C. Welfare Rs. 100/-

రాష్ట్రంలోని అనేక B.C. హాస్టల్సలో బాల బాలికలకు మరుగు దొడ్ల సౌకర్యాలు లేనందుకు నిరసనగా.

41. Sri S. Venkata Veeraiah:- Speaker Sir, I beg to move.

To reduce the allotment of Rs. 2022,12,13,000/- for B.C. Welfare Rs. 100/-

రాష్ట్రంలోని అనేక బి.సి. సంక్షేమానికి సరిపడ నిధులు కేటాయించకుండ వారి అబివృద్ధికై ఒక్కొ ప్రణాళిక చట్ట రూపంలో ఇప్పటి వరకు తీసుకరానందులకు నిరసనగా.

42. Sri R. Krishnaiah:- Speaker Sir, I beg to move.

To reduce the allotment of Rs. 2022,12,13,000/- for B.C. Welfare Rs. 100/-

బి.సి. విద్యార్థుల ఫీజు రేయింబర్సమెంట్ క్రింద నిధులు విడుదల చేయనందుకు నిరసనగా.

43. Sri R. Ravindra Kumar:- Speaker Sir, I beg to move.

To reduce the allotment of Rs. 2022,12,13,000/- for B.C. Welfare Rs. 100/-

చేనేత కార్మకుల ఋణ మాఫిలకై అవసరమైన నిధులను కేటాయించనందుకు నిరసనగా.

44. Speaker Sir, I beg to move.

To reduce the allotment of Rs. 2022,12,13,000/- for B.C. Welfare Rs. 100/-

2013 సంవత్సరంలో సంభవించిన నీలం తుఫాన్ వల్ల రాష్ట్రంలోని చేనేత కార్మికులకు నష్టం వాటిల్లింది కాని ఇప్పటి వరకు ప్రభుత్వం నష్టం పరిహారం చెల్లించనందుకు నిరసనగా.

45. Speaker Sir, I beg to move.

To reduce the allotment of Rs. 2022,12,13,000/- for B.C. Welfare Rs. 100/-

చేనేత కార్మికులకు ఉచిత ఆరోగ్య భీమా ప్రభుత్వం కల్పించనందుకు నిరసనగా.

46. Sri R. Ravindra Kumar:- Speaker Sir, I beg to move.

To reduce the allotment of Rs. 2022,12,13,000/- for B.C. Welfare Rs. 100/-

మరమగ్గాల కార్మికులతోపాటు, చేనేత కార్మికులకు వ్యక్తిగత రుణాలుమాఫి చేయనందుకుందు నిరసనగా.

47. Speaker Sir, I beg to move.

To reduce the allotment of Rs. 2022,12,13,000/- for B.C. Welfare Rs. 100/-

చేనేత కార్మికుల ఆత్మహత్యల నివారణకై తీసుకోవాల్సిన చర్యలు చేపట్టడంలో విఫలమైన ప్రభుత్వ విధానానికి నిరసనగా.

48. Sri Sunnam Rajaiah:- Speaker Sir, I beg to move.

To reduce the allotment of Rs. 2022,12,13,000/- for B.C. Welfare Rs. 100/-

చేతి వృత్తిదారులకు జనాభా ప్రాతిపదికన నిధులు కేటాయించాలని, సబ్ ప్లాన్ ఏర్పాటు చేయాలని, వృత్తిలో ఆధునికరణ, ప్రత్యామ్నాయ మార్గాలు చూపాలని కోరుతున్నా పట్టిచ్చుకోనందుకు నిరసనగా.

**DEMAND NO. XXIV- MINORITY WELFARE**

49. Sri S.A. Sampath Kumar:- Speaker Sir, I beg to move.

To reduce the allotment of Rs. 1033,87,54,000/- for Minority Welfare Rs. 100/-

ముస్లిం మైనారిటీలకు 12% రిజర్వేషన్లను కల్పించ లేకపోయినందుకు నిరసనగా.

50. Sri C. Ram Mohan Reddy:- Speaker Sir, I beg to move.

To reduce the allotment of Rs. 1033,87,54,000/- for Minority Welfare Rs. 100/-

ముస్లిం బాలికల బాల్య వివాహాలను అరికట్టడంలో వైఫల్యం చెందినందుకు నిరసనగా.

**DEMAND NO. XXV- WOMEN, CHILD AND DISABLED WELFARE**

51. Sri Mallu Bhatti Vikramarka:- Speaker Sir, I beg to move.

To reduce the allotment of Rs. 1499,00,67,000/- for Women, Child and Disabled Welfare Rs. 100/-

అంగన్‌వాడి వర్కర్‌వేతనాల పెంపుకు చర్యలను తీసుకొనందుకు నిరసనగా.

52. Smt. D.K. Aruna:- Speaker Sir, I beg to move.

To reduce the allotment of Rs. 1499,00,67,000/- for Women, Child and Disabled Welfare Rs. 100/-

Regarding failure of the Government for not able to control the brutal killing of girl child before delivery.

53. Speaker Sir, I beg to move.

To reduce the allotment of Rs. 1499,00,67,000/- for Women, Child and Disabled Welfare Rs. 100/-

Regarding failure of the Government for in protecting the welfare of Blind students in the Hostels.

54. Speaker Sir, I beg to move.

To reduce the allotment of Rs. 1499,00,67,000/- for Women, Child and Disabled Welfare Rs. 100/-

Regarding failure of the Government in implementing the “Maatha Sishu Sankshema Pathakam”.

55. Speaker Sir, I beg to move.

To reduce the allotment of Rs. 1499,00,67,000/- for Women, Child and Disabled Welfare Rs. 100/-

Regarding failure of the Government in not controlling the Sexual harassment on girl students in various Hostels.

56. Speaker Sir, I beg to move.

To reduce the allotment of Rs. 1499,00,67,000/- for Women, Child and Disabled Welfare Rs. 100/-

Regarding failure of the Government in not controlling the dowry harassment cases.

57. Sri C. Ram Mohan Reddy:- Speaker Sir, I beg to move.

To reduce the allotment of Rs. 1499,00,67,000/- for Women, Child and Disabled Welfare Rs. 100/-

Regarding failure of the Government for not providing the hygienic food to the Blind students in various hostels.

58. Speaker Sir, I beg to move.

To reduce the allotment of Rs. 1499,00,67,000/- for Women, Child and Disabled Welfare

Rs. 100/-

Regarding failure of the Government for not providing the occommodation to the Blind students specially the girls students.

59. Sri A. Revanth Reddy :- Speaker Sir, I beg to move.

To reduce the allotment of Rs. 1499,00,67,000/- for Women, Child and Disabled Welfare

Rs. 100/-

రాష్ట్రంలో వితంతువు పెన్షన్, వృద్దాప్య పెన్షన్‌లకు కొన్ని అంక్షలు విదించి బడ్జెట్‌లో సరియైన నిధులు కేటాయించనందులకు నిరసనగా.

60. Sri M. Gopinath :- Speaker Sir, I beg to move.

To reduce the allotment of Rs. 1499,00,67,000/- for Women, Child and Disabled Welfare

Rs. 100/-

ఇందిరా క్రాంతి పథకం కేంద్రాలలో మౌలిక సదుపాయాలకు సరిపడ నిధులు కేటాయించంనందులకు నిరసనగా.

61. Sri S. Venkata Veeraiah :- Speaker Sir, I beg to move.

To reduce the allotment of Rs. 1499,00,67,000/- for Women, Child and Disabled Welfare

Rs. 100/-

రాష్ట్రంలో గతంలో ప్రకటించిన బంగారు తల్లి పథకంపై ఏలాంటి ప్రతిపాదన లేనందుకు నిరసనగా.

62. Sri R. Ravindra Kumar :- Speaker Sir, I beg to move.

To reduce the allotment of Rs. 1499,00,67,000/- for Women, Child and Disabled Welfare

Rs. 100/-

రోజు రోజుకి మహిళలపై పెరిగి పోతున్న అత్యచారాలను అరికట్టడంలో ప్రభుత్వవైఫల్యత పట్ల నిరసనగా.

63. Speaker Sir, I beg to move.

To reduce the allotment of Rs. 1499,00,67,000/- for Women, Child and Disabled Welfare

Rs. 100/-

మన రాష్ట్రంలో ఏడాదికి ఏడాదికి పెరుగుతున్న శిశు మరణాలను ప్రభుత్వం నివారించడంలో విఫలమైనందుకు నిరసనగా.

64. Sri Sunnam Rajaiah :- Speaker Sir, I beg to move.

To reduce the allotment of Rs. 1499,00,67,000/- for Women, Child and Disabled Welfare

Rs. 100/-

పౌష్కాహార లోపం మూలంగా బాలింతలు, శిశువులు మరణిస్తున్నారు. ప్రభుత్వం తగిన నిధులు కేటాయించి, ప్రకటించిన పథకాలు క్షేత్ర స్తాయి వరకు తీసుకెళ్ళి లబ్దిదారులకు అందించుటలో వైఫల్యం చెందుతున్నందుకు నిరసనగా.

65. Speaker Sir, I beg to move.

To reduce the allotment of Rs. 1499,00,67,000/- for Women, Child and Disabled Welfare

Rs. 100/-

తెలంగాణ ప్రభుత్వం కళ్యాణ లక్ష్మి పథకానికి తగిన నిధులు కేటాయించనందుకు నిరసనగా.

Cut Motions from 1 -65 are deemed to have been moved.

శ్రీ రవీంద్ర కుమార్ గారిని అనధికార తీర్మానం ప్రతిపాదించవలసిందిగా కోరుతున్నాను.

## అనధికార తీర్మానం

మిస్టర్ స్పీకరు: అనధికార తీర్మానము .

శ్రీ ఆర్. రవీంద్ర కుమార్ : అధ్యక్షా, తెలంగాణా రాష్ట్రం కొత్తగా ఏర్పడిన తరువాత ఈ అనధికార తీర్మానాన్ని ప్రవేశపెట్టడానికి నాకు అవకాశం ఇచ్చినందుకు కృతజ్ఞతలు తెలియచేస్తున్నాను.

మిస్టర్ స్పీకరు: అనధికార తీర్మానాన్ని తరువాత చర్చకు తీసుకోవడం జరుగుతుంది.

Now, Tea Break for 10 minutes.

(The House then adjourned at 11.35 pm for 10 minutes)

(The House re-assembled at 12.18 P.M and the Hon'ble Deputy Speaker was in the Chair.)

శ్రీ ఆర్. కృష్ణయ్య (ఎల్.బి.నగర్): అధ్యక్షా, బడ్జెట్పై మాట్లాడే అవకాశం ఇవ్వాలని కోరుతున్నాను.

మేడమ్ డిప్యూటి స్పీకర్: బడ్జెట్పై మాట్లాడటానికి సమయం నిన్న సాయంత్రమే ముగిసింది. క్లారిఫికేషన్స్లో సమయం ఇస్తాము. మీరు అప్పుడు మాట్లాడండి.

శ్రీ జి. జగదీష్ రెడ్డి: అధ్యక్షా, గౌరవసభ్యులు కృష్ణయ్యగారు బడ్జెట్ సమావేశాల్లో పాల్గొనాలని మేము కూడా ఆశిస్తున్నాం, వారు వెనుకబడిన తరగతుల కోసం ఏవిధంగా పోరాడుతున్నారనే విషయం మనందరికి కూడా తెలుసు. బిఏసీలో తీసుకున్న నిర్ణయం ప్రకారం నిన్న సాయింత్రమే బడ్జెట్పై మాట్లాడటాన్ని ముగించడం జరిగింది. టిడిపికి చాలా సార్లు అవకాశం ఇవ్వడం జరిగింది. కానీ, వాళ్లు దానిని ఉపయోగించుకోలేదు. కృష్ణయ్య గారు మాట్లాడాలని ముందుకు రావడం చాలా మంచిది. బడ్జెట్పై ఇప్పటికే 14మంది సభ్యులు మాట్లాడారు. 11.30గంటలకుపైగా చర్చ జరిగింది. గత సమావేశాల్లో కంటే మంచి చర్చ జరిగింది. వారు తప్పకుండా క్లారిఫికేషన్స్లో పాల్గొని వారి సజెషన్స్ ఇవ్వవొచ్చు.

## 2014-2015 సంవత్సరానికి వార్షిక ఆదాయ-వ్యయ పట్టిక (బడ్జెట్)పై సాధారణ చర్చకు ఆర్థిక, ప్రణాళిక శాఖ మంత్రి ప్రత్యుత్తరం

శ్రీ ఈటెల రాజేందర్ (ఆర్థిక శాఖ మంత్రి): అధ్యక్షా, తెలంగాణా రాష్ట్రతొలి బడ్జెట్సమావేశాల్లో అనేకమంది గౌరవసభ్యులు ఈ చర్చల్లో పాల్గొన్నారు. గౌరవనీయులు జానారెడ్డిగారు, భట్టివిక్రమార్క గారు, అధికార పార్టీ నుంచి కొప్పుల ఈశ్వర్గారు, శ్రీనివాస్ గౌడ్ గారు, జలగం వెంకటరావు గారు, అంజయ్య గారు, MIM పార్టీ నుంచి అక్బరుద్దీన్ ఓవైసీ గారు, బిజెపి నుంచి కె.లక్ష్మణ్ గారు, ప్రభాకర్ గారు, వెంకటేశ్వర్లు గారు, సున్నం రాజయ్యగారు, రవీంద్ర కుమార్ గారు వీరందరు కూడా అపారమైన పాలన పరమైన అనుభవం, ఈ సభ అనుభవమే కాకుండా, వీరందరికి ప్రజాక్షేత్రంలో ప్రజలతో ప్రత్యక్ష సంబంధాలు కలిగి ఉన్నటువంటి గౌరవసభ్యులుగా, అదేవిధంగా అక్కడున్నటువంటి ప్రజా సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకవచ్చే విషయంలో దాదాపుగా 11.30గంటలపాటు చర్చలోపాల్గొని ఇచ్చిన విలువైన సూచనలకు, సలహాలకు, అప్పుడప్పుడు వారిచేసిన సూటిపోటి మాటలను ప్రభుత్వం హుందాగా స్వీకరిస్తూ, వారందరికీ అభినందనలు తెలియజేస్తున్నాను. ఈ రోజు చిల్డ్రన్స్ డే సందర్భంగా గ్యాలరీలో ఉన్న పిల్లలందరికి కూడా ప్రభుత్వ తరఫున శుభాకాంక్షలు తెలియజేస్తున్నాను.

నేను బడ్జెట్ తొలి ప్రసంగంలోనే ఇది రాష్ట్ర భవిష్యత్ను నిర్ధేశించుకున్న బడ్జెట్, లాభనష్టాల పట్టికలకు సంబంధించిన బడ్జెట్ కాదని, ఒక ప్రవేట్ కంపెనికీ సంబంధించిన బడ్జెట్ కాదని, ఖచ్చితంగా 3తరాలుగా తెలంగాణా రాష్ట్రం కావాలని చెప్పి ఎవరైతే త్యాగాలు చేశారో, ఈ రోజు ఆ స్వప్నం నెరవేరింది. కాబట్టి , ఆ తెలంగాణా ప్రజలు మా భవిష్యత్ మారుతదని భావిస్తున్నారో, ఏ విధంగా అయితే ప్రభుత్వం మీద ఆశలు పెట్టుకున్నారో, వారి ఆశలను, ఆశయాలను నెరవేర్చడమే ఈ ప్రభుత్వ కర్తవ్యంగా పెట్టుకుందని చెబుతున్నాను. అందుకనే ఈ బడ్జెట్ మానవీయ కోణాన్ని ఆవిష్కరిస్తుంది.

గత 57 సంవత్సరాలుగా తెలంగాణా ప్రజలు ఏవైతే కోల్పోయారో వాటన్నింటిని అందించే దిశలో ఈ ప్రభుత్వం కృత నిశ్చయంతో ఉంటుంది. అన్నింటి కన్నా ముఖ్యమైన అంశం ఏమనగా ఇది కొత్త రాష్ట్రం, కొత్తగా కొలువు తీరిన ప్రభుత్వం, కోటి ఆశలు పెట్టుకున్న సందర్భంలో ఆ ఆశయాన్ని నెరవేర్చే సందర్భం.

అధికారమార్పిడిఅనే విషయాన్ని చిన్న అంశంగా చూడకుండా, ఇందులో మూడు తరాల ఉద్యమాలు, వాటి త్యాగాలు కూడా ఉన్నాయి. ఆనాడు చాకలి ఐలమ్మ, దొడ్డు కొమరయ్య, బందంగి లాంటి అమరుల త్యాగాలతో ఈ మట్టి తడిచింది. ఆనాడు 1952లో ఇడ్లీ-సాంబార్ గోబ్యాక్ ఉద్యమంలో ఆనాడు చార్మినార్ దగ్గర సిటీకాలేజ్ ప్రక్కన ఏడు మంది బిడ్డలను కోల్పోవడం జరిగింది. 1969లో దాదాపు 369 మంది ముక్కుపచ్చలారని ముద్దుబిడ్డలను

తెలంగాణా తల్లి కోల్పోయింది. అదేవిధంగా ఈ తెలంగాణా ఉద్యమంలో కూడా వందలాది మంది బిడ్డలను పోగొట్టుకోవడం జరిగింది. అందుకే ఆనాటి దొడ్డి కొమరయ్య నుంచి మొదలుకొని ఈనాడు శ్రీకాంతా చారి, వేణుగోపాల్ రెడ్డి వరకు అమరుల త్యాగాలు అమరత్వం పొందుతున్న సందర్భంలో వారు రాసిన ఉత్తరాలు, వారు కోరుకున్న బంగారు తెలంగాణా ఈ ప్రభుత్వ ధ్యేయంగా ఉన్నది. వాళ్ల రక్తంతో పుష్పిస్తే ఈ రోజు తెలంగాణా ఫలించింది కాబట్టి ఆ తెలంగాణా ఫలాలను ఆశేష ప్రజానికానికి అందించాలనే ఒక మానవీయ కోణం, ఇంత గొప్ప సంకల్పంలో భాగంగానే ఈ బడ్జెట్‌ని ప్రవేశ పెట్టినట్లుగా నేను భావిస్తున్నాను.

ఈరోజు పెద్దలు జానారెడ్డిగారు, గౌరవసభ్యులు చాలా మంది ఇదొక అంకెల గారడీగా, ఊహ ప్రపంచంలో తొక్కేసింది, ఇంతవరకు ఎప్పుడూ కూడా ఇలాంటి బడ్జెట్‌ను చూడలేదని మాటలు మాట్లాడుతున్నారు. కానీ, రొటీన్‌గా మాట్లాడారా? ఈ బడ్జెట్‌ను పూర్తిగా అధ్యయనం, అవగాహన చేసుకొని, దానిలో ఏ ఏ అంశాలున్నాయని పరిశీలించి మాట్లాడారా వాళ్లకే తెలవాలి. ఎప్పుడో బడ్జెట్‌ను పెట్టాలనుకున్నాం కానీ, మా గౌరవ ముఖ్యమంత్రి గారు ఈరోజు మాములుగా బడ్జెట్ పెట్టే సమయం కాదని, ఈ రోజు విద్యా వ్యవస్థ, ఆర్థిక, సామాజిక, ఉద్యోగాల, వ్యవసాయ పరంగా వ్యవస్థ ఏవిధంగా ఉన్నదో ఆ విషయాలన్నింటిని కూలంకుంగా చర్చించుకున్న తరువాతనే, ఈ బడ్జెట్ దిశను నిర్దేశించేది, రేపటి తరాలకు బాటలు నిర్దేశించేది కాబట్టి పూర్తిస్థాయిలో సమాచారం వస్తే తప్ప , మనకు సమగ్రమైన అవగాహన వస్తే తప్ప మనం ఈ బడ్జెట్‌ను పెట్టకూడదని, రాష్ట్రం విడిపోతున్నప్పుడే మనకు SRC లో డిసెంబర్ 2వ తేది వరకు బడ్జెట్‌ను పాస్ చేసుకునే అవకాశమున్నది. కాబట్టి ఎందుకు మనం తొందరపడి బడ్జెట్‌ను ప్రవేశ పెట్టాలని భావించారు కాబట్టే ఫైనాన్స్ మినిస్టర్ గారి ఆధ్వర్యంలో, అన్ని డిపార్ట్‌మెంట్‌లతో సమీక్షలు జరిపిన తరువాత, గౌరవ ముఖ్యమంత్రిగారు మరొకసారి 'మన ఊరు–మన ప్రణాళిక' లో వచ్చిన అంశాలు కావచ్చు, సమగ్ర సర్వే, రకరకాల పద్ధతులలో మేము సమాచారాన్ని తెచ్చుకున్నాం, ముఖ్యమంత్రిగారు ప్రతి డిపార్ట్‌మెంట్‌తో సమగ్రంగా చర్చించడం జరిగింది. ముఖ్యమంత్రి గారు నాతో "లీడర్ రాస్తే రీడర్ చదువుతున్నారనే" బాధకరమైన విషయం చెప్పడం జరిగింది. ఈ విధంగా అనడం చాలా బాధకరమైన విషయమని చెప్పడం జరిగింది. అలా అనడం మంచి సాంప్రదాయం కాదు. ఖచ్చితంగా ఏ రాష్ట్రంలో అయినా, ఏ ముఖ్యమంత్రి గారైనా ఖచ్చితమైన అవగాహన లేకుండా, సమగ్ర వివరాలు లేకుండా ఏ బడ్జెట్ కూడా రూపకల్పన జరగకూడదని, అలా జరిగితే శాస్త్రీయత ఉండదనే సత్యాన్ని గ్రహించాలని కోరుతున్నాను.

గౌరవ ముఖ్యమంత్రిగారు, మంత్రులతో, అపారమైన అనుభవం ఉన్న అధికారులతో పూర్తిస్థాయిలో దాదాపు పదిపదిహేను రోజులు చర్చ చేయడం జరిగింది. టాస్క్‌ఫోర్స్ కమిటీలు వేసి, వాటి నుంచి వచ్చిన సమాచారం మొత్తాన్ని భేరీజు వేసుకొని, చివరగా మా ఫైనాన్స్ సెక్రటరీ సలహాదారు జి.ఆర్.రెడ్డి గారు, ప్రిన్సిపాల్ సెక్రటరీ నాగిరెడ్డి గారు, రామకృష్ణ గారు, శివ శంకర్ గారు ఇతర సిబ్బంధితో కూర్చుని చర్చించి అవగాహన చేసుకున్న తరువాత ఒక దిశను నిర్దేశించే క్రమంలో తెలంగాణా యావత్ ప్రజల సమస్యలు ప్రతిబింభించే విధంగా బడ్జెట్‌ను రూపకల్పన చేసుకోవడం జరిగింది. ఎక్కడ కూడా డీవియేషన్స్ లేకుండా ప్రాక్టికల్‌గా తెలంగాణా ప్రజానికానికి భాజాప్తగా చెప్పే పద్ధతే ఉంటది, బేజప్తు చెప్పే సందర్భం, కల్చర్ ఉండదు. కాబట్టి ఆ ఒరవడిలో బడ్జెట్ అంకెలు చెప్పడం జరిగింది. దాంట్లో ప్రధానంగా జానారెడ్డి గారు మీకు అనేక వారసత్వాలు అప్పజెప్పినమని చెప్పడం జరిగింది. అందులో తెలంగాణా రాష్ట్రానికి రూ.2543.78కోట్ల మిగులు బడ్జెట్‌ను కూడా ఇచ్చామని చెప్పడం జరిగింది. ఇది సుద్ద తప్పు, అబద్ధం. ఏప్రిల్, మే మాసంలో మన వోటాన్ అకౌంట్ బడ్జెట్ ప్రవేశ పెట్టిన తరువాత ఆనాడు ఏప్రిల్ నెలలో రూ.2వేల కోట్లు, మే నెలలో రూ.5వేల కోట్లు అప్పుతెచ్చుకొన్న, దానిలో మన తెలంగాణాకు రావాల్సిన వాటా దాదాపు 3వేలకోట్ల రూపాయలు మన రాష్ట్రం ఏర్పడే ముందుగానే ఇవ్వాల్సిన బాధ్యత ఏదైతే ఉన్నదో దాంట్లో కూడా కోత పెట్టి కేవలం రూ.2,544.78కోట్లు ఇచ్చారనే విషయాన్ని కూడా మరచిపోవద్దు.

12.30 మ. అప్పటికే ఈ రాష్ట్రంలో రూ.67 వేల కోట్లు అప్పుగా ఇచ్చారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడుతున్న సందర్భంలో అప్పులో నుండి రూ.244 కోట్లు ఇచ్చి ఈ రాష్ట్రానికి మిగులు బడ్జెట్ ఇచ్చామని మాట్లాడారు. రూ.80,090 కోట్లు రెవెన్యూ రిసీట్స్‌గా చూపించడం జరిగింది. ఎస్ఓటి రెవెన్యూ దాదాపు రూ.35,379 కోట్లు. అవన్నీ ప్రాక్టికల్‌గా ఉంటాయి. దాంట్లో సేల్స్ ట్యాక్స్ రూ. 24,963 కోట్లు, ఎక్సైజ్ రూ. 2824 కోట్లు, మోటార్ వెహికిల్స్ పై వచ్చే ఆదాయం రూ. 2224 కోట్లు, స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్స్ పై రూ.2584 కోట్లు, ప్రొఫెషనల్ ట్యాక్స్ రూ. 272 కోట్లు, మిగిలిన పన్నులు రూ. 518 కోట్లు. ఇవి భాజాప్తా ఉంటాయి. నాన్ ట్యాక్స్ రెవెన్యూస్ అంటే మనకు ఫారెస్ట్ ద్వారా, మినరల్స్ ద్వారా వచ్చే ఆదాయం అన్నమాట. రకరకాల పద్ధతులలో గతంలో ప్రభుత్వానికి

ఆదాయం వస్తుంది. ప్రభుత్వ భూములను వేలాది మంది అక్రమంగా ఆక్రమించిన సంగతి మీకు విధితమే. వాటినన్నింటిని ప్రభుత్వం వదిలిపెట్టకూడదని నిర్ణయించింది. చట్టాన్ని ఉల్లంఘించిన వాళ్లను, చట్టాన్ని చుట్టంగా చేసుకుని ప్రభుత్వ పెద్దల అండదండలతో అక్రమాలకు పాల్పడి ప్రభుత్వ భూములను అక్రమంగా, దుర్మార్గంగా ఆక్రమించుకున్న వాళ్లను కచ్చితంగా వదిలిపెట్టే ప్రసక్తే లేదు. అక్రమంగా ఆక్రమణలకు గురైన ప్రభుత్వ భూముల ద్వారా కూడా ప్రభుత్వానికి ఆదాయం రావల్సిందేననేదే మా ఏకైక లక్ష్యం అనే విషయాన్ని కూడా సభా ముఖంగా గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను. ఆ విధంగా రాష్ట్రానికి వచ్చే Non-Tax Revenue ను కూడా కలుపుకుంటే మొత్తం రూ.13,242.00 కోట్లు ఉంటుంది.

అధ్యక్షా, Grants-in-aid అనేది కేంద్ర ప్రభుత్వ పరిధిలోనిది. అది రూ.21,720.71 కోట్లు. చాలా మంది పెద్దలు సభలో ఒకమాట చెప్పారు. కేంద్ర ప్రభుత్వంతో రాష్ట్ర ప్రభుత్వం మంచి సంబంధాలు పెట్టుకోవాలని చెప్పారు. కేంద్రంతో మంచి సంబంధాలుంటేనే రాష్ట్రానికి విరివిగా నిధులు వస్తాయనే విషయాన్ని గౌరవ సభ్యులు సభలో ప్రస్తావించారు. కరెక్టే. కేంద్రంతో సత్సంబంధాలు పెట్టుకుంటే రాష్ట్రానికి విరివిగా నిధులు వస్తాయనేది వాస్తవమే అయినప్పటికీ ఒక విషయాన్ని ఇక్కడ సభ్యులు గుర్తించాల్సిన అవసరముంది. భారత ప్రధానమంత్రి, శ్రీ నరేంద్రమోదీ గారు గతంలో గుజరాత్ రాష్ట్ర ముఖ్యమంత్రిగా బాధ్యతలు నిర్వహించిన విషయాన్ని మనం మరచిపోకూడదు. మనది ఫెడరల్ వ్యవస్థ. ఎవరి అధికారాలు వారికి, ఎవరి బాధ్యతలు వారికి ఉంటాయి. నాకు తెలిసి ఈ ఫెడరల్ వ్యవస్థలో, ఈ దేశంలో 90% పని విధానాన్ని రాష్ట్రప్రభుత్వాలే సమకూరుస్తాయనే విషయాన్ని మనం విస్మరించకూడదు.

రెండవ విషయమేమిటంటే, ఎక్కడి నుండి కేంద్ర ప్రభుత్వానికి వనరులు వస్తాయి? ఆకాశం నుంచి ఊడిపడవు కదా? ఇవాళ ఇన్‌కం ట్యాక్స్ విషయాన్ని తీసుకోండి. ఇన్‌కం ట్యాక్స్, సెంట్రల్ ఎక్సైజ్ ట్యాక్స్‌లను మనం కేంద్ర ప్రభుత్వానికి చెల్లించడం లేదా? అదే విధంగా కార్పొరేట్ ట్యాక్స్, సర్వీస్ ట్యాక్స్ వంటి తదితర ఐదు రకాలైన పన్నులను మన తెలంగాణ రాష్ట్రప్రజానీకం కేంద్ర ప్రభుత్వానికి చెల్లిస్తున్నారనే వాస్తవాన్ని మనం మరచిపోకూడదు. ఆ విధంగా మనం కేంద్రానికి చెల్లించిన మొత్తాలే కేంద్ర ప్రభుత్వం వద్ద నిధుల రూపంలో ఉంటాయి. వాటినే కేంద్ర ప్రభుత్వం రాష్ట్రప్రభుత్వాలకు వివిధ పద్ధతుల్లో విడుదల చేస్తుంది. అవి గ్రాంట్ రూపంలో కావచ్చు, 13th Finance Commission ద్వారా వచ్చే గ్రాంట్ కావచ్చు, ప్రధానమంత్రి రిలీఫ్ ఫండ్ రూపంలో కావచ్చు, "రూసా" లాంటి విద్యా విధానం రూపంలో కావచ్చు, ఈ విధంగా అనేక రకాలుగా కేంద్రం రాష్ట్రాలకు నిధులను విడుదల చేస్తుంటుంది. గతంలో కేంద్ర ప్రభుత్వం వివిధ రూపాల్లో ప్రభుత్వ పథకాలను ప్రవేశపెట్టేది. గతంలో నేరుగా రాష్ట్రాలకు నిధులను ఇచ్చేటటువంటి పద్ధతి ఉండేది. కానీ, ప్రస్తుతం కేంద్ర ప్రభుత్వం ఆ విధానాన్ని ఈ మధ్యే మార్పు చేసి అన్నింటిని రాష్ట్ర ప్రభుత్వాలకు నేరుగా ఇచ్చే విధానాన్ని అమలుచేస్తోంది. అందులోని ఒక స్కీమ్ క్రింద, రూ.11,775.00 కోట్లు కేంద్రం నుంచి రాష్ట్ర ప్రభుత్వానికి నిధులు సమకూరుతాయనే అంశాన్ని ప్రస్తుత బడ్జెట్‌లో పొందుపర్చుకున్నాం. ఇవాళ ఎస్సార్సీలో భాగంగా రాష్ట్రాలు విడిపోతున్న సందర్భంలో, విశ్వవిద్యాలయాలతో పాటుగా రాష్ట్రప్రభుత్వానికి కేంద్ర ప్రభుత్వం ఇవ్వాలనుకున్న గ్రాంట్‌తో పాటు అదనంగా మరో రూ. 5 వేల కోట్లను రాష్ట్రానికి Special Package and Additional Finance క్రింద మనకు నిధులు రాబోతున్నాయి. కేవలం ఐదు వేల కోట్ల రూపాయలు మాత్రమే మనకు స్పెషల్ ప్యాకేజ్ క్రింద అదనపు నిధులు రాబోతున్నాయి. కాబట్టే కేంద్ర ప్రభుత్వం పైన ఎక్కువ ఆశలు రాష్ట్రప్రభుత్వం పెట్టుకోలేదు. తెలంగాణ రాష్ట్రం కొత్తగా ఏర్పడిన రాష్ట్రం కాబట్టి, వెనుకబడిన ప్రాంతం కాబట్టి కచ్చితంగా మానవీయకోణంలో ప్రతి ఒక్కరూ ఆలోచిస్తారు కాబట్టి, ఐదు వేల కోట్ల రూపాయలు స్పెషల్ గ్రాంట్ రూపంలో వస్తుందనే ఉద్దేశంతో బడ్జెట్‌లో చూపించడం జరిగింది. అట్లాగే 13th Finance Commission నుంచి రూ.3,139.00 కోట్లు మన రాష్ట్రానికి అందాల్సి ఉంటుంది. త్వరలోనే మళ్లీ 14th Finance Commission ఏర్పడాలి కాబట్టి ప్రస్తుతం ఉన్న 13th Finance Commission ఛైర్మన్‌గారు మన రాష్ట్రాన్ని సందర్శించిన సందర్భంలో, గౌరవ ముఖ్యమంత్రి గారు వారితో సుమారు ఒక గంట సమయం తీసుకుని అన్ని విషయాలను చర్చించడంతోపాటు తెలంగాణ బతుకు చిత్రాన్ని వాళ్ల కళ్ల ముందు ఆవిష్కరించారు. వాళ్లు చలించి నిజంగా కొత్తగా ఏర్పడిన రాష్ట్రమైనప్పటికీ, అధికారం పూర్తిగా లేక పోయినప్పటికీ, ఇంకా మీకు పూర్తి సమాచారం రాకపోయినప్పటికీ కూడా మా హృదయాలను కదిలించే పద్ధతుల్లో, ఈ మొత్తం భారత దేశంలో ఎక్కడా కూడా ఇంత గొప్పగా ప్రజెంటేషన్ చేసిన సందర్భాలు లేవని వారి అభిప్రాయాన్ని చెబుతూ, ముఖ్యమంత్రి గారూ, కచ్చితంగా ఆ క్రెడిట్ మీకే దక్కుతుందని పదమూడవ ఆర్థిక సంఘం ఛైర్మన్ గారు చెప్పడం జరిగింది.

(ట్రెజరీ బెంచెస్ నుంచి చప్పట్లు)

మీరేదైతే ఆవేదనతో మీ రాష్ట్ర ప్రభుత్వ సమస్యలను ప్రజెంటేషన్ రూపంలో ఆవిష్కరించారో వాటి పరిష్కారానికి ఆర్థిక సంఘం మార్గాలను చూపుతుందనే విషయాన్ని ఛైర్మన్ గారు చెప్పడం జరిగింది. రాష్ట్ర ప్రభుత్వానికి కచ్చితంగా ఆర్థిక సంఘం అండగా నిలుస్తుందని చెప్పిన పదమూడవ ఆర్థిక సంఘం ఛైర్మన్ గారి మాటలను ఈ సందర్భంగా తమరి ద్వారా గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను. పదమూడవ ఆర్థిక సంఘం నుంచి రూ. 3,109.00 కోట్లు రాష్ట్రానికి వచ్చే గ్రాంట్ కాకుండా, త్వరలో ఏర్పడబోయే 14th Finance Commission నుంచి కూడా రాష్ట్రానికి అదనపు నిధులు రావడానికి అవకాశాలు మెండుగా ఉన్నాయనే విషయాన్ని కూడా నేను ఒక ఆశావాదిగా ఈ సందర్భంగా తమరి ద్వారా సభముందు ఉంచుతున్నాను.

అధ్యక్షా, CST Compensation గురించి మీకు తెలుసు. ఉమ్మడి రాష్ట్రానికి కేంద్ర ప్రభుత్వం రూ.12 వేల కోట్లను CST Compensation క్రింద ఇవ్వాల్సి ఉంది. కేంద్ర ప్రభుత్వం మనకు బాకీ పడింది. ఆ విధంగా నిష్పత్తి ప్రకారంగా, మన తెలంగాణ రాష్ట్రానికి సుమారు ఐదు వేల కోట్ల రూపాయల పైచిలుకు దక్కాల్సి ఉందనే విషయాన్ని తమరి ద్వారా సభకు తెలియజేస్తున్నాను. ఆ విధంగా మనకు రావల్సిన ఐదు వేల కోట్ల రూపాయల పైచిలుకు CST Compensation ను ఈ సంవత్సరంలో కేంద్ర ప్రభుత్వం మూడు విడతలుగా ఇస్తామని చెప్పడం జరిగింది కాబట్టి ప్రస్తుతం రూ.1,500.00 కోట్లను కేంద్రం నుంచి రాబట్టుకోవడం జరుగుతుందనే విషయాన్ని బడ్జెట్‌లో పొందుపర్చడం జరిగింది. రాష్ట్ర ప్రభుత్వాలకు చెట్లు నాటుకునే కార్యక్రమం క్రింద కేంద్ర ప్రభుత్వం ఇచ్చే నిధులను ఇప్పటి వరకూ మన ఉమ్మడి రాష్ట్ర ప్రభుత్వం ఉపయోగించుకున్న పాపాన పోలేదు కాబట్టి గౌరవ ముఖ్యమంత్రి గారు ఇప్పటికే "హరితహారం" అనే కార్యక్రమాన్ని ప్రారంభించడం జరిగింది. భారత ప్రధాన మంత్రి గారిని గౌరవ ముఖ్యమంత్రి గారు మొన్నీమధ్య కలిసిన సందర్భంగా సదరు కార్యక్రమం గురించి వారికి చెప్పడం జరిగింది. అందుకు వారు కూడా పాజిటివ్‌గా స్పందించడం జరిగింది. భారత ప్రధాన మంత్రి గారు ఆ కార్యక్రమానికి సంబంధించి ఇచ్చిన హామీకి అనుగుణంగానే మనం ఈ బడ్జెట్‌లో రూ. 300.00 కోట్లను కేటాయించుకోవడం జరిగింది.

అధ్యక్షా, ఇవాళ FRBM గురించి కొంత మంది సభ్యులు మాట్లాడారు. ఈ రాష్ట్రానికి సంబంధించిన జిఎస్‌డిపి ఎంత ఉందో అందులో నుంచి కేవలం మూడు శాతం మాత్రమే అప్పుగా తీసుకోవాల్సిన ఆస్కారం ఉందనేది వాస్తవం. దాన్ని ఎవరూ కాదనడం లేదు. కానీ, ఈ దేశంలోని అనేక రాష్ట్రాల్లో ఎప్పుడైనా అసాధారణ పరిస్థితులు ఏర్పడినప్పుడు కేంద్ర ప్రభుత్వ అనుమతితో కావచ్చు, రకరకాల సందర్భాల్లో ఆ విధానాన్ని మార్చుకున్న సందర్భాలు కూడా అనేకం ఉన్నాయనే విషయాన్ని సభ దృష్టికి తీసుకువస్తున్నాను. సమైఖ్య రాష్ట్రంలో మనం ఉన్నప్పుడు రాష్ట్రాన్ని పాలించిన ముఖ్యమంత్రులు కూడా కేంద్రానికి ఉత్తరాలు వ్రాసి నిధులను తెచ్చుకున్న సందర్భాలున్నాయి. అయినా మేం కూడా ఎక్కువగా అందులోకి వెళ్లలేదు. కేంద్ర ప్రభుత్వం పైన ఎక్కువ ఆశలను మేం పెట్టుకోలేదు. ఇవాళ FRBM చట్టం ప్రకారంగా మన రాష్ట్రానికి రూ.4 వేల కోట్ల పైచిలుకు ఆదాయం లభిస్తుందని నిర్ణయించుకుంటే, అందులో మూడు శాతం ప్రకారం, దాదాపుగా రూ.12 వేల కోట్ల రూపాయలవుతుంది. దానినే మేం నిర్దేశించుకుని బడ్జెట్‌లో చూపించడం జరిగింది. మనది నూతనంగా ఏర్పడిన రాష్ట్రం, అనేక సమస్యలతో పేరుకుపోయిన రాష్ట్రం కాబట్టి, అనేక ఆశలతో రాష్ట్ర ప్రజానీకం ఉంది కాబట్టే ఆ విషయాన్ని బడ్జెట్‌లో చూపించడం జరిగింది. ఆ సమస్యలేమిటంటే, నిరుద్యోగులకు ఉపాధి అవకాశాల పెంపు, కాంట్రాక్ట్ ఉద్యోగుల క్రమబద్ధీకరణ, పెన్షన్ పెంపు అన్నమాట. First impression is the best impression అనే రీతిలో మన తెలంగాణ సమాజాన్ని ఒక winning situation లోకి తీసుకెళ్లాలనే సదుద్దేశంతో, సంకల్పంతో మాత్రమే మేం కేవలం రూ.12,700.00 కోట్లు FRBM క్రింద బడ్జెట్‌లో చూపించడం జరిగింది. మొత్తం కంబైండ్ స్టేట్‌గా ఉన్నప్పుడు నిర్ణయించుకున్నది రూ. 27 వేల కోట్లు కాగా, మన తెలంగాణ రాష్ట్ర వాటా క్రింద చూపిస్తున్నది రూ.12,700.00 కోట్లు మాత్రమేననే విషయాన్ని సభ దృష్టికి తీసుకువస్తున్నాను.

అదే విధంగా ఇవాళ floating debt ను రూ.630.00 కోట్లుగా మేం నిర్ణయించడం జరిగింది. అట్లాగే Loans from Government of India, అది World Bank నుంచి కావచ్చు, జైకా కావచ్చు, ADB కావచ్చు. ఇప్పటికే మనకు జైకా సంస్థ రింగ్ రోడ్ నిర్మాణం నిమిత్తం నిధులను సమకూరుస్తోంది. కరీంనగర్ జిల్లాకు సంబంధించిన పాత రోడ్ నిర్మాణం నిమిత్తం కూడా మనకు నిధులు సమకూరిన విషయం అందరికీ తెలిసిందే. ఆ విధంగా మనకు కేవలం రూ.1,833.00 కోట్లు మాత్రమే లోన్ క్రింద రాష్ట్రానికి రావచ్చనే అంచనాతో మనం బడ్జెట్‌లో ప్రతిపాదించాం. అదే విధంగా నాబార్డ్ నుంచి దాదాపు రూ. 550.00 కోట్లు రాష్ట్రానికి లోన్స్ క్రింద రావడానికి

అవకాశాలు మెండుగా ఉన్నాయి. గౌరవ ప్రతిపక్షనాయకుడైన పెద్దలు, శ్రీ జానారెడ్డి గారికి అన్ని విషయాలు తెలుసు. రోడ్ల నిర్మాణం నిమిత్తం గానీ, ఇతరత్రా కార్యక్రమాలకు గానీ, ఇన్వెస్ట్‌మెంట్ కొరకు గానీ, డెడ్ ఇన్వెస్ట్‌మెంట్ కొరకు గాకుండా క్రియేటివ్ ఇన్వెస్ట్‌మెంట్ కొరకు వచ్చేటటువంటి నిధులు కొన్ని ఉన్నాయి. ఆ విధంగా వచ్చే నిధులను కేవలం రూ.550.00 కోట్లుగా బడ్జెట్‌లో మనం చూపించుకున్నాం. ప్రావిడెంట్ ఫండ్ క్రింద మనకు రాబడి వస్తుంది. ఉద్యోగులకు ఇచ్చే ప్రావిడెంట్ ఫండ్, ఇన్సూరెన్స్ ఫండ్, రిజర్వ్ ఫండ్ లాంటివి అనేకం వస్తాయి. ఆ విధమైన ఫండ్స్ మనకు సమకూరుతుంటాయి. మళ్లీ తిరిగి చెల్లించే ప్రక్రియ కొనసాగుతుంటుంది. ఆ విధంగా మేం అసెస్ చేసుకున్నది కేవలం రూ.2,220.61 కోట్లు మాత్రమే. ఇవన్నీ ప్రాక్టికల్‌గా ఉన్నాయి. అంతేకాకుండా లోన్స్ అండ్ అడ్వాన్స్‌స్ క్రింద ప్రభుత్వ పరంగా అప్పుడప్పుడు ఉద్యోగులకు లోన్స్ ఇస్తుంటాం. మళ్లీ ఉద్యోగులు తిరిగి చెల్లిస్తుంటారు. ఆ విధంగా మనం బడ్జెట్‌లో కేటాయించుకున్నది కేవలం రూ.74.56 కోట్లు మాత్రమే. మొత్తం కలిస్తే ఈ రాష్ట్ర ఆదాయం ఒక లక్షా ఆరు వందల నలభై మూడు కోట్లు. అందులో అప్పు కేవలం రూ. 18,000 కోట్లు . వివిధ రకాల అప్పులు ఇంతకు ముందు మనం చెప్పుకున్నట్టుగా ఉన్నాయి. ఎక్కడ అశాస్త్రీయత ఉంది? ఎక్కడ అనుమానంగా ఉంది? ఎక్కడ ఊహా ప్రపంచముంది? ఆ విధంగా మాట్లాడడానికి మీకు ఎట్లా నోరు వచ్చింద నే విషయాన్ని నేను అడుగుతున్నాను. నిజంగానే ప్రభుత్వం గొప్ప ప్రయత్నం చేసిందని అభినందించాల్సింది పోయి ఈ విధంగా మాట్లాడినటువంటి దాన్ని ఒకసారి ఆలోచన చేసుకోవాల్సిందిగా నేను సభాముఖంగా గౌరవ సభ్యులకు విజ్ఞప్తి చేస్తున్నాను.

అధ్యక్షా, నాన్ ప్లాన్ క్రింద రూ. 51,989.49 కోట్లు. ప్లాన్ బడ్జెట్ రూ.45,648.47 కోట్లు. రెండూ కలిసి రూ. 1 లక్షా 637.96 కోట్లు. ఇన్‌కంలో నుంచి ఎక్స్‌పెండీచర్‌ను తీసివేస్తే ఇవాళ మాకు మిగులు బడ్జెట్ క్రింద రూ. 5.52 కోట్లుగా ఉంది. దాన్నే బడ్జెట్‌లో చూపించడం జరిగింది. నిన్న భట్టి విక్రమార్క గారు ఒక ప్రశ్నను సభలో లేవనెత్తారు. సీనియర్ సభ్యుడుగా ఉన్నటువంటి వారికి ఈ విధమైన అనుమానం ఎందుకు వచ్చిందని మాకు ఆశ్చర్యం కల్గింది. రూ.301.00 కోట్లు మాత్రమే మీకు ఖర్చు పెట్టే రెవెన్యూ ఉందనే విధంగా వారు నిన్న సభలో మాట్లాడారు. కానీ ఆ విధంగా మేం ఇవ్వలేదు. కావాలంటే ఒకసారి మీరు బడ్జెట్ లెక్కలను చూసుకోండి. రెవెన్యూ సర్‌ప్లస్ క్రింద బడ్జెట్‌లో చూపించారు. అది తప్పు. ఇప్పుడు మాట్లాడే మాటలు రికార్డులలో ఉంటాయి కాబట్టి అవసరమని భావిస్తే ఒకసారి చూసుకోండి. రూ.80,093.00 కోట్లుగా బడ్జెట్‌లో తెలంగాణ రాష్ట్ర రెవెన్యూగా మేం చూపించాం. అందులో రెవెన్యూ వ్యయం క్రింద రూ. 79,789.00 కోట్లు గా చూపించడం జరిగింది. ఈ విధంగా రెవెన్యూ ఆదాయంలో నుంచి రెవెన్యూ ఎక్స్‌పెండీచర్‌ను తీసివేస్తే వచ్చిన మొత్తం ఏదైతే రూ.301.00 కోట్లు ఏదైతే ఉందో, ఆ మొత్తాన్ని మేం రెవెన్యూ సర్‌ప్లస్‌గా బడ్జెట్‌లో చూపించడం జరిగింది. ఆ విషయాన్ని, వాస్తవాన్ని గుర్తించకుండా ఇంతే ఖర్చుచేస్తారా, మూడు నెలల సమయం మాత్రమే ఉంది, అంత మొత్తం ఖర్చుచేస్తారనే విధంగా ఏదేదో మాట్లాడారు. వాస్తవానికి మీ ప్రాక్టిస్ వేరు, మా ప్రాక్టిస్ వేరు.

12.45 మ.

అధ్యక్షా, ఇవాళ మా ముఖ్యమంత్రి గారు .. సారీ, మన ముఖ్యమంత్రి గారు. ముందు అలా ఎందుకంటున్నానంటే, శాసన సభ సమావేశాలు జరగకముందు మీరు (విపక్షాలు) క్షేత్రంలో మాట్లాడిన మాటలు విన్న తరువాత, అన్నింటికంటే బాధనిపించిన మాట ఒకటుంది. మా ప్రభుత్వం అధికారంలోకి వచ్చి, నాలుగైదు నెలలు కూడా కావడం లేదు. మీరు ఈ ప్రభుత్వానికి చేయూత నివ్వాల్సిందిపోయి, విమర్శలు చేస్తున్నారు. నేను అందర్నీ అనడం లేదు. కొద్ది మందిని అంటున్నాను. ఈ ప్రభుత్వానికి పాలించే హక్కు లేదని, రాజీనామా చేయాలని కొందరు అంటున్నారు. అందుకే, నాకు అప్పుడప్పుడూ అనిపిస్తుంటుంది. నేను మన ముఖ్యమంత్రి అని ఎందుకు అనలేకపోతున్నానంటే, అలాంటి వాళ్లు కూడా కొందరు ఇక్కడున్నారు కాబట్టి. అయితే, మేము మన ముఖ్యమంత్రి అని కూడా అంటాం. ఎప్పుడు? మీరు కన్‌స్ట్రక్టివ్‌గా, కాంక్రీట్‌గా మీ సలహాలు, సూచనలు ఇచ్చినప్పుడు అంటాము. వాటిని తప్పకుండా పాటిస్తాము.

మా ప్రభుత్వ అజెండాలో మొట్టమొదటి ప్రయారిటీ సంక్షేమం అని వ్రాసుకున్నాం. దానికన్నా ముందు మీకు ఒక విషయం చెప్పాలి. మీరు ప్రక్క రాష్ట్రాల బడ్జెట్లను కూడా చూడండి. ప్లాన్ బడ్జెట్, నాన్ ప్లాన్ బడ్జెట్ క్రింద ఎంతెంత కేటాయించారనేది తెలుస్తుంది. జనానికి వీటి గురించి తెలియకపోవచ్చు, మీకైతే తెలుస్తుంది కదా? నాన్ ప్లాన్ అంటే తిరిగి రానిది. డెడ్ ఇన్వెస్ట్‌మెంట్. ప్లాన్ బడ్జెట్ అంటే తప్పకుండా అసెట్స్ క్రియేట్ చేసేది. ఇవాళ సామాన్య ప్రజానీకానికి సంబంధించి ఇంట్లో పిల్లలకి పెళ్లి చేస్తే డెడ్ ఇన్వెస్ట్‌మెంట్. అదే భూమి కొంటే అసెట్ క్రియేట్ అవుతుంది. అట్లా, ఈ రాష్ట్రంలో ప్లాన్, నాన్ ప్లాన్ బడ్జెట్లో పెద్ద తేడా లేదు. ఒక్క మాటలో చెప్పాలంటే, ప్రతి సంవత్సరం నిబంధనలకు లోబడి ఏ రాష్ట్రం నుండైనా అప్పు తెచ్చుకోవచ్చు. ఎలాంటి అప్పూ తెచ్చుకోకుండా అభివృద్ధి చెందడానికి ఆస్కారం లేదు. అవి

ప్రైవేటు కంపెనీలైనా, ప్రభుత్వాలైనా. ఆ విధంగా తెచ్చుకునే అప్పులకు ఉండే లిమిట్ కూడా ఇక్కడ నేను చెప్పదల్చుకున్నాను.

ఇవాళ అప్పులకు సంబంధించి రాష్ట్రానికున్న ఎలిజిబిలిటీ 27 శాతం. ఎఫ్ఆర్బిఎం చట్టంలో 27 శాతంగా ఉంటుంది. కానీ, రూ.67,000 కోట్లు మన వాటా క్రింద వారసత్వంగా వచ్చినా, అది మన జిఎస్డిపిలో 19 శాతం మాత్రమే ఉంది. ఇంకా 27 శాతం మించిపోలేదు. ఎఫ్ఆర్బిఎం ప్రకారం మన రాష్ట్రానికి ఇంకా అప్పులు తెచ్చుకునే అర్హత ఉంది. అదే 27 శాతానికి పోతే, వేల కోట్ల రూపాయలు అప్పు తెచ్చుకునే అవకాశం ఇంకా మనకు ఉంటుంది. ఆ విషయాన్ని గౌరవ సభ్యులు గుర్తు పెట్టుకోవాలని మనవి చేస్తున్నాను.

శ్రీ కె. జానారెడ్డి(నాగార్జున సాగర్): అధ్యక్షా, కేవలం మాకున్నా తెలియడానికి, లేక మీరన్నా సరిచేసుకోవడానికి ఈ విషయం చెబుతున్నాను. మంత్రి గారు చెప్పినట్టు అది 27 శాతం కాదు. 28 శాతం. ఆ విషయం వాస్తవమా, కాదా అన్నది మీ అధికారులను అడిగి సరిచేసుకోండి. 28 శాతంలో 25 శాతం అప్పు తెచ్చుకోవడం, 3 శాతం గ్యారంటీ క్రింద ఉంటుంది. ఇది మొత్తం కలుపుకుని 28 శాతం. అంతేతప్ప, 27 శాతం కాదు. మీరు చెప్పింది సరైందా, లేక నేను చెప్పింది సరైందా అన్నది అధికారుల నుండి వివరాలు తీసుకుని చెప్పండి. మేం కూడా అర్థం చేసుకుంటాం. లేదా, మీరన్నా సరిచేసుకోండి.

శ్రీ ఈటల రాజేందర్: సరేనండీ. అధ్యక్షా, ఎఫ్ఆర్బిఎం చట్టం ప్రకారం, మన రాష్ట్రానికి అప్పులు తెచ్చుకునేందుకు 28 శాతం వరకు అర్హత ఉందనుకుందాము. మా అధికారులిచ్చిన సమాచారం తప్పనుకుందాము. మీరన్నట్టుగానే, 28 శాతం అర్హత ఉన్నా కూడా, పాత అప్పులన్నీ కలుపుకున్నా నేటికీ మనం 20 శాతానికి మించి పోలేదు. 2013-2014 లో మీరన్నట్లు 28.2 శాతం మాత్రమే ఉంది. ఇవాళ 2014-2015 కు వస్తే..

శ్రీ కె. జానారెడ్డి: 28 శాతానికి మించి ఉండదండీ. మీరు దాన్ని సరిచేసి మాకు చెబితే, పరస్పర అవగాహన ఉంటుంది. కానీ, అథారిటేటీవ్‌గా చెపుతుంటే మాత్రం..

శ్రీ ఈటల రాజేందర్: ఎస్.. నేను చెప్పిందే కరెక్టు. 2014-2015 సంవత్సరానికి గాను, మనకున్న ఎలిజిబిలిటీ 27.6 శాతం మాత్రమే. ఇప్పటికీ మనకున్న అప్పుల ప్రకారంగా మనం తీసుకున్న శాతం ఎఫ్ఆర్బిఎం చట్ట ప్రకారం, 20 శాతం లోపు మాత్రమేనని చెప్పదలుచుకున్నాను. ఇంకా మనకు స్కోపుంటుంది. స్కోపు ఉన్నప్పటికీ కూడా ఒకే సంవత్సరంలో ఎక్కువ లోన్లు తీసుకునే ఆస్కారముండదు. ఎఫ్ఆర్బిఎం నార్మ్స్ ప్రకారంగా, ఈ సంవత్సరానికున్నటువంటిది 3 శాతం మాత్రమే కాబట్టి, మేం దాన్ని దృష్టిలో పెట్టుకుని కేటాయింపులు చేస్తున్నాము.

శ్రీ మల్లు భట్టి విక్రమార్క (మధిర): క్రాప్ లోన్స్‌ని కూడా యాడ్ చేస్తున్నారా?

శ్రీ ఈటల రాజేందర్: భట్టి విక్రమార్క గారూ.. అసలు ఒక్కమాట. గతంలో కొందరు - తెలంగాణాలో ఉన్నటువంటి వాళ్లకి, తెలంగాణా రాజకీయ వ్యవస్థని పరిపాలించుకునే నైపుణ్యం ఉందా! అని మాట్లాడే వాళ్లు. ఆ నైపుణ్యం మీకు ఎక్కడి నుండి వస్తుంది, తెలివెక్కడిది అని కూడా అన్నారు. అలాంటిది, ఈరోజున తెలంగాణాలో ఇలాంటి బడ్జెట్‌ని ప్రవేశపెడుతున్నప్పుడు, మీరు కాస్త హుందాగా వినండి, మాకు సహకరించండి, ఏమైనా సూచనలుంటే చేయండి. అట్లా ఓపిక పట్టండి మీరు. మిమ్మల్ని, మీ పరిపాలనను పదేళ్లు నేను చూశాను కదా? అలాంటిది నేను ఇప్పుడు ఊరకుంటానా? ఖచ్చితంగా అన్ని విషయాల్ని ఆవిష్కరించేంత వరకు, మీ సహకారం పొందేంత వరకు నా సమాధానం ఉంటుంది, క్లారిఫికేషన్ ఉంటుంది. దయచేసి, నేను చెప్పేవన్నీ రాసుకోండి. రాసుకుని నాకు ఏదైనా సూచనలు, సలహాలు చెప్పే ప్రయత్నం చేయండి.

ఇవాళ, మన తెలంగాణా రాష్ట్ర ప్రభుత్వం మొదటి ప్రాధాన్యత సంక్షేమం. దాంట్లో ఇప్పటి వరకు ఉన్న రేషియోని పరిశీలిస్తే, ఎకనామిక్ సర్వీసెస్‌కి అంటే అస్సెట్స్ క్రియేషన్‌కి 40.16 శాతం. సోషల్ సర్వీసెస్‌కి 34.34 శాతం. అంటే ఈ పెన్షన్లు, ఇలాంటివన్నీ వీటి కిందకి వస్తాయి. జనరల్ సర్వీసెస్ అంటే శాలరీస్ మొదలైనవి వస్తాయి. అవి 25.5 శాతం. అంటే మొత్తం కలిపితే వంద శాతం. అంటే, రాష్ట్రం పరిపుష్టిగా ఉండటానికి గానీ, రాష్ట్రం యొక్క పని విధానం మెరుగుపరచుకోవడానికి గానీ, రాష్ట్రం అభివృద్ధి దిశలో ప్రయాణించడానికి గానీ, ఎకనామిక్ సర్వీసెస్ క్రింద 41.16 శాతం కేటాయింపులు ఈ బడ్జెట్‌లో ఉన్నాయనే విషయాన్ని సభ్యులు గుర్తెరగాలని నేను చెప్పదల్చుకున్నాను. అందులో కూడా మా ప్రభుత్వం సంక్షేమాన్ని మొట్టమొదటి ప్రాధాన్యతగా ఎన్నుకున్నది. గతంలో తెల్లరేషన్ కార్డులు ఇచ్చింది. ఆ కార్డు అన్నింటికీ సర్వరోగ నివారిణిలాగా ఉండేది. కానీ, మా ప్రభుత్వం ఇవాళ దేనికి దానికే కేటాయింపులు చేస్తోంది. మరింత మోడ్రనైజేషన్ చేయాలి కాబట్టి, గతంలో మాదిరిగా

మూసపోత పద్ధతిలో ఉండకూడదనని, మెకానికల్‌గా ఉండొద్దని, మా ముఖ్యమంత్రి గారి భాషలో రీఇన్వెంటెడ్, రీఓరియెంటెడ్ అని ఏదైతే పదాలు వాడారో, ఆ రీఓరియెంటేషన్‌లో భాగంగానే మా సంక్షేమ పథకాలని కూడా రీఓరియెంటెడ్‌గా చేసుకోవడం జరిగింది.

ఇదే అంశం మీద చర్చ జరిగినప్పుడు, నేను కూడా ఏడెనిమిదిసార్లు ఆ సమావేశాలకు వెళ్లాను. అధికారులంతా ఇది సాధ్యం కాదు, అది సాధ్యం కాదు, ఇది ఇట్లా అవుతుంది, అది అట్లా అవుతుందని అన్నారు. అప్పుడు మా ముఖ్యమంత్రి గారేమన్నారంటే – అవసరమైతే ప్రజా సంక్షేమం కోసం, పేద ప్రజల కోసం వందసార్లయినా సమావేశాలు పెట్టుకుందాం, వందసార్లయినా చట్టాల్ని సవరించుకుందాం. కానీ, ప్రభుత్వం పేదల సంక్షేమాన్ని విస్మరించదు, దానికి అనుగుణంగా మీరు ప్రణాళికలు రూపొందించుకుని రమ్మని ముఖ్యమంత్రి గారే స్వయంగా అధికారులకు చెప్పిన సందర్భంలో నేనున్నాను. గత ప్రభుత్వం తెల్లరేషన్ కార్డుల మీద రూ.948 కోట్లు గతంలో ఖర్చుపెట్టింది. కానీ, ఇవాళ అదే కార్డులు 80 లక్షలున్నాయి. గతంలో ఒక వ్యక్తికి 4 కిలోల బియ్యమిచ్చే వారు, రేపు మేం 6 కిలోల బియ్యమివ్వబోతున్నావము. అది కూడా ఒక్క రూపయికే ఇవ్వబోతున్నాము. కార్డ్స్ విషయంలో ఇప్పటికే, సమగ్రమైన చర్చ జరిగింది. క్లారిఫై చేశాము. గతంలో వచ్చిన విధానాలుంటే, మార్చుకునే ప్రయత్నం చేస్తాము. కానీ, తెలంగాణా గడ్డ మీదున్న ప్రతి పేద బిడ్డకు కూడా ఈ తెల్లరేషన్ కార్డు ఇచ్చేంతవరకు ఈ ప్రభుత్వం ఊరుకోదని మనవి చేస్తున్నాను.

ఇవాళ 22, 23 వ తారీకు నాటికి మన శాసన సభ సమావేశాలు ముగుస్తాయి. సమావేశాలు ముగిసిన వెంటనే, మన గౌరవ శాసన సభ్యులు, మంత్రులందరూ కూడా బడ్జెట్లో ఏ పథకాలైతే మనం నిర్దేశించుకున్నామో, ఏ పథకాలైతే రూపొందించుకున్నామో, ఏ డబ్బులైతే కేటాయించుకున్నామో, వాటి అమలు కోసం 14 సంవత్సరాలుగా ఏ ఉద్యమాన్ని కమిట్‌మెంట్‌తో, కన్విక్షన్‌తో నడిపామో, అదే కమిట్‌మెంట్‌తో, కన్విక్షన్‌తో, ఉద్యమ స్ఫూర్తితో, అభివృద్ధి ఫలాలు ప్రజానీకానికి కూడా అందించాలనే లక్ష్యంతో మేమంతా రేపు గ్రామాలకు తరలివెళతామని మనవి చేస్తున్నాను.

రెండవదేమంటే, పెన్షనులు. గత ప్రభుత్వం ఇచ్చింది రూ.1000 కోట్ల పైచిలుకు మాత్రమే. దాంట్లో ముసలివాళ్లకు, భర్తలను కోల్పోయిన వాళ్లకి, వికలాంగులకు రూ.200 చొప్పున, రూ.500 చొప్పున ఇచ్చుకున్న సాంప్రదాయం ఉంది. తెలంగాణా ఉద్యమంలో పోరాడుతూ, గ్రామాలకు వెళ్లినప్పుడు, అక్కడి ముసలివాళ్లు ఎందుకు కొట్లాడుతున్నావ్ బిడ్డా అని ప్రశ్నిస్తే, అమ్మా.. తెలంగాణా రాష్ట్రం వస్తే మన బ్రతుకులు బాగుపడతాయని వాళ్లకి చెప్పేవాళ్లం. అమ్మా.. మన ఉద్యోగాలు మనకు వస్తాయని చెప్పేవాళ్లం. మన నీళ్లు మనకు వస్తాయని, మన నిధులు మనకు ఖర్చుపెట్టబడతాయని చెప్పేవాళ్లం. ఆ క్రమంలో నిధులు ఖర్చుపెట్టుకోవడం ఇవాళ అమలైపోతోంది. కానీ, అన్నింటికంటే ముఖ్యంగా కన్న కొడుకులు, బిడ్డలు ఉన్నప్పటికీ కూడా కన్నబిడ్డలకే అన్నం పెట్టలేని కుటుంబాలు కొన్ని ఉన్నాయి. అలాంటి పరిస్థితుల్లో కని పెంచిన అవ్వానాన్నలకు ఏం బువ్వపెట్టే పరిస్థితులున్నాయి అని ఆలోచించి, అలాంటి తల్లిదండ్రులు కన్న బిడ్డలకు అన్నం పెట్టలేని పరిస్థితులో ఉన్న వాళ్లకు, బిడ్డల చేతిలో బాధపడుతున్న ముసలివాళ్లను ప్రభుత్వం ఆదుకోవాలనే ఉద్దేశంతో ఇవాళ ఆసరా పథకం క్రింద రూ.1000 పెన్షన్ ఇవ్వబోతున్నాం.

తెలంగాణా భాషలో ఆసరా అంటే చేయూత. ఇవాల్టి పిల్లలకు అది తెలియకపోవచ్చు. ఆసియ్యి బిడ్డ అనేవాళ్లు. ఇవాళ ఈ ప్రభుత్వం ఆస ఇస్తుంది. ఏ తెలంగాణా తల్లులైతే, ఈ ప్రభుత్వానికి దీవెనలు ఇచ్చారో, అలాంటివారి రుణం తీర్చుకోవడానికి ఈ ప్రభుత్వం ఉందని చెప్పుకోవడానికి రూ.1000 పెన్షన్లు అందించే కార్యక్రమంపై కూడా చర్చ పెట్టుకున్నాం. ఒకవేళ ఎక్కడైనా పెన్షన్లు రాకపోతే, ఆన్ రికార్డు ఇక్కడ కమిట్ అవుతున్నాం కాబట్టి, ఎక్కడా కూడా, ఎవ్వరికీ ఇబ్బంది లేకుండా, అర్బన్‌లో గానీ, రూరల్ గానీ పేదవాళ్లకు పెన్షన్లు ఇచ్చేదాకా, ఈ ప్రభుత్వం ఊరుకోదని మనవి చేస్తున్నాను.

అధ్యక్షా, అట్లాగే హ్యాండికాప్డ్ వాళ్లకు రూ.500 పెన్షన్ల స్థానంలో, రూ.1500 ఇవ్వబోతున్నాము. దీనికి అవసరమైతే, సరిపోను క్యాంపులు కూడా పెట్టబోతున్నాము. ఒక కుటుంబంలో ఒక్కరున్నా, ఇద్దరున్నా, ముగ్గురున్నా కూడా హ్యాండీకాప్డ్ పెన్షన్ల విషయంలో నిబంధన విధించబడదు. ఇక్కడ కొత్త నిబంధనలేమీ లేవనే విషయాన్ని మీకు గుర్తు చేస్తున్నాను. ఇవాళ చేనేత, గీత కార్మికుల పెన్షన్లు గానీ, ఎయిడ్స్ బాధితుల పెన్షన్లు గానీ, రకరకాల పెన్షన్లు ఏవైతే ఉన్నాయో, వాటికి సంబంధించి తెలంగాణాలోని 10 జిల్లాలకు వెరసి గత ప్రభుత్వం రూ.1000 నుండి రూ.1100 కోట్ల వరకు మాత్రమే ఖర్చుపెట్టింది. కానీ, ఈనాడు దేశంలో ఏ రాష్ట్రం కూడా పెన్షన్ల కోసం ఇంత మొత్తంలో డబ్బులు ఖర్చుపెట్టిన రాష్ట్రమే లేదు. అలాంటిది రూ.4000 కోట్లు కేటాయించిన ఘనత ఈ తెలంగాణా రాష్ట్ర ప్రభుత్వానికే దక్కిందని మనవి చేస్తున్నాను.

అధ్యక్షా, డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్‌గారు 1953 లో ల్యాండ్ రైట్స్ మూమెంట్ జరిగినప్పుడు, హైదరాబాదుకు వచ్చారు. ఇక్కడకొచ్చి గొప్ప ఉపన్యాసం ఇచ్చి వెళ్లారు. భూమి అనేది ఇవాళ దేశంలో సోషల్ స్టేటస్‌కి సింబల్‌గా ఉంది. గాంధీ గారు అన్నట్టు, అభివృద్ధి అనేది జరిగితే, అది పేదవాళ్ల నుండే మొదలు కావాలని చెప్పిన స్ఫూర్తికి ఆకర్షితుడై, అణగారిన వర్గాల వారి ఆత్మస్థైర్యం, గౌరవం, సామాజిక స్థితిగతులు మెరుగుపడాలంటే, వారికి భూములివ్వాలని 1953 లో ల్యాండ్ రైట్స్ ఉద్యమంలో వారు చెప్పారు.

మన ముఖ్యమంత్రి గారు ఆ బుక్కు చదువుతూ, ఏనాటికైనా గ్రామ స్వరాజ్యం సాధించాలని, దేశంలో ఎక్కువ శాతం గ్రామీణ ప్రాంతాలున్నాయని, ఏనాటికైనా గ్రామీణ ప్రాంత ఆర్థిక వ్యవస్థ బాగుపడకుండా, ఈ దేశం గానీ, రాష్ట్రం గానీ బాగుపడదని, ఆ గ్రామీణ ప్రాంతాల్లోని పేదలు వ్యవసాయం మీదనే ఆధారపడి ఉంటారని భావించి, ఇవాళ ఆ పేదవాళ్లకి 3 ఎకరాల భూమిని కొనిచ్చే స్కీమును ప్రతిపాదించాము. దాని విషయంలో కూడా, ఇవాళ మీరు రూ.1000 కోట్లు మాత్రమే కేటాయించారు. ఆ మొత్తం ఏం సరిపోతుందని ప్రశ్నిస్తున్నారు. ఇది యాభై సంవత్సరాలకిస్తారా, వంద సంవత్సరాలకిస్తారా అంటూ వ్యంగ్యాస్త్రాలు కూడా సంధిస్తున్నారు.

నేను మిమ్మల్ని ఒక్కటే అడుగుతున్నాను. మీరు ఆనాడు రాజభరణాలు రద్దు చేశారు. దాంతోపాటు అనేక కార్యక్రమాలు చేశారు. భూ యాజమాన్య చట్టాలు అనేకం చేశారు. ఇందిరాగాంధీ గారున్నప్పుడు రాజభరణాల రద్దు, బ్యాంకుల జాతీయీకరణ, ల్యాండ్ సీలింగ్ యాక్టు ఇలా చట్టాలు అనేకం చేశారు. ఈ రోజు రాష్ట్రం ఏర్పడే నాటికి ఎస్‌సి, ఎస్‌టిల సంక్షేమం కోసం కేవలం రూ.91 కోట్లు మాత్రమే ఖర్చు పెట్టిన విషయాన్ని మరచిపోకండి.

1.00 మ.

ఈ రాష్ట్రాన్ని, దేశాన్ని 40 సంవత్సరాలు పాలించింది కాంగ్రెస్ పార్టీ అయితే, 17 సంవత్సరాలు తెలుగుదేశం పార్టీ పాలించింది. కానీ ఆ ప్రభుత్వాలు కేటాయించిన నిధులు కేవలం రూ.91 కోట్లు. మా ప్రభుత్వం మాత్రం తొండలు గుడ్లు పెట్టే భూములనివ్వొద్దు, భూములిచ్చేందుకే భూములివ్వొద్దు, ఇచ్చిన భూములన్నీ కచ్చితంగా పంటలు పండించుకునే ఆస్కారముండాలి అని భావించింది. ఒక కుటుంబం తన కాళ్ల మీద తను బతకాలంటే కని పెంచిన అమ్మ, నాన్నలకు, కన్న పిల్లలకు అన్నం పెట్టడానికి, మళ్లీ అప్పులపాలు కాకుండా ఉండాలంటే మూడెకరాల సాగు భూమినివ్వాలని నిర్ణయించడం జరిగింది. ఇంత పెద్దఎత్తున ప్రభుత్వ భూములు అందుబాటులో లేవు కాబట్టి అందుబాటులో ఉన్న ప్రైవేటు భూములను కొనుగోలు చేసి ఇవ్వాలనుకున్నాం. ఆగస్టు 15వ తేదీన గౌరవ ముఖ్యమంత్రి గారు హైదరాబాదులో ఆ పథకాన్ని ప్రారంభించడం జరిగింది. జిల్లాలలో కూడా మంత్రులు ప్రారంభించడం జరిగింది. ఈ ప్రక్రియ కేవలం ఒక రోజుతో ఆగిపోయేది కాదు. ఈ ప్రక్రియ 365 రోజులు టి.ఆర్.ఎస్ ప్రభుత్వం కొనసాగినంతవరకు ఈ పథకం అమలవుతుంది. ఈ పథకానికి ఈ బడ్జెట్‌లో కేవలం రూ.1000 కోట్లు కేటాయించడానికి కారణం ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో కేవలం నాలుగు మాసాలే మిగిలి ఉన్నది. ప్రతిపక్షాలు దీనిని హర్షిస్తారని మేం భావించాం. ఒకవేళ ఎవరికైనా కేవలం ఒక్క ఎకరా భూమి మాత్రమే ఉంటే అటువంటి వారికి రెండెకరాల భూమినిస్తాం. అదే విధంగా రెండెకరాల భూమి ఉంటే ఒక ఎకరా భూమినిస్తాం. మూడెకరాల భూమినివ్వడమే కాకుండా వారు బోరు వేసుకోవడానికి, దానికి కరెంట్ కనెక్షన్‌కు అయ్యే ఖర్చు కూడా ప్రభుత్వమే భరిస్తుంది. అంతే కాకుండా ఇంకొక అడుగు ముందుకేసి అవసరమైతే ఆ రైతు వేసుకునే పంటకు పెట్టుబడిని కూడా ప్రభుత్వమే ఇచ్చే ఆలోచనలో ఉన్నదని గౌరవ ముఖ్యమంత్రి ప్రకటించిన విషయాన్ని మర్చిపోవద్దు.

గతంలో తాండాలను కూడా గ్రామ పంచాయతీలుగా మార్చాలని నేను 20 సార్లు సమావేశాలకు వెళ్లి ప్రయత్నం చేసినప్పటికీ చేయలేదు. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు కోసం గిరిజనుల పాత్ర, వారు చేసిన కృషి మాటల్లో వర్ణించరానిది. అందుకే మా గిరిజనుల రుణం తీర్చుకోవాలనే ఉద్దేశంతో లంబాడా తాండాలన్నింటిని గ్రామ పంచాయతీలుగా మారుస్తామని హామీనిచ్చాం. అదే విధంగా కల్యాణ లక్ష్మి పథకాన్ని కూడా అమలు చేస్తున్నాం. ఆడపిల్ల పుడితే తల్లిదండ్రులు గుండెల మీద కుంపటిగా భావిస్తున్నారు, ఆడపిల్ల పుడితే అమ్ముకునే దుస్థితి ఈ రాష్ట్రంలో దాపురించింది. మన సమాజంలో సగం జనాభా స్త్రీలదే. స్త్రీలను గౌరవించని వ్యవస్థ వ్యవస్థ కాదు అనే ఉద్దేశంతో కల్యాణ లక్ష్మి పథకం ద్వారా ఎస్.సి., ఎస్.టి. అమ్మాయిల పెళ్లి జరిగే సందర్భంలో రూ.51,000 ప్రభుత్వం ఇస్తున్నది. ఇదే పథకాన్ని మైనారిటీలకు కూడా షాదీ ముబారక్ పేరు మీద ఇస్తున్నది.

ఈ పథకాన్ని బి.సి. వర్గాలకు కూడా అమలుచేయడానికి మూడు, నాలుగు సార్లు గౌరవ ముఖ్యమంత్రి గారు సమావేశం ఏర్పాటుచేశారు. బి.సి.లకు సంబంధించి ఇప్పటివరకు పూర్తి సమాచారం రానందున మొత్తం సమాచారం వచ్చిన తరువాతనే

నిర్దేశించుకుందామని పెద్దలు లక్ష్మణ్ గారు అడిగినప్పుడు చెప్పారు. బి.సిలలో కూడా అనేక కులాలు చాలా అట్టడుగున ఉన్నాయి.

సమైక్య రాష్ట్రంలో ఉన్నప్పుడు గిరిజనుల రిజర్వేషన్ కేవలం 6 శాతమే. ఇప్పుడు తెలంగాణ రాష్ట్రంలో గిరిజనులకు 9 శాతం రిజర్వేషన్‌ను అమలు చేసుకుంటామని తెలియజేస్తున్నాను. అంతే కాకుండా రాష్ట్రంలోని తాండాలతోబాటుగా గిరిజన గూడేలు ఎక్కడైతే ఉన్నాయో వాటిని కూడా గ్రామ పంచాయతీలుగా మారుస్తామని తెలియజేస్తున్నాను.

సాగునీటి రంగానికి సంబంధించి బడ్జెట్‌లో కేటాయించిన నిధులు రూ.6,500 కోట్లు. కాకతీయులు, రెడ్డి రాజులు, నిజాం కాలంలో తవ్విన చెరువులు వెలకట్టలేనివి. కొన్ని లక్షల, కోట్ల రూపాయల విలువైన ఆ చెరువుల సంపదను మనకు వారసత్వంగా కట్టబెట్టారు. కానీ సమైక్య రాష్ట్రం పుణ్యమా అని వాటిని నిర్వీర్యం చేశారు. తెలంగాణ రాష్ట్రంలో ఒక గ్రామంలో చెరువుంటే ఆ గ్రామానికి కన్నతల్లి అంటారు. అందుకే గ్రామాలలోని చెరువులు రజకులకు బట్టలు ఉతకడానికి పనికొస్తాయి. గొడ్డుకు, గోదకు తాగునీటికి పనికొస్తాయి. కానీ ఇప్పుడు గ్రామాలలో మేకలు, గొర్రెలు పెంచుకునే వారికి తొట్లు కట్టిస్తున్నాం. చెరువుల మీద మత్స్యకారుల జీవనం కొనసాగేది కానీ కానీ ఇప్పుడు అది నాశనమైంది. చివరికి ఇవ్వాళ రైతుల ఆత్మహత్యల గురించి మనం మాట్లాడుకుంటున్నామో దానికి కారణం కూడా బోర్లు ఎండిపోవడం, మోటార్లు కాలిపోవడం, ఎండిపోతున్న పంటలు కాదా అని అడుగుతున్నాను.

నా నియోజకవర్గంలో తాళ్లకు కూడా బోర్లు వేసి నీరు పట్టుకునే పరిస్థితి వచ్చింది. అందుకే ఏ విధంగానైతే నూటికి డెబ్బై శాతం గ్రామ స్వరాజ్యమని అనుకున్నామో ఆ విధంగా చెరువుల మరమ్మత్తుల కోసం రూ.2000 కోట్లు బడ్జెట్‌లో కేటాయించడం జరిగింది. ఒకవైపు ఉన్న సంపదను పరిరక్షించుకుంటూ మరొకవైపు నిర్మాణంలో ఉన్న ప్రాజెక్టులను పూర్తి చేసుకోవడం, కొత్త ప్రాజెక్టులను నిర్ధేశించుకోవడం మా ప్రభుత్వ ధ్యేయం. 2004 నుంచి 2014 వరకు ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వంలో మహబూబ్‌నగర్ జిల్లాలోని ఎత్తిపోతల పథకాలు ఏమయ్యాయి? ఎత్తిపోతల ద్వారా సాగునీరు వచ్చిందా అని నేను అడుగుతున్నాను. కల్వకుర్తి, నెట్టెంపాడు, భీమా వంటి అనేక ప్రాజెక్టుల పరిస్థితి ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్నట్లుగా పరిస్థితి ఉన్నది. వీటి కోసం నిధులు ఖర్చు అయ్యాయి కానీ సాగునీరు మాత్రం అందించలేకపోయారు. అదే ఆర్.డి.ఎస్. కోసం మన గౌరవ ముఖ్యమంత్రి జోగులాంబ గుడి నుంచి గద్వాల్ వరకు పాదయాత్ర చేశారు. అందుకే ప్రతి అంశం మీద మా ప్రభుత్వానికి అవగాహన ఉన్నది. వారు అధికారంలో ఉన్నప్పుడు తెలంగాణ ఉద్యమం కొనసాగుతున్న సమయంలో మేం రాసుకున్న పాట ఏమిటంటే పల్లె పల్లెలో పల్లేరు మొలిచె అనే పాట పాలమూరు జిల్లా బిడ్డ రాసిందే. గోదారి, గోదారి పోరేటి గోదారి, చుట్టూ నీరు ఉన్నా చుక్కా నీరు దొరకని నా తెలంగాణ ఎడారి అని రాసుకున్నాం. ఇవ్వాళ అటువంటి పాటలకు ఆస్కారం లేదు. తలాపుకే ఉంటుంది మా కృష్ణా నదిపై నిర్మించిన నాగార్జునసాగర్. నల్లగొండ జిల్లాకు గుక్కెడు త్రాగునీటినివ్వండని ఆనాడు రాసుకున్నాం. కానీ ఇవ్వాళ మా గోదావరి ఉన్నది, మా పంట పొలాలకు నీరు వస్తుందని రాసుకుంటాం. ఈ పాటలు రాసింది మా రసమయి బాలకిషన్. నిన్నటివరకు నోరు ఎండిపోయిన పాటలు, బతుకెండిపోయిన పాటలు రాసుకున్నాం. పాలమూరు జిల్లా వలసల జిల్లా అని పాటలు రాసుకున్నాం. ఇంకా ఎన్నాళ్లీ దుఃఖం, ఎన్నాళ్లీ కన్నీళ్లు? ఇక నుంచి కచ్చితంగా ఇటువంటి పాటలు ఉండవు. వలసలకు వ్యతిరేకమైన పాటలుంటాయి. పంట పొలాలకు సాగునీరు వచ్చే పాటలుంటాయి. మా పాలమూరు జిల్లా కూలీలు వలస వెళ్లరు. నా గడ్డ అన్నం పెడుతుందనే పాటలుంటాయి.

(కాంగ్రెస్ పార్టీ సభ్యుల నుంచి అంతరాయం)

మీరు ఎంత ఆటంకం కలిగించినా నా ధోరణి మారదు. ఆనాడు వారు హంద్రీ-నీవాకు హారతి పట్టారు. మీరు అప్పుడప్పుడు ఆవేదన చెందుతుంటారు. మా నాయకురాలు సోనియాగాంధీ గారు తెలంగాణ రాష్ట్రాన్ని ఇచ్చినప్పటికి కూడా కాంగ్రెస్ పార్టీ తెలంగాణ రాష్ట్రంలో ఎందుకు అధికారంలోకి రాలేదని ఆవేదన చెందుతుంటారు. ఆ విషయం గురించి తరువాత చెబుతాను. ఆనాడు మీరు మంత్రులుగా ఉన్నప్పుడు మీ సాక్షిగా, మీ సంతకాలతో మా నీటిని తరలించుకుపోయే క్రమంలో మీకు తెలంగాణ రాష్ట్రం గుర్తుకు రాలేదా అరుణక్క గారూ! ఆనాడు మీ సమక్షంలోనే మా కళ్లలో మట్టిగొడుతున్నప్పుడు రక్షించలేకపోయామనే బాధ మీకు లేదా అని అడుగుతున్నాను. మీ ప్రభుత్వాన్ని ప్రజలు ఎందుకు విస్మరించారంటే అప్పుడు మీరు మాట్లాడకపోవడం. మీరు అధికారంలో ఉండి కూడా ఆనాడు తెలంగాణ రాష్ట్ర ప్రజల హక్కులను కాపాడలేకపోయారనే భావన ప్రజలలో ఉన్నది. ఆనాడు తెలంగాణ రాష్ట్ర సమితి గొంతు విప్పినా కూడా మీరు నోరు విప్పి మాట్లాడలేదు కాబట్టే తెలంగాణ నిర్లక్ష్యానికి గురైందని ప్రజలు భావించారు.

(అంతరాయం)

1.15 ప. మిస్టర్ స్పీకర్: క్లారిఫికేషన్‌లో మీరు చెప్పండి. మినిస్టరుగారు మీరు కంటిన్యూ చేయండి.

శ్రీ ఈటల రాజేందర్ : మేము ఎంతో ఆహ్వానించాము అధ్యక్షా,

శ్రీ కె. తారకరామారావు : ఒకమాట. అక్కడవున్న పెద్దలందరూ కూడా గౌరవనీయులు, మంత్రులుగా పనిచేశారు. వారికి తెలుసు. బడ్జెట్ చర్చపై గౌరవ ఆర్థిక మంత్రిగారు సమాధానం ఇచ్చిన తరువాత మిగతా సభ్యులకు సవివరంగా సమాధానాలు అడిగేందుకు సమయాన్ని ఇస్తాము. గౌరవసభ్యులు శ్రీమతి అరుణగారు మరియు మిగతా పెద్దలందరు మంత్రిగారి సమాధానంకు భంగం కలిగించవద్దని విజ్ఞప్తి చేస్తున్నాను. మంత్రిగారి సమాధానం తరువాత మిగతా సభ్యులకు సమయం ఇవ్వాలని కోరుతున్నాను. గౌరవసభ్యులు అడిగే ప్రశ్నలకు సమాధానం ఇవ్వడానికి మేము సిద్ధంగా ఉన్నామని తెలియజేస్తున్నాను.

శ్రీ ఈటల రాజేందర్ : అధ్యక్షా, ఉత్తర తెలంగాణకు ప్రాణప్రదాయని అయిన SRSP కి 1963 శంఖుస్థాపన చేయడం జరిగింది. ఈ ప్రాజెక్టుకు నిర్ధేశించిన ఆయకట్టు 14.4లక్షల ఎకరాలు. ఎన్టీఆర్ గారు ముఖ్యమంత్రిగా 1983 తరువాత తెలుగుగంగకు శంఖుస్థాపన చేసి కళామతల్లి రుణం తీర్చుకోవాలని 400కిలోమీటర్ల మేరుకు కాలువ త్రవ్వి నీళ్లను తీసుకెళ్లడం జరిగింది. కానీ, 1963లో శంఖుస్థాపన చేసిన ప్రాజెక్టుకు ఇప్పటివరకు నీళ్లివ్వని చరిత్ర మీది కాదా? అని అడుగుతున్నాను. ఆనాడు ఇదే సభలో ప్రతిపక్షంవైపు కూర్చోన్నసమయంలో తెలంగాణబిడ్డగా నేను ఈ ప్రాజెక్టు విషయం గురించి పొన్నాల లక్ష్మయ్యగారిని ప్రశ్నించిన సమయంలో SRSP ద్వారా 14.4లక్షల ఎకరాలకు నీళ్లిస్తామని చెప్పడం జరిగింది. ఆరోజు ముఖ్యమంత్రిగా ఉన్న ఎన్.కిరణ్‌కుమార్ రెడ్డి గారిని నిజంగా ఈ ప్రాజెక్టు ద్వారా నీళ్లస్తారని అడిగితే వారు నిజంగానే నీళ్లిస్తామని చెప్పడం జరిగింది. SRSPలో తుమ్మలు, జిల్లేడులు మొలవడం జరిగింది. వరంగల్ జిల్లాకు ఇప్పటివరకు కూడా నీళ్లు మాత్రం రాలేదు. నల్లగొండ, ఖమ్మం జిల్లా వరకు మాత్రం నీళ్లు రావడం జరిగింది. అధ్యక్షా, మీ నియోజక వర్గంలో ఉన్నటువంటి SRSP కి గుక్కెడు నీళ్లు కూడా రావడం లేదు. అరుణక్కా, ఆనాడు మీ మంత్రిగారు ఈ కాలువ ద్వారా 14.4లక్షల ఎకరాలకు నీళ్లిస్తామని చెప్పినప్పుడు మీరు ఏమీ మాట్లాడలేదు. నీళ్లు ఎప్పటికైన మారరనే ఉద్దేశ్యంతో ప్రజలు ఆనాడు ఎన్నికల్లో మిమ్మల్ని ఆదరించని విషయాన్ని మరచిపోకూడదని చెబుతున్నాను.

గౌరవ ముఖ్యమంత్రిగారు పాలమూరు ఎంపీగా ఉండి తెలంగాణ రాష్ట్రాన్ని సాధించడం జరిగింది. పాలమూరు రుణాన్ని తీర్చుకోవాలని ముఖ్యమంత్రి గారు ఈ బడ్జెట్‌లో నెట్టంపాడు రూ.80 కోట్లు, బీమాకు రూ.85కోట్లు, కోయిల్ సాగర్‌కు రూ.25 కోట్లు, కల్వకుర్తికి రూ.120కోట్లతో పాటుగా పాలమూరు ఎత్తిపోతల పథకానికిరేపోమాపో మన గౌరవ ముఖ్యమంత్రిగారు శిలాఫలకాన్ని వేయబోతున్నారు. వ్యవసాయ జిల్లా అయిన పాలమూరు జిల్లాకు, ఫ్లోరైడ్‌తో బాధపడుతున్న నల్లగొండ జిల్లా ప్రజలకు త్రాగునీరు, సాగునీరు అందించటమే మా ప్రభుత్వ ధ్యేయమని, మా ప్రభుత్వం చేతల ప్రభుత్వమని, మీది మాటల ప్రభుత్వమని మనవి చేస్తున్నాను. మీ ప్రభుత్వంలో కేవలం ప్రణాళికలు మాత్రమే రూపొందించుకున్నారు. బడ్జెట్‌లో డబ్బులు ఇచ్చే ప్రయత్నం మాత్రమే చేశారు. పోతిరెడ్డి పాడు ప్రాజెక్టుకు డబ్బులు పోయాయి, పోలంవరకు డబ్బులు పోయాయి. రెండు పంటలు పండించుకొని మూడో పంటకు నీళ్లకావలెనే వాళ్లకి నీళ్లిస్తారా? బోర్లు వేసి బావుల్లో నీళ్లు వస్తే బ్రతుకుతామని ఎదురుచూసే బండబారిన జీవితాలకు నీళ్లిస్తారా? నీళ్లు లేక ఆత్మహత్యలు చేసుకుంటున్న తెలంగాణ రైతాంగానికి నీళ్లిస్తారా? అని తెలంగాణా రాష్ట్ర సమితి ఆనాడు ప్రశ్నించింది. కానీ, ఆనాడు మీ ప్రభుత్వం పట్టించుకోలేదు. పోలవరం, పోతిరెడ్డి, పులిచింతల ప్రాజెక్టులు కట్టుకున్నారు.

గత 10 సంవత్సరాల కాలంలో తెలంగాణకు నీళ్లిస్తామని మీరు ఎన్ని ఎకరాలకు నీళ్లిచ్చారో తెలపాలని మిమ్మల్ని కోరుకుంటున్నాను. ఈ రోజు రైతు ఆత్మహత్యలకు మీ ప్రభుత్వం కారణమని, మా ప్రభుత్వం కారణం కాదని తెలియజేస్తున్నాను. కాంగ్రెస్ ప్రభుత్వ పుణ్యాన మహబూబ్ నగర్‌కు 17రోజులకు ఒకసారి త్రాగునీరు వస్తున్నాయని మా గౌరవసభ్యులు శ్రీనివాస్ గౌడ్ గారు చెబుతున్నారు. ఆనాడు మన గౌరవ ముఖ్యమంత్రి నల్లగొండ జిల్లా యాత్ర చేసినప్పుడు డా. రాజారెడ్డి గారు నల్లగొండ జిల్లాకు త్రాగు నీళ్లు, సాగు నీళ్లు కూడా ఇస్తేనే నల్లగొండ జిల్లా ఫ్లోరైడ్ నుంచి విముక్తికలుగుతుందని రిపోర్ట్ ఇచ్చారు. మన ముఖ్యమంత్రి గారు కోదాడ నుంచి హాలియ వరకు, రెండవ యాత్ర మునుగోడు నియోజకవర్గంలో యాత్ర చేసిన సందర్భం నా గుండెల్లో ఉన్నది. నల్లగొండ జిల్లా ప్రజానీకం త్రాగునీరు కోసం ప్రతి కుటుంబం కూడా రూ.50, రూ.100 ల చొప్పున కొన్ని వేల కోట్లు రూపాయలు ఖర్చు చేయడానికి మీ కాంగ్రెస్ ప్రభుత్వమే కారణమని చెబుతున్నాను. ఈ రోజు 4కోట్ల ప్రజల ఆశీర్వాదం పొందిన ప్రభుత్వంగా మా నియోజకవర్గం, మీ నియోజకవర్గం అనే

తేడా లేకుండా ప్రతి నియోజకవర్గానికి , అన్ని వర్గాల ప్రజానీకానికి ఈ అభివృద్ధి ఫలాలు అందించడమే మా ప్రభుత్వ ధ్యేయమని మనవి చేస్తున్నాను.

గత 10 సంవత్సరాల కాలంలో గౌరవ సభ్యులు కిషన్ రెడ్డి గారు అనేక సందర్భాల్లో ప్రజా సమస్యలపై మాకు సహకరించడం జరిగింది. మా ఖమ్మం సింగరేణి, ఆదిలాబాద్, వరంగల్ జిల్లాల్లో బొగ్గు లభిస్తుంది. మా నీళ్లు, మా బొగ్గుతో మా తెలంగాణాకు విద్యుత్ ఎందుకివ్వరని తెలంగాణా రాష్ట్రసమితి ఆనాడు మిమ్ముల్ని ప్రశ్నించడం జరిగింది. వందలాదిసార్లు మొరపెట్టుకున్న మీరు కనికరించకపోతే మీ ప్రభుత్వాన్ని అట్రాక్ట్ చేయాలని, తెలంగాణ ప్రజలను జాగృతం చేయాలని లక్ష దీపాలతో పాదయాత్ర చేసి మీ ముఖ్యమంత్రిగారికి మెమోరాండంను సమర్పిస్తే ఆనాడు ఆ ముఖ్యమంత్రి గారు। నీళ్లు, బొగ్గు ఉన్నచోటనే విద్యుత్ ప్రాజెక్టు పెట్టాలని చెప్పారు. కానీ, ఈ రామగుండం ప్రాంతంలో ప్రాజెక్టు పెడితే విద్యుత్ ఉత్పాదనకు అధిక ఖర్చవుతదని, మా రాయలసీమలో ఉన్నటువంటి RTPP ద్వార ఉత్పత్తి చేస్తే తక్కువ ధరలో విద్యుత్ ఉత్పాదన చేయవచ్చని చెప్పడం జరిగింది".

ఆ రోజు మా వద్ద సరైన సమాచారం లేనందున మేము సైలెంట్‌గా రావడం జరిగింది. బొగ్గు, నీళ్లు ఇక్కడ ఉన్నాయి. కానీ, ఈ నీళ్లు, బొగ్గు 450 కిలోమీటర్ల దూరంకు తీసుకెళ్లి విద్యుత్ ఉత్పాదన చేస్తే విద్యుత్ ధర ఏవిధంగా తక్కువకు వస్తుందో ఆనాడు మాకు అర్థం కాలేదు. కానీ, ఈరోజు అర్థం అవుతున్నది. నిజాం కాలంలో పెట్టినటువంటి 62 మెగావాట్ల బి-పవర్ హౌజ్ పాత టెక్నాలజీతో నిర్మించడం జరిగింది. ఈ రోజు అల్ట్రా పవర్ ప్రాజెక్టులు వచ్చాయి. 800మెగావాట్ల సామర్థ్యం గల పవర్ ప్రాజెక్టులు వచ్చాయి. ఈనాడు ఉన్నటువంటి టెక్నాలజీ తో పోల్చుకుంటే ఆనాటి ప్రాజెక్టుద్వారా విద్యుత్‌ను ఉత్పత్తి చేస్తే విద్యుత్ ధర ఎక్కువగా ఉండొచ్చు. కానీ, ఆనాడు ఆ ముఖ్యమంత్రి ఇప్పుడున్న టెక్నాలజీని అక్కడ ప్రాంతంలో ఉపయోగించి విద్యుత్‌ను ఉత్పత్తి చేస్తామని చెప్పలేదు. । కాలువలు మలిపిన కెసిఆర్‌రావు, తీగలు మలిపిన తాతారావు। అని మా తెలంగాణ మేధావులు వ్రాయడం జరిగింది. ఆనాడు ప్రాజెక్టులను రాయలసీమ, విజయవాడల్లో పెట్టడం జరిగింది.

మా NTPC కి మా బొగ్గు, మా నీళ్లు, పొల్యూషన్ కూడా మాకే కానీ, విద్యుత్‌ను మొత్తం కూడా సదరన్ స్టేట్స్‌కు కేటాయించడం జరిగింది. మన రాష్ట్రానికి కేవలం 33శాతమే కేటాయించారను కుంటాను. ఆనాడు ఆంధ్ర ప్రాంతంలోని సింహాద్రి పవర్ ప్రాజెక్టును పెడితే ఆ విద్యుత్ నూటికి నూరు శాతం మొత్తాన్ని ఆంధ్రకే ఇచ్చిన విషయాన్ని మరచిపోకూడదు. ఒకే రాష్ట్రం, ఒకే చట్టం, ఒకే ముఖ్యమంత్రి కానీ ఇంతటి వివక్ష. ఆ విషయానికి సజీవ సాక్షులు మీరే.

(అంతరాయం)

కాళ్లు అడ్డం పెడితే నీళ్లు పారుతాయి. తెలంగాణా బ్రతుకులు బోర్ల మీద, బావుల మీద ఆధారపడి జీవించే బ్రతుకులు. ఈ తెలంగాణ రాష్ట్రంలో ఇప్పటివరకు ఉన్న కరెంట్ కనెక్షన్ల సంఖ్య 20 లక్షలకు పైబడే ఉంటాయి. అథెంటిక్‌గా 19 లక్షలే కానీ, బావుల, కాలువల మీద పెట్టుకున్న బోర్లకు మీటర్లు ఉండవు. తెలంగాణా రాష్ట్రం విడిపోతున్న సమయంలో ఖిఖిలో ఆలోచించి తెలంగాణా బ్రతుకులు కరెంటు మీద ఆధారపడి బ్రతుకుతారని సుమారుగా విద్యుత్‌లో 53.89శాతం వాటా ఇవ్వడం జరిగింది. శరీరంలో మానవులకు రక్తం ప్రసరించడం ఎంత అవసరమో తెలంగాణ రైతులకు విద్యుత్ కూడా అంతే అవసరం. ఆ కరెంట్ (ఖిఖి), సింహాద్రి రూపంలో పోయినందున, మా తెలంగాణా గడ్డ మీద కరెంటు ప్రాజెక్టులు పెట్టలేనందున మా తెలంగాణ గడ్డపై ఆ కరెంటు ప్రాజెక్టులు పెట్టుకోవాలని, మన బొగ్గు, మన నీళ్లు, మన విద్యుత్ మన రైతాంగానికి కావాలని చెప్పడం జరిగింది. ఒక రాష్ట్రానికి, ఒక రాష్ట్రానికి సంబంధం లేదు. 4000 మెగావాట్లు కరెంటు ఉత్పత్తి చేయాలని అన్నారు. ముఖ్యమంత్రిగారు అన్ని ఫార్మాలిటీస్ పూర్తయ్యాయని చెప్పారు. బిపిఎల్ పవర్ హౌసు కొరకు భూమిని సమకూర్చడం జరిగింది. చిన్న చిన్న లిటిగేషన్ వుంది.

1.30 మ. ఆ భూమిని NTPCకి ఇవ్వబోతున్నాం. NTPCకి ఉన్న సుగుణం ఏమంటే నీళ్ల కోసం శ్రీ పాదసాగర్ ప్రాజెక్టు అక్కడ ఉన్నది, మళ్లీ కొత్తగా నీళ్లు అక్కర్లేదు. ఆప్లాంట్‌కి యాష్ ప్లాంట్, భూమి ఉన్నది. ఆ ప్లాంట్‌కు ఇప్పటి వరకే పది, పదిహేను నుంచి ఇరవై శాతం వరకు infrastructure ఉన్నది. కావున, అనుకున్న సమయానికి అనుకున్న విధంగా విద్యుత్ ఉత్పాదన వస్తదని అనుకుంటున్నాము. దానికోసం కావాల్సిన అన్ని చర్యలను కూడా తీసుకున్నామని మన తెలంగాణా ప్రజానీకానికి ఈ సందర్భంగా తెలియజేస్తున్నాను. అంతే కాదు, గౌరవ ముఖ్యమంత్రి గారితో నేను కూడా చత్తీస్‌ఘడ్‌కు వెళ్లడం జరిగింది. రాష్ట్రాల మధ్యన ఆపదలు వస్తే ఆదుకునే సాంప్రదాయం ఉంటుంది. మేము అంతకు ముందే వివరించి ఉన్నందున గౌరవ ముఖ్యమంత్రి గారు వెళ్లి వెయ్యి మెగా వాట్లు సరిపోదు, ఇంకో వెయ్యి మెగావాట్ల కరెంట్ ఇవ్వమని , మీ

దగ్గర అపారమైన బొగ్గు నిల్వలున్నాయని, మీ బొగ్గు కూడా క్వాలిటి బొగ్గు అని చెప్పి వారిని కన్విన్స్ చేసినప్పుడు వారు వెయ్యి మెగావాట్లకు అగ్రిమెంట్ ఇచ్చుకున్నాం. ఇంకో వెయ్యి మెగావాట్లు కూడా ఇస్తామని చెప్పారు. అక్కడకి వేరే ప్రవేట్ వ్యక్తులు కూడా కరెంట్ కోసం రావడం జరిగింది.విద్యుత్ లైన్‌లను మనం వేసే ఆస్కారం లేదు. కేసీఆర్ చుట్టాలకు లైన్ వేసే కాంట్రాక్టు అవకాశం దొరకలేదు కాబట్టి దానికోసం కిరికిరి పెడుతున్నారని అన్నారు.

కరెంట్ లైన్‌లను ప్రవేట్ వ్యక్తులు వేయరు. కరెంట్ లైన్‌లను కేంద్ర ప్రభుత్వ ఆధీనంలో ఉన్నటువంటి Power Grid Corporation Limited (PGCL) వాళ్లు మాత్రమే వేస్తారు. ఈ రోజు వాళ్లు 4,500మెగావాట్ల క్యారింగ్ కెపాసిటి లైన్స్‌ను వాడుదామని ఆలైన్‌లను డిచ్‌పల్లి వరకు వేస్తున్నారు. ఆ ప్రాజెక్టు కోసం డిచ్‌పల్లిలో 60ఎకరాల భూమిని కావాలంటే ఇవ్వడం జరిగింది, ఆ విషయమై ముఖ్యమంత్రి గారు సమాధానం కూడా చెప్పడం జరిగింది. ఈ సందర్భంగా వారికి కూడా ధన్యవాదాలు తెలియజేస్తున్నాను.

GENCO ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీ కాదు, అది మనదే. ఇలాంటి పవర్ పర్చేజస్ సమయంలో, పిపిఏల సమయంలో డబ్బులు చేతులు మారాయాని కోకల్లుగా మాట్లాడారు. ప్రజాధనాన్ని తాత జాగీరులా, సొంత డబ్బు లా జల్సాల కోసం వాడుకున్న చరిత్ర ఈ రాష్ట్రంలో కోకల్లలుగా ఉన్నది. కాబట్టి, ఆనాడు బ్రోకర్‌ల రాజ్యం కాబట్టి ఆ బ్రోకర్‌ల రాజ్యం లేకుండా ప్రతి పైసా ప్రజాధనాన్ని ప్రజలకే ఉపయోగించాలని చెప్పి ఎలాంటి అవినీతికి ఆస్కారం లేకుండా ఉండాలని GENCO ద్వారా 6వేల మెగావాట్లు ఉత్పాదన చేయాలని నిర్ణయించుకున్నాం. ఆ GENCO ఆధ్వర్యంలో మణుగూరు లాంటి ప్రాంతంలోభూసేకరణ జరుగుతున్నది. గౌరవ ముఖ్యమంత్రి గారితో ఐదారు సార్లు నేను కూడా ఆ సమావేశాల్లో పాల్గొన్నాను. 1200 మెగావాట్లతో GENCO జైపూర్, భూపాలపల్లిలో రెండు చోట్లు పెట్టడం జరుగుతుంది. దానికి కేంద్రంలో ఉన్నటువంటి REC వాళ్లే లోన్స్ ఇచ్చారు. ఈ క్రెడిబులిటి ఎఫ్రూజ్కు ఉన్నది, ఎఫ్రూజ్కు అప్పు తెచ్చుకునే ఆస్కారమున్నది. కాబట్టి, "GENCO" ప్రొడక్షన్ దిశగా పోతున్నది. కాబట్టి, అన్ని సంస్థలు కూడా అప్పు ఇవ్వడానికి ముందు వచ్చాయి. రూ.35వేల కోట్ల రూపాయాలతో 6వేల మెగావాట్లను ఉత్పత్తి చేసుకోవడానికి అగ్రిమెంట్ కూడా చేసుకోవడం జరిగింది. ఆ అగ్రిమెంట్‌ను కూడా ప్రైవేట్ లిమిటెడ్‌తో చేసుకోలేదు.

దేశంలో నవరత్నాలుగా ఉన్నటువంటి దాంట్లో ఒకటైన BHEL తో అగ్రిమెంట్ చేసుకున్న విషయం మీ అందరికి కూడా తెలుసు. BHELకి టైం బౌండ్‌ను కూడా ఇవ్వడం జరిగింది. ఖచ్చితంగా3 సంవత్సరాల్లోపు అనుకున్న విధంగా 6వేల మెగావాట్లను కూడా ఉత్పత్తి చేసే సామార్థ్యాన్ని ఇవ్వడమే కాదు, ఎస్టాబ్లిష్‌మెంట్ కూడా చేయాలని చెప్పడం జరిగింది. నేనడిగేదేమనగా APSEB ఆనాడు ఏవిధంగా ఉన్నదో నాకు తెలవదు. కానీ, డిస్కమ్‌గా మారిన తరువాత, ట్రాన్స్‌కో కంపెనీగా మారిన తరువాత అలాంటి వాటి కోసం ఒక్క రూపాయి కూడా ఇచ్చిన చరిత్ర లేదు. ప్రభుత్వం మొట్టమొదటి సారిగా GENCO కు వెయ్యి కోట్ల రూపాయలను అందిస్తున్న ప్రభుత్వం మన తెలంగాణా ప్రభుత్వమని తెలియజేస్తున్నాను. రేపు పదోపదిహేను శాతమో కావాలని GENCO ప్రతిపాదన చేస్తే, రాబోయే రోజుల్లో ఇంకా డబ్బులు ఇవ్వడానికి ఈ ప్రభుత్వానికి అభ్యంతరం లేదని మనవి చేస్తున్నాను. ప్రభుత్వాల మీద ఎన్ని విమర్శలైనా చేయవచ్చు. కానీ, ఈ విధంగా GENCO, BHEL, PGCL, NTPC లాంటి ప్రభుత్వ రంగ సంస్థల మీద అపనమ్మకం ప్రకటించడం తగదని మాత్రమే మనవి చేస్తున్నాను. ఆనాడు కూడా తెలంగాణా రాదని చెప్పిన పత్రికలకు, ఆనాడు కూడా ఇది అయ్యేది, పొయ్యేది కాదని చెప్పిన, అంతటి తీవ్రమైన, జటిలమైన ఆశయాన్నే సాధించుకున్న సమయంలో తెలంగాణా ప్రజలకు విశ్వాసమున్నది కాబట్టే తెలంగాణా వచ్చింది. రాష్ట్ర ప్రజలకు కేసీఆర్ గారంటే విశ్వాసమున్నది. అలాంటి తప్పుడు వార్తలకి, కథనాలకి, టివిలలో వచ్చే వాటికి స్పందించకూడదని మా తెలంగాణా ప్రజానికానికి విజ్ఞప్తి చేస్తున్నాను.

ఈ ప్రభుత్వం మీరు ఆశీర్వదిస్తే వచ్చింది, ఇది మీ ప్రభుత్వం. గత 14 సంవత్సరాలుగా తెలంగాణా ఉద్యమానికి ఏవిధంగా అయితే అండగా నిలబడి కేసీఆర్ గారిని ఆశీర్వదించారోఆ విధంగా మీ అండదండలు, ఆశీర్వాదాలు ఈ తెలంగాణ ప్రభుత్వానికి, ముఖ్యమంత్రిగారికి ఇవ్వండి, ఇలాంటి వాళ్ల మాటలను నమ్మొద్దని మాత్రము చెబుతున్నాను. అయినా, కొందరు మూడు సంవత్సరాల వరకు మన సంగతి ఈ విధంగానే ఉంటుందా అంటే మూడేళ్లవరకు అలానే ఉండదని ముఖ్యమంత్రి గారు సమాధానం చెప్పడం జరిగింది. వచ్చే సంవత్సరానికి 1200మెగావాట్ల విద్యుత్ జైపూర్ నుంచి వచ్చే అవకాశమున్నది. అదేవిధంగా భూపాలపల్లి నుంచి 600మెగావాట్ల విద్యుత్ వచ్చే అవకాశమున్నది. అంతేకాకుండా కేంద్ర ప్రభుత్వం నుంచి వాటాగా మూడువందలమెగావాట్ల పైచిలుకు విద్యుత్ వచ్చే అవకాశవమున్నది. దాదాపు ఈ రోజు రెండువేల, పదిహేనొందల, పన్నెండొందల మెగావాట్ల విద్యుత్ వస్తే సమస్యలను

ఎదుర్కొంటున్నామో అలాంటి సమస్య లేకుండా రైతాంగం పంట పండించుకోవాలనే కృత నిశ్చయంతోనే ప్రభుత్వమున్నదని మీ ద్వారా తెలియజేస్తున్నాను. ఇదే కరెంట్ విషయంలో నిన్న గౌరవసభ్యులు భట్టివిక్రమార్క గారు ఏమంటున్నారంటే.....

శ్రీ కె.జానారెడ్డిః అధ్యక్షా, మళ్లీ సమాధానం చెప్పాలని కాదు, ఇవ్వన్ని కూడా వారు ఉపాన్యాసంలో వారసత్వంగా లభించినవన్నారు. కరెంట్ కూడా వారసత్వంగా వచ్చిందో లేదో కూడా వారు ఆత్మవిమర్శ చేసుకోవాలని కోరుతున్నాను. మీరు చేసిందా లేదా వారసత్వంగా వచ్చిందో చూడండి. సభ్యులు గమనించారో లేదో మీరు రికార్డులు పరిశీలించండి. మేము బయట విన్నప్పుడు దుర్మార్గులు అనే మాటను ఆర్థికమంత్రి ఉచ్ఛారించాడని తెలిసింది. రికార్డుల్లో వైరిఫై చేసి అలాంటివి ఉంటే వెంటనే క్షమాపణ చెప్పాలి, లేకపోతే మేము విత్ డ్రా చేసుకొని మీకు సహకరిస్తామని చెబుతున్నాము. లేదంటే మీ ఉపన్యాసం వినాల్సిన అవసరం లేదని భావిస్తున్నాను. మీరు చేస్తున్న పనులు, చేయాల్సిన పనులను, ఒకవేళ జరిగిన లోపాలను ఎత్తిచూపిస్తే అభ్యంతరం ఏమీ లేదు .పరస్పరం గౌరవించుకోవాలి, పరస్పరం అవగాహన చేసుకోవాలని నిన్ననే మాట్లాడుకోవడం జరిగింది. జరిగిన లోపాలను ఎత్తిచూపి మీరు ప్రజలకు అందించే సేవలందిస్తే ప్రజలే దానిని గమనిస్తారు. మేము అర్థం చేసుకోక వ్యతిరేకిస్తే ప్రజలే మమ్ముల్ని ఎండగడుతారు. కానీ, అధికార అహంతో మాట్లాడకూడదని పలుసార్లు అనుకున్నా, ఇది నిదర్శనమని నేను భావిస్తున్నాను.

శ్రీ ఈటల రాజేందర్ః అధ్యక్షా, వాస్తవానికి నేనైతే ఆవిధంగా మాట్లాడలేదు. ఒకవేళ మాట్లాడి ఉంటే రికార్డుల నుంచి తొలగించండి. అధ్యక్షా, మాకా సంస్కారమున్నదని, అవసరమయితే ముందు ముందు కూడా పెంచుకుంటాం. నిన్న గౌరవసభ్యులు భట్టి విక్రమార్కగారు మీరు మేల్కోలేదు, పక్కోళ్లు మేల్కొన్నారు, తక్కువ ధరకు కరెంట్ తెచ్చుకోవడం మీ వల్ల కాలేదని మాట్లాడారు. వారి ఉద్ధేశం ఏమిటో తెలువదు. తెలంగాణా ప్రభుత్వం ఇప్పటివరకు కొన్నటువంటి విద్యుత్‌లో ఏవరేజ్ ప్రైస్ జూన్ – అక్టోబర్ వరకు ఒక యూనిట్‌కు రూ.5.26పైసలు మాత్రమే, రూ.6కు తక్కువ. ఈ కరెంట్ విషయమై ఇప్పటికే చాలా డిబేట్ జరిగింది. ఇంకా లోతుగా చర్చకు వెళ్లాలనుకోవడం లేదు. బాధనిపించే అంశం ఏమంటే బొగ్గు ఇక్కడే ఉంది. 53మిలియన్ టన్నుల బొగ్గును ఉత్పత్తి చేసే సామర్థ్యం సింగరేణికి ఉన్నా, సమైక్య రాష్ట్రంలో దీన్ని పట్టించుకోలేదనే భావనతో చెప్పాను. మీరు అయినదానికి కానిదానికి విమర్శించకూడదు. ఈ రోజు వ్యవసాయ విషయంలో మొట్టమొదటిసారిగా మా అగ్రికల్చర్ మినిస్టర్ గారు చెప్పారు. కావున, ఆ విషయం గురించి లోతుగా పోను. 400కోట్ల రూపాయలను మార్కెట్ ఇంటర్‌వెన్షన్ కోసం పెట్టిన చరిత్ర ఈ రాష్ట్రంలో ఎప్పుడైనా ఉన్నదా ? చెప్పమనండి. మంచిని మంచనే, చెడును చెడనే పరిస్థితి ఉండాలి.

మన తెలంగాణా ప్రాంతంలో ICRISAT ఉన్నది. మెట్ట ప్రాంతాల్లోని భూములను రిసెర్చ్ చేస్తుంది. ఈ ఇక్రిసాట్ అరెకరం మాత్రమే ఉన్నది. మా ముఖ్యమంత్రి గారు ఆనాడు ఉద్యమకారులుగా ఉన్నప్పుడు మమ్ముల్ని ఇక్కడికి పంపించారు. ఇది కేవలం తెలంగాణా ప్రజలకు, తెలంగాణా రైతాంగానికి ఉపయోగపడుతుందని, 85శాతం కూరగాయల్ని బయటినుండే తెచ్చుకోవాల్సిన దుస్థితి ఏర్పడిందని, ఇక్రిసాట్‌ను ఎంకరేజ్ చేయాలని మేము ఆరోజు పోయి ఇస్తే పట్టించుకున్న పాపాన పోక, మీరు చెబితే మేము నేర్చుకుంటామా? మీరు చెబితేనే చేస్తామా? మాకు విషయాలు తెలియవా? అని మాట్లాడం జరిగింది. అయినా బాధలేదు. ఎవరికోసం వచ్చినాం, ఆనాడు మేము ప్రశ్నించినాం, డిమాండ్ చేసినాం. రాష్ట్రం వచ్చింది కాబట్టి మన కూరగాయలను మనము ఉత్పత్తి చేసుకోవాలి. చుట్టు ప్రక్కల గొప్పగా అభివృద్ధి చేసుకోవాలి. కావున, రూ.250కోట్లను గ్రీన్‌హౌస్ కల్టివేషన్‌కు ఇచ్చుకోవడం జరిగింది. డ్రైలాండ్ అభివృద్ధి కోసం స్ప్రింక్లర్ల కోసం రూ.250కోట్లను కేటాయించడం జరిగింది. మేము వాస్తవంగా అక్టోబర్ మాసములో కొనుగోలు కేంద్రాలు పెట్టాము. మేము అక్కడ ఉండి ప్రజల గొంతుకై వందలా సార్లు మాట్లాడటం జరిగింది . ఇంకా కూడా మాట్లాడకూడదని పెట్టడం జరిగింది. కొన్ని సమస్యలు వచ్చాయి. ఒకేసారి అన్ని సమస్యలను తీర్చే సత్తా ఏ వ్యవస్థకు కూడా ఉండదు. మనమేమి దేవుడి బిడ్డలము కాదు. వ్యవస్థ కిందమీదకి ఉంటది. అయిన కూడా మేము ప్రయత్నిస్తున్నాము. మీరు గమనిస్తున్నారో లేదో చేయాలనే, చెప్పుకోవలనే తపన ఉన్నదని మేము చేస్తున్నాము. గతంలో లాగ మీరేందయా చెప్పేదనేలాగ మేము చేయము. ఈ సభలో చర్చించాలనేదే మేము కోరుకుంటున్నాము. ఈ సభను పవిత్రమైన ప్రజాస్వామ్య వేదికగా మేము భావిస్తున్నాం. ఈ సభ 4కోట్ల ప్రజల సమస్యలను పరిష్కరించే వేదికగా వర్థిల్లాలని ఆశిస్తున్నాను.

1.45 ప. ఎట్టి పరిస్థితులలో కూడా దాన్ని డీవియేట్ కామని నేను చెబుతున్నాను. ఇవాళ వ్యవసాయ రంగంలో తెలంగాణ రాష్ట్రం వినూత్నంగా "సీడ్ బౌల్ ఆఫ్ ఇండియా" కాబోతోంది. ఇప్పటి

వరకూ మన గొప్ప తనాన్ని మనమే విస్మరించాము. ఏనాడూ మనం, మన గొప్పతనాన్ని బయటకు తీసుకువచ్చే ప్రయత్నం చేయలేదు. మన గొప్పతనం గురించి, వేరే వాళ్లు చెబితేనే మనకు అర్థమయ్యింది గానీ, మన గొప్పతనాన్ని మనం నేటికీ గుర్తించలేకపోయాము.

ఇవాళ విత్తనాలు అభివృద్ధి చేయడమే కాకుండా, వాటిని నిల్వ చేసుకునే జోన్లను భారతదేశం మొత్తం మీద కొన్నింటిని గుర్తిస్తే, వాటిల్లో మేడ్చల్ మరియు శామీర్‌పేట మండలాలు ఎన్నుకోబడ్డాయి. ఇది ఇవాళ తెలంగాణాకు వన్నె తెచ్చింది. తెలంగాణరాష్ట్రాన్ని సమశీతోష్ణ మండలమని ఏదైతే చెబుతున్నారో దాన్నిబట్టి, ఇక్కడ అన్ని రకాల పంటలూ పండించడానికి గొప్ప అవకాశముందని తెలుస్తోంది. కాబట్టి, త్వరలోనే రాష్ట్రం బంగారు తెలంగాణగా రూపాంతరం చెందడానికి ఆస్కారముందని తెలియజేస్తున్నాను.

ఆ బంగారు తెలంగాణలో భాగంగా పౌల్ట్రీ రంగం విషయానికి వస్తే, ఏనాడన్నా ఇలాంటి రంగం కూడా ఒకటుందనే భావన గత ప్రభుత్వాలకు ఉందా అధ్యక్షా? జిడిపి కంట్రిబ్యూషన్ గురించి చెబుతున్న సందర్భంలో, పౌల్ట్రీ రంగం వాటా 4.5 శాతం ఉంది. నేను కూడా ఆ రంగం నుండి వచ్చిన బిడ్డను కాబట్టే చెబుతున్నాను. ఈ రాష్ట్రాన్ని "ఎగ్ బాస్కెట్ ఆఫ్ ఇండియా" అని చెబుతారు. చికెన్ ప్రొడక్షన్, మందుల తయారీ , పౌల్ట్రీకి సంబంధించిన అన్ని రంగాల్లో కూడా తెలంగాణ రాష్ట్రం ముందుంది. ప్రభుత్వాల ఆదరణ లేకపోయినా, గత ప్రభుత్వాలు పట్టించుకోకపోయినా తెలంగాణలో గొప్పగా ఎదిగిన రంగం ఇది. ఆ రంగానికి నేను కూడా ప్రాతినిధ్యం వహిస్తున్నాను కాబట్టి, మా గౌరవ ముఖ్యమంత్రి గారి వద్దకు దీని ప్రస్తావన తీసుకుపోతే, వారు ఎంత వేగంగా స్పందించారంటే చెప్ప శక్యం కాదు. పౌల్ట్రీకి అవసరమైన మొక్కజొన్న కావాలంటే, మనం బయట మార్కెట్‌లో కొనాలంటే, వీటి ధర అన్ని ఖర్చులూ కలుపుకుని రూ.1500గా ఉందని వారికి చెప్పాము. మన ముఖ్యమంత్రి గారు వెంటనే స్పందించి, మీకు ఇంత కష్టముందా, ఇన్ని బాధలున్నాయా అని చెప్పి, తప్పకుండా పౌల్ట్రీ రంగాన్ని ఆదుకుంటామని చెబుతూనే, ఈ ఎగ్ బాస్కెట్ ఆఫ్ ఇండియా పేరుని, చికెన్ ఉత్పత్తుల విషయంలో ఉన్న పేరుని మీరు మరింత ముందుకు తీసుకుపొండి, మేం సపోర్ట్ చేస్తామని అన్నారు. అలా స్పందించడమే కాకుండా, వెంటనే లక్షా యాభైవేల మెట్రిక్ టన్నుల మొక్కజొన్నల్ని, టన్ను రూ.10 చొప్పున రైతాంగానికి అందించి, పౌల్ట్రీ రైతులను కూడా ఆదుకున్న చరిత్ర ఈ ప్రభుత్వానిది, ఈ ముఖ్యమంత్రి గారిది మాత్రమేనని చెబుతున్నాను.

అంతేగాక, ఎన్నో సంవత్సరాలుగా "క్యాపిటల్ ఇన్వెస్ట్‌మెంట్" అనేది పరిశ్రమల తరహాలో ఉంటుంది. కానీ,"ఇన్‌కమ్ " అగ్రికల్చర్ టైపులో ఉంటుంది. కాబట్టి, పౌల్ట్రీ రంగాన్ని కూడా మీరు అగ్రికల్చర్ సెక్టార్‌గా గుర్తించమని అడిగితే, తప్పకుండా గుర్తిస్తామని చెప్పి, అగ్రికల్చర్ సెక్టార్‌గా ఈ రాష్ట్రం గుర్తించింది. కేంద్ర ప్రభుత్వాన్ని కూడా ఈ రకంగా గుర్తించమని రికమెండ్ చేస్తూ లేఖ కూడా వ్రాస్తుంది. కేంద్ర ప్రభుత్వ చర్యలు కూడా పాజిటివ్‌గా ఉంటాయని భావిస్తున్నాము. పౌల్ట్రీ రంగం కూడా బాగుపడుతుందని అనుకుంటున్నాము. అంతేకాదు. పౌల్ట్రీ ఫారాల్లో వాడే కరెంటు విషయంలోనూ రీడింగ్ అవసరముండదు. కరెంటు విషయంలో ఎంతో కష్టకాలం నేడు ఉన్నప్పటికీ, ప్రొడక్షన్ కాస్ట్ ఏదైతే రూ.3.05 పైసలుందో, అది ఇవాళ రూ.6 పైన పడుతుంది. కానీ, ఈ పౌల్ట్రీ నిర్వాహకులకు ప్రొడక్షన్ కాస్ట్ రేటుకే విద్యుచ్ఛక్తిని అందిస్తామని వారు మాటిచ్చారు. వాళ్ల కోసం మొట్టమొదటి సారిగా రూ.25 కోట్లు ఈ బడ్జెట్‌లో కేటాయించడం జరిగిందని మనవి చేస్తున్నాను.

విద్యుచ్ఛక్తి విషయంపైన కేంద్ర ప్రభుత్వం నియమించిన జయతీ ఘోష్, రామచంద్రా రెడ్డి, స్వామినాథన్ కమిటీలు వందల కొద్దీ పేజీలతో రిపోర్టులిచ్చాయి. రైతుల ఆత్మహత్యలకు కరెంటు సమస్యే కారణం కాదని, 175 రికమెండేషన్లనిచ్చిన కమిటీ కూడా ఉంది. ఇవాళ అది అందరికీ అందుబాటులో ఉండొచ్చు. రామచంద్రా రెడ్డి కమిటీ, అదేవిధంగా స్వామి నాథన్ కమిటీ అనేక రికమెండేషన్స్ ఇస్తే, అందులో ప్రధానమైనదేమంటే – పూర్తి స్థాయిలో రైతులకు అప్పులు ఇప్పించే ప్రక్రియ. అట్లా, ఇవాళ తెలంగాణా రాష్ట్రం వచ్చిన తరువాత, తక్షణమే ఆ రంగాన్ని ఆదుకోవాలని మా మ్యానిఫెస్టోలో ఏదైతే రాసుకున్నామో, ప్రజా క్షేత్రంలో ఏదైతే మాటిచ్చామో దాని మేరకు మొత్తం గణాంకాలు బయటకు తీశామంటే ఎంత కమిట్‌మెంట్ ఉంటే మేం ఆ పని చేయాలి అధ్యక్షా? మూడవ తేదీ నాడు కొత్త ప్రభుత్వం బాధ్యతలు స్వీకరిస్తే, నాలుగవ తేదీ నాడు క్యాబినెట్ మీటింగ్‌లో దీనిపైన నిర్ణయం తీసుకున్నామంటే, ప్రభుత్వం యొక్క కమిట్‌మెంట్‌ని మీరంతా హర్షించాలి.

ఆనాడు యూపీఏ సర్కార్ ఉన్నప్పుడు, ఏ అకౌంట్స్ అయితే ఆర్డర్‌లో లేవో, వాళ్లకు రుణాలు మాఫీ చేశారు. ఏ అకౌంట్స్ అయితే ఆర్డర్‌లో ఉన్నాయో, డబ్బులు కట్టిన వాళ్లు ఉంటారో, వాళ్లకు మాత్రం రుణ మాఫీ చేయలేదు. వాళ్ల నుండి డిమాండ్ వస్తే, రూ.5000 లు చొప్పున, ఒక్కొక్క ఫార్మాట్‌లో ఇస్తామని చెప్పారు. అదీ, ఇదీ కలిపితే,

నాటి యూపీఏ సర్కార్ ఆనాడిచ్చిన డబ్బులు రూ.3,376 కోట్లు మాత్రమే. దానికే అప్పట్లో మేమందరం ఢిల్లీ వెళ్లి, ప్రభుత్వం గురించి గొప్పగా మాట్లాడి, మంచి పని చేశారు, ఇది మంచి పరిణామం, రైతాంగాన్ని ఆదుకుంటున్నారని వందల సభల్లో మాలాంటి వాళ్లందరం కూడా చెప్పి వచ్చాము. ఇవాళ అలాంటి పార్టీ, అలాంటి నాయకులైన మేము రుణ మాఫీ చేయాలని నిర్ణయిస్తే మీరంతా ఏమంటున్నారు?

అధ్యక్షా, ఈనాడు మా ఫైనాన్స్ సెక్రటరీలు, అడ్వయిజర్లు ఇక్కడే ఉన్నారు. ఇది బయటకు చెప్పకూడదు గానీ. ఇప్పటికే మేము ఒక్కసారి కాదు. కనీసం 20 సార్లయినా మీటింగ్ పెట్టి ఉంటాము. దీని మీద ఒక మంత్రివర్గ ఉప సంఘం వేసి, 20 సార్లు మీటింగ్ పెట్టుకున్నాము. గవర్నమెంట్ ఆఫ్ ఇండియాకు వద్దకు, రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా గవర్నర్ గారి దగ్గరకి నాలుగుసార్లు మా అధికారులు వెళ్లొచ్చారు. ఏదో ప్రయత్నం చేశారా, అడిగారా అన్న పద్ధతిలో కాకుండా, స్వయంగా మా గౌరవ ముఖ్యమంత్రి గారు కూడా రెండుసార్లు ఢిల్లీకి పోయినప్పుడు కూడా ఈ విషయం గురించి అడిగారు. మా ముఖ్యమంత్రి గారు బ్యాంకర్లతో మాట్లాడుతూ అన్న మాటేమంటే – Nothing doing.. మీరేం చేస్తారో నాకు తెలియదు. మాకున్న కమిట్‌మెంట్ ఇది. రైతాంగానికి రుణాలు ఇచ్చి తీరాల్సిందే. మీ చట్టాలు, కథలతో మాకు సంబంధం లేదు, మీరివ్వాల్సిందేనని అన్నారు. వాళ్లు, అప్పటికే అనేకసార్లు రిజెక్ట్ చేసినా కూడా, చివరికి ఒక అవగాహనకు వచ్చి ఏమన్నారంటే – ఎస్.. మేమిస్తాము. అయితే, రూ.17,000 కోట్లు ఇచ్చే ఆర్థిక పరిస్థితి ప్రస్తుతం లేదు కాబట్టి, కొత్త రాష్ట్రం కాబట్టి, అనేక సమస్యలుంటాయి కాబట్టి, మేము పావలా వడ్డీకి మొత్తం రుణంలో 25 శాతం, అంటే రూ.4,250 కోట్లిస్తామన్నారు. ఏ పద్ధతుల్లో రుణాలు ఉంటాయో, ఆ రేషియో ప్రకారంగా ఇప్పటికే 90, 95 శాతం రుణాలను బ్యాంకర్లకు పంపించడం జరిగింది. నాకు తెలిసి వంద శాతం కూడా కావొచ్చు. ఈ మధ్యకాలంలో. నాకు ఆ గణాంకాలు తెలియవు. బ్యాంకులకు డబ్బులు పంపించడమే కాదు. ఆనాడు ఏ అక్కౌంట్లకైతే డబ్బులు చేరతాయో, ఆ అక్కౌంట్లకు మిగతా 75 శాతం అమౌంట్లు గవర్నమెంటే మీకు వడ్డీతో సహా చెల్లిస్తుంది, దీంట్లో ఎక్కడా అనుమానాలకు ఆస్కారం లేదు. అంటే గవర్నమెంట్ ఒక ప్రైవేటు లిమిటెడ్ కంపెనీ కాదు. గవర్నమెంట్ ఒకసారి మాటిచ్చిందంటే, 25 శాతం చెల్లించేందుకు అగ్రిమెంట్ అయ్యిందంటే, ఖచ్చితంగా మిగతా డబ్బులు కూడా కట్టి తీరుతుంది కాబట్టి, ఇవాళ రూ.4250 కోట్లు మేం రైతాంగానికిచ్చి, మిగతా డబ్బులు కూడా మేం మూడు విడతలుగా ఇస్తామని చెప్పాము.

మూడవ కండీషనేమంటే – మిగతా రైతాంగానికి మేమిచ్చిన 25 శాతం కాకుండా, ఖచ్చితంగా 30 శాతం అదనంగా ఇచ్చేందుకు ఫైనాన్షియల్ స్కేల్ ఉంటుంది కాబట్టి, దానికి అదనంగా కలిపి మీరు ఇవ్వండని ఇక్కడ నుండి ఆదేశాలు వెళ్లాయి. అయితే, అక్కడక్కడా కొన్నిచోట్ల ఆంధ్రా ప్రాంతానికి చెందిన బ్యాంకుల్లో మనమంటే పడని వాళ్లు ఉండొచ్చు, తెలంగాణవ్యతిరేకులుండొచ్చు, రూల్స్‌ని పట్టుకుని వేళ్లాడే వాళ్లు ఉండొచ్చు, గవర్నమెంట్ స్పిరిట్‌ని అర్థం చేసుకోలేని వాళ్లుండొచ్చు. అలాంటి కొన్నిచోట్ల ఎక్కడన్నా జాప్యం జరిగితే జరగొచ్చు గానీ, స్పిరిట్ ఆఫ్ ది గవర్నమెంట్ అనేది ఒకటి ఖచ్చితంగా ఉంటుంది. ఎప్పటికైనా కూడా ఆ రుణాల మాఫీ బాధ్యత, వాళ్లకు రుణాలు ఇప్పించే బాధ్యత ఖచ్చితంగా మా ప్రభుత్వం తీసుకుంటుంది. గతంలో మీరు తీసుకున్న నిర్ణయాల్ని ఆనాడు మేం ఎలాగైతే హర్షించామో, అదే పద్ధతుల్లో మీరూ హర్షిస్తారని మేం భావించాము. కానీ, మీరు మాత్రం కోడిగుడ్డు మీద వెంట్రుకలు ఏరే వాళ్ల మాదిరిగా దాన్ని కూడా మీరు అపహాస్యం చేసే ప్రయత్నం చేశారు. అందులో కూడా ఇంకేవో లెక్కలు చెప్పే ప్రయత్నం చేశారు. ఇది మీకు తగునా? అని తమ ద్వారా ప్రశ్నిస్తున్నాను అధ్యక్షా.

ఇదే విషయానికి సంబంధించి, నాడు మన మంత్రులే సాక్షులుగా ఉన్నారు. అప్పటి ముఖ్యమంత్రి శ్రీ ఎన్. కిరణ్‌కుమార్ రెడ్డి గారిని మా సహచర మంత్రివర్యులు శ్రీ టి.హరీష్ రావు గారు వందలసార్లు అడిగారు. తుఫాన్ తుఫానే.. రైతు ఎక్కడున్నా రైతే.. దుఃఖం దుఃఖమే.. నీ కొబ్బరి చెట్టు నీకెంత ఇంపార్టెంటో, మా మొక్క జొన్న చేను నాకంత ఇంపార్టెంటు.. నా పత్తిచేను నాకంత ఇంపార్టెంటు.. నా వరి నాకంత ఇంపార్టెంటు.. అలాంటిది మరి మాకు నిధులు ఎందుకివ్వరని ఇదే సభలో నిలదీశారు. కానీ, ఆనాడు వారి మాటల్ని ప్రభుత్వం పెడచెవిన పెట్టింది. 2009 నుండి 2013 వరకు అనేక సందర్భాల్లో మేము రైతాంగాన్ని పరామర్శించడానికి పోతే, ఏం బిడ్డా..ఎన్నిసార్లు వస్తావ్.. ఎన్నిసార్లు రాసుకునిపోతావ్.. అని మా ముఖాల మీదే వాళ్లు అన్నారు. కానీ, మేం బాధపడలేదు. ఇదే విషయంలో, ఒకసారి మేమంతా కలిసి నాటి ముఖ్యమంత్రి శ్రీ ఎన్. కిరణ్ కుమార్ రెడ్డి గారి ఛాంబర్ ముందు ధర్నా చేస్తుంటే, వారు కనీసం పక్కకు జరగమని కూడా చెప్పకుండా, మా ముఖాల మీదే తన్నుకుంటూ వెళ్లిపోయారు. అయినా, ఆ బాధని భరించాము. మా రైతాంగం కోసం జీఓ ఇవ్వమన్నాం, ఇవ్వలేదు.

ఆనాడు నాటి వ్యవసాయ శాఖామంత్రి గారు దీన్ని పరిష్కరించాలసిందేనని అన్నప్పటికీ కూడా ఆ జీఓ మాత్రం ఇవ్వలేదు.

ఇవాళ తెలంగాణా ప్రభుత్వం డబ్బులకు ఇబ్బంది ఉన్నప్పటికీ కూడా రూ.480 కోట్లు రుణాలిచ్చి, మా రైతాంగం రుణం తీర్చుకుంది. అంతేకాదు. ఆనాడు ఎర్రజొన్న రైతుల ఉద్యమ సమయంలో ఇప్పటి మా ముఖ్యమంత్రి గారు కూడా వచ్చారు. ప్రభుత్వం మెడలు వంచి రుణాలు ఇప్పిస్తామని రైతులకు హామీ ఇచ్చారు. ఆ హామీ మేరకే రూ.11.5 కోట్లు ఎర్ర జొన్న రైతాంగానికిచ్చాము. మొన్ననే రూ.25 కోట్లు హార్టీకల్చర్‌కు ఇచ్చామని తమ ద్వారా మనవి చేస్తున్నాను.

ఈనాడు వాటర్ గ్రిడ్ అతి ముఖ్యమైనది. అధ్యక్షా, తెలంగాణా పల్లెల్లో ఆడబిడ్డలకి పొద్దున పూట మంచినీళ్లో, ఉప్పు నీళ్లో తీసుకువస్తేనే, వాళ్లకి ఇంట్లో అన్నంపెట్టే పరిస్థితి మా చిన్నప్పుడు ఉండేది. అది తెలంగాణా పల్లెల్లో ఉన్న సాంప్రదాయం. అంటే నీళ్ల కోసం ఎంత ఇబ్బందిపడతామో ఎవ్వరికీ తెలియదు. 65 సంవత్సరాల స్వతంత్ర భారతదేశంలో ఈనాటికి కూడా మంచినీళ్లు ఇవ్వలేని దుస్థితి మన రాష్ట్రంలో నెలకొంది. Nowadays, most of the diseases are water borne diseases. నీళ్లద్వారానే రోగాలొస్తాయి. ఇవాళ ఆదిలాబాద్ జిల్లాలో అంటురోగాలకు గానీ, వరంగల్ జిల్లాలోని తండాల్లోని అంటురోగాలకు గానీ ప్రధాన కారణం సురక్షిత మంచినీటిని అందించలేకపోవడమే కారణం. ఇవాళ ఆ మంచినీళ్లని అందించడానికి మా ప్రభుత్వం సంకల్పించింది.

మన గౌరవ ముఖ్యమంత్రి గారు, 1996-1997 లో ఆనాడు కేంద్ర సహకారంతో, రూరల్ డెవలప్‌మెంట్ సహకారంతో రూ.100 కోట్ల నిధులతో సిద్ధిపేటలో ప్రతి ఊరికి, ప్రతి ఇంటికి మా కరీంనగర్ జిల్లా ఎల్.ఎం.డి నుండి 60 కి.మీ. పైపులైన్లు వేసి నీళ్లిచ్చారో, అదే నీళ్లని వారు కరీంనగర్ పార్లమెంటు సభ్యులుగా ఉన్నప్పుడు కూడా ఇవ్వాలని భావించారు. కరీంనగర్ పార్లమెంటు సభ్యులుగా ఆనాడు కేంద్ర మంత్రులుగా వారున్నారు. లేబర్ మినిస్టర్‌గా ఉన్ననాడు నేను ఉద్యమకారుణ్ణే మాత్రమే కాదు, కేంద్రమంత్రిని కూడా కాబట్టి, నా ప్రజల రుణం తీర్చుకోవాలని ఆనాడు సిద్ధిపేటలో ఏవిధంగానైతే చేశారో, అదే విధంగా సుమారు 1050 గ్రామాలకు త్రాగునీరు అందించే పథకానికి శ్రీకారం చుట్టి, మా విద్యాసాగర్‌రావు గారి నియోజకవర్గంలోని డబ్బా అనే ప్రాంతంలో వాటర్ ట్యాంకులు కట్టి, మొత్తం 1050 గ్రామాలకు నీళ్లివ్వాలని చెప్పి జీఓ ఇప్పించిన ఘనత గౌరవ ముఖ్యమంత్రి కేసీఆర్ గారిది. కానీ, ఆనాడు కేంద్రానికి పది శాతం మనం మ్యాచింగ్ గ్రాంట్ ఇవ్వాలి. రూ.340 కోట్లకు గాను, రూ.34 కోట్లు ఇవ్వాలి. కానీ, నాటి ముఖ్యమంత్రి ఆ మొత్తం ఇవ్వలేదు. ఆ విషయం నాకు తెలిసి, నేను కరీంనగర్ కలెక్టరేట్ ముందు ధర్నా చేశాను. రాజకీయాలుండాలి, కాదనడం లేదు. కానీ, అదే సమయంలో ప్రజల అవసరాలను కూడా విస్మరించకూడదు. ప్రజలకు జరిగే న్యాయాన్ని దూరం చేయకూడదు. అందువల్ల, ఇది న్యాయం కాదని చెప్పి, పదిసార్లు మేము కరీంనగర్ కలెక్టరేట్ ముందు ధర్నా చేశాము. కానీ, మ్యాచింగ్ గ్రాంట్లు ఇవ్వలేదు.

ఇప్పుడు, తెలంగాణా రాష్ట్రం ఏర్పడింది కాబట్టి, ఆ కసితో, ఆ బాధతో సిద్ధిపేటలో ఉన్న మా ఆడబిడ్డలకు, ఊరూరికి, ఇంటింటికి నీళ్లెలా ఇచ్చామో, మా నల్గొండ జిల్లాలో క్యాన్లతో ప్రజలు నీళ్లు కొనుక్కొచ్చే పరిస్థితి ఉందని, ఆ దుస్థితి ఉండకూడదని మొత్తం తెలంగాణా పది జిల్లాలకు ప్రతి ఊరికి, ప్రతి ఇంటికి నీళ్లిచ్చే కార్యక్రమానికి శ్రీకారం చుట్టింది ఈ రాష్ట్ర ప్రభుత్వం. దాని కోసం రూ.25,000 కోట్లు కేటాయించేందుకు నిర్ణయించుకుంది. ఇవాళ టోకెన్‌గా రూ.2000 కోట్లు బడ్జెట్‌లో కేటాయించిన ఘనత మన ముఖ్యమంత్రికి, ఈ ప్రభుత్వానికే దక్కిందని మనవి చేస్తున్నాను.

ఇవాళ దాని గురించి కూడా అపహాస్యం చేస్తూ, ఇది 20 సంవత్సరాలుంటుందా, 30 సంవత్సరాలుంటుందా అని అంటున్నారు. ఈ ప్రభుత్వానికి మనసుంది. ఈ ప్రభుత్వానికి తపనుంది కాబట్టి, నూటికి నూరు శాతం ఇవాళ నాకు తెలిసి ఈ దేశ చరిత్రలో ఏ ముఖ్యమంత్రి గారు కూడా ఇంతటి కమిట్‌మెంట్ ఇచ్చి ఉండరు. ఈ స్కీమ్ గనుక అమలు చేయకపోతే, 2019లో నేను ఓట్లు అడిగేందుకు కూడా మీ దగ్గరకు రానని చెప్పి మా ముఖ్యమంత్రి గారు ప్రకటించారంటే, మాకు ఆ విషయంలో ఉన్న కమిట్‌మెంట్ ఏమిటో, తపనేంటో ఇవాళ అర్థం చేసుకోమని మనవి చేస్తున్నాను.

2.00 మ. అధ్యక్షా, త్రాగునీటి అవసరాలను మా ప్రభుత్వం గుర్తించడం జరిగింది. ఈ విధంగా చెప్పుకుంటూ పోతే చాలా ఉన్నాయి. హైదరాబాద్‌కు సంబంధించి నిన్ననే మా సభ్యులు వివిధ అంశాలను లేవనెత్తారు. సరైన డ్రైనేజ్ సిస్టమ్ లేనందున వర్షాకాలంలో వరదనీటిలో కొట్టుకునిపోయి నాలాలో పడి మరణించిన సంఘటనల నేకమున్నాయి. గౌరవ ముఖ్యమంత్రి గారు గత సమావేశాల్లో సభలో చెప్పడం జరిగింది. శాసనసభ ముందు కూడా వర్షా కాలంలో మోకాళ్ల లోతు నీళ్లుంటున్నాయి. అదేవిధంగా రాజ్‌భవన్ ముందు కూడా వర్షాకాలం వచ్చిందంటే నీళ్లు నిలబడుతున్నాయి. వర్షం పడిందంటే హైదరాబాద్ నగరంలో బయటకు జనం వెళ్లే పరిస్థితి కనబడదు. నగరంలో ఇంత దౌర్భాగ్య పరిస్థితి ఉందని గ్రహించి, అన్నింటినీ రెక్టిఫై చేసుకోవాల్సిన అవసరముందనే విషయాన్ని గత సమావేశాల్లో గౌరవ ముఖ్యమంత్రి గారు చెప్పడం జరిగింది. హైదరాబాద్‌ను విశ్వనగరంగా

తీర్చిదిద్దుకోవాల్సిన అవసరముందని గౌరవ ముఖ్యమంత్రి గారు ప్రత్యేక ఆలోచన చేశారు. అందు నిమిత్తం వివిధ శాఖాధికారులతో ఇప్పటికే పలు సమావేశాలను వారు ఏర్పాటు చేయడం జరిగింది.

అధ్యక్షా, ఇవాళ హైదరాబాద్ అనగానే హైటెక్ సిటీ మాత్రమే కాదు. హైదరాబాద్ అంటే కేవలం బంజారాహిల్స్ మాత్రమే కాదు. హైదరాబాద్ అంటే మా అడ్డగుట్ట, మా నామాలగుండు, మా వారాసిగూడ, అదే విధంగా హైదరాబాద్ అంటే మా చార్మినార్. కొన్ని వందల, వేల బస్తీలు హైదరాబాద్ నగరంలో ఇప్పటికీ అట్లాంటి పరిస్థితినే ఎదుర్కొంటున్నాయి. అట్లాంటి బస్తీల్లో కేవలం ముప్పై గజాల్లో పేదలకు గృహాలను నిర్మించాయి గత ప్రభుత్వాలు. గృహాల్లో పడుకుంటే కాళ్లు చాపే పరిస్థితి కూడా ఉండేది కాదు. ఆ దృశ్యాలను మేం అడ్డగుట్ట ప్రాంతంలో చూశాం. మా పద్మారావు గారు అడ్డగుట్ట ప్రాంతానికి అప్పుడప్పుడు తీసుకువెళ్తుంటారు. అట్లాంటి దుస్థితి హైదరాబాద్ నగరంలో ఉందని నేను తెలియజేస్తున్నాను. ఈ విషయం అందరికీ తెలిసిందే. హైదరాబాద్‌ను విశ్వనగరంగా చేయాల్సింది మాటల్లో, చేతల్లో మాత్రమే కాదు. విశ్వనగరమంటే మా మూసీనది ప్రక్కనున్నటువంటి గుడిసెల్లో నివసిస్తున్న నిరుపేదల బాధలు తొలగాలని అన్నమాట. ఇది మా ప్రభుత్వ లక్ష్యం. కచ్చితంగా ఆ లక్ష్యాన్ని సాధిస్తామని తెలియజేస్తున్నాను. ఈమధ్యే సికింద్రాబాద్ నియోజకవర్గ పరిధిలోని ఐడిహెచ్ కాలనీ నందు గౌరవ ముఖ్యమంత్రి గారు భూమి పూజ కూడా చేసి రావడం జరిగింది. ఇది కేవలం ఆరంభం మాత్రమేననే విషయాన్ని సభాముఖంగా తెలియజేస్తున్నాను. ప్రభుత్వ సంకల్పానికి మీరు సంఘీభావం తెలియజేయండి. సంతోషం వ్యక్తపర్చండి. ప్రభుత్వ సంకల్పానికి మీరు సపోర్ట్ చేయండి. ప్రభుత్వం చేసే మంచి పనులను సమర్థించాల్సిన అవసరం ప్రతిపక్షపార్టీలకు ఉంటుంది. కానీ, మీరు అలాంటి కార్యక్రమాలను ఎప్పుడూ చేయలేదు కదా. మీ ఆలోచన ఒకటైతే మా ఆలోచన మరోకటి ఉంటుంది. హైదరాబాద్ నగరాన్ని విశ్వనగరంగా తీర్చిదిద్దాలని గౌరవ ముఖ్యమంత్రి గారు సంకల్పించారు కాబట్టి రాబోయే అనతి కాలంలోనే హైదరాబాద్ నగరం స్లమ్‌లెస్ సిటీగా ఏర్పాటు చేయడమే ప్రభుత్వ ధ్యేయమని కూడా తెలియజేస్తున్నాను.

అంతేగాకుండా హైదరాబాద్ నగరం చుట్టూ అనేకమైన ఇంటర్నేషనల్ కంపెనీలు ఏర్పాటు కాబడిఉన్నాయి. అందువల్ల Law and Order is the most important aspect. ఇది చాలా ప్రాధాన్యత సంతరించుకున్న అంశం. ఆ విషయంలో కూడా రకరకాలుగా ప్రచారాలు జరిగాయి. వాటి గురించి ప్రస్తుతం ప్రస్తావించుకోవాల్సిన అవసరం లేదని నేను భావిస్తున్నాను. నూతనంగా ఏర్పడిన తెలంగాణ రాష్ట్రంలో ఉమ్మడి పరిపాలన కొనసాగుతుందనే విధంగా అనేక రకాలుగా ప్రచారాన్ని చేశారు. హైదరాబాద్ అంటే తెలంగాణ. తెలంగాణ రాష్ట్రానికి గుండెకాయలాంటిది మన హైదరాబాద్ నగరం. తెలంగాణ ప్రజల రక్తమాంసాలతో నిర్మాణం చేసుకున్న నగరమే మన గొప్ప హైదరాబాద్ నగరం. హైదరాబాద్ మాది. అనేక మందికి హైదరాబాద్ నగరంలో భద్రత కల్పించాలని ప్రభుత్వం భావించి పోలీస్ వ్యవస్థ పటిష్టం కొరకు, రూ.350.00 కోట్లను, ఈ రాష్ట్ర చరిత్రలోనే మొట్టమొదటిసారిగా, ఒకే నగరానికి సౌకర్యాల పెంపు విషయమై, నిధులను, గౌరవ ముఖ్యమంత్రి గారు ప్రత్యేక దృష్టితో విడుదల చేసిన విషయాన్ని ఎవరూ మరచిపోకూడదు. ఇంతటి విప్లవాత్మకమైన మార్పులకు మా ప్రభుత్వం శ్రీకారం చుడితే ఏమి నచ్చలేదు మీకు? మీకేమైందని ప్రతి విషయంలో సన్నాయి నొక్కులు నొక్కే ప్రయత్నం చేస్తున్నారు? అది మీకు తగునా అని నేను ప్రశ్నిస్తున్నాను. ఇవాళ మంచిని మంచిగా హర్షించండి. అదే విధంగా చెడును ।ల్చి చెండాడండి. కచ్చితంగా గౌరవ ముఖ్యమంత్రి గారు చాలా గట్టి సంకల్పంతో ఉన్నారు. గౌరవ ముఖ్యమంత్రి గారు మాకు పదే, పదే ఒక మాట చెప్పేవారు. తమ్మీ, కొద్ది రోజులు నేను మీకు దూరమై పోతానని చెప్పారు, ఎందుకన్నా అని మేమన్నాం. అది అంతే, మీకు తెలియదు. ఇంకో ప్రపంచం కూడా ఉంటుంది కదా! వాళ్లతో మమేకమై మనం కొన్ని పనులను చేసుకోవాలి కదా! అని చెప్పారు. బొకేలు పట్టుకుని, బూటు,సూటు వేసుకుని, టై కట్టుకుని వచ్చే వాళ్ల గురించి మేం గౌరవ ముఖ్యమంత్రి గారి ముందు ప్రస్తావించగా, వాళ్లు కూడా మనకు అవసరమని చెప్పారు. వాళ్లు వచ్చి పేద ప్రజల సంక్షేమం కొరకు మన దగ్గర పెట్టుబడులు పెట్టేందుకు ముందుకు వస్తే తప్పకుండా వాళ్లకు సహకారం అందించాలనే ఏకైక లక్ష్యం గురించి కూడా గౌరవ ముఖ్యమంత్రి గారు మాతో చెప్పడం జరిగింది. కచ్చితంగా ఇవాళ ఆ పని అయిపోయింది.

అధ్యక్షా, ఎవరు ఎన్ని మాటలు చెప్పినప్పటికీ నా అనుభవరీత్యా నేను ఒక విషయం చెబుతాను. ఆనాటి ముఖ్యమంత్రి, ఇక్కడ ఎందుకు ఇండస్ట్రీస్ ఉండాలి, ఏనాటికైనా మేం బయటకు వెళ్లిపోవాల్సిందేననే సత్యాన్ని వారు గ్రహించి విశాఖపట్టణంలో ఒక ఫార్మాసిటీని ఏర్పాటుచేశారు. భర్త మీద కోపంతో తల్లి బిడ్డను బావిలో పడేసుకున్నట్టుగా ఉంది వీళ్ల కథ అని ఆనాడే మేం అనుకున్నాం. హైదరాబాద్ నగరం హైదరాబాద్ నగరమే, విశాఖపట్టణం ఎట్లా అవుతుందని మేం చెప్పినప్పటికీ వాళ్లు పెడచెవిన పెట్టి, మా మాటల్ని

విశ్వసించలేదు, నమ్మలేదు. తీరా విశాఖపట్టణానికి వెళ్లి ఒక పౌడర్ ఇండస్ట్రీని ఏర్పాటు చేశారు. ఆ ఇండస్ట్రీలో ఉత్పత్తిచేసే పౌడర్స్ నందు తేమ శాతం ఎక్కువగా ఉండడం వల్ల ఆ ఉత్పత్తులు ఇంటర్నేషనల్ మార్కెట్లల్లో కంపీట్ అవ్వలేకపోతున్నాయి. ఆ నిర్వాకం మీవల్లే జరిగింది. అక్కడ పెట్టుబడులు పెట్టినటువంటి వారే వచ్చి చెప్పిన మాటలు అవి. ఏనాటికైనా హైదరాబాద్ నగరం హైదరాబాద్ నగరమే. మేం పొరపాటు చేసాం. డ్రై జోన్ హైదరాబాద్ నగరమే కాబట్టి ఫార్మా అభివృద్ధి జరిగే ఆస్కారం ఎక్కువగా ఉంది కాబట్టి మళ్లీ ఇక్కడే పరిశ్రమలను నెలకోల్పుతామనే విషయాన్ని చెప్పడం జరిగింది.

(సభలో చప్పట్లు)

అధ్యక్షా, మొన్నీమధ్య హైదరాబాద్ నగరం నుంచి వెళ్లిన కొంత మంది పిల్లలు విశాఖపట్టణానికి వెళ్లడం జరిగింది. ఆ పిల్లలు ఇక్కడ ఉండలేం, త్వరగా మన ఇంటికి పోదాం పదండి అని తల్లిదండ్రులకు చెబుతున్నారంట. మన ఇల్లు విశాఖపట్టణలోనేనని వారు పిల్లలకు చెబుతున్నారంట. వాతావరణం సరిగా లేకపోవడం, అంటే చమట, ఉప్పుతో కూడుకున్న వేడి వాతావరణం విశాఖపట్టణానిది. నగరాన్ని ఆర్టిఫీషియల్‌గా చేస్తే మహా నగరంగా ఏర్పడదు. ప్రకృతి వరంతో నగరం ఏర్పడాలి. హైదరాబాద్ నగరం ప్రకృతి వరం. హైదరాబాద్ నగరంలో వేసవి కాలంలో పగటి ఉష్ణోగ్రత 45 డిగ్రీలు ఉంటుంది కానీ సాయంకాలానికి 28 డిగ్రీలకు పడిపోతుంది. చల్లటి వాతావరణం సాయంకాలం పూట మండు వేసవిలోకూడా ఉంటుంది. గండిపేట నీళ్లు.....

(అంతరాయం)

MADAM DEPUTY SPEAKER: Please co-operate with the Chair. మంత్రి గారు మీరు మాట్లాడండి ప్లీజ్.

శ్రీ ఈటల రాజేందర్: అధ్యక్షా, అందుకే ఎవరు వద్దన్నా, ఎన్ని రకాలుగా ప్రచారం చేసినా ఏమి జరగదు. మా ముఖ్యమంత్రి గారు పదే పదే ఒక మాట చెబుతుంటారు. డబ్బాలో గులకరాళ్లు వేసి శబ్ధం చేసినట్టుగా ఆ శబ్ధమే అక్కడ ఉంటుంది. కానీ ఇక్కడ నిజమే ఉంటుంది. కచ్చితంగా ఏనాటికైనా ఐటి నగరం హైదరాబాదే, ఏ నాటికైనా ఫార్మాసిటీ హైదరాబాదే, ఏనాటికైనా సినిమాసిటీ హైదరాబాదే. రేపొద్దున విద్యకు కూడా హైదరాబాద్ నగరమే ప్రథమంగా నిలుస్తుంది. అంతిమంగా నేను ఒక విషయాన్ని సభ దృష్టికి తీసుకురాదలిచాను. ఈమధ్యే నగరానికి వచ్చిన ఒక మిలిటరీ ఆఫీసర్, నగరానికి వచ్చి స్థిరపడిన ఒక ఐఏయస్ ఆఫీసర్ వాళ్లరాష్ట్రాలైన రాజస్థాన్, గుజరాత్‌లకు వెళ్లడానికి ఇష్టపడరు. ఆ మిలిటరీ ఆఫీసర్, ఆ ఐఏయస్ ఆఫీసర్ ఏది ఏమైనప్పటికీ హైదరాబాద్ నగరంలోనే నివాసం ఉండాలనుకుంటారు. ఒక మాజీ ఐఏయస్ ఆఫీసర్ శ్రీ లింగ్డో గారు హైదరాబాద్ నగరంలోనే స్థిర నివాసం ఏర్పరచుకున్నారనే విషయం అందరికీ తెలిసిందే. గతంలో ఎలక్షన్ కమీషనర్‌గా దేశానికి సేవలందించిన శ్రీ లింగ్డో వంటి మహనీయులు ఇవాళ హైదరాబాద్ నగరంలోనే ఉన్నారు. That is the beauty of Hyderabad.

అందుకే ఈ హైదరాబాద్ నగరానికి త్రాగునీటి అవసరాల కోసం రూ. 581.00 కోట్లు ఈ బడ్జెట్‌లో ప్రతిపాదించడం జరిగింది. మన హైదరాబాద్‌లో మెట్రోరైల్ నిర్మాణం పనులు చురుకుగా సాగుతున్నాయి. ఆ పనులు వేగవంతంగా జరుగుతున్న విషయం మీకు తెలిసిందే. 2016వ సంవత్సరంలో మెట్రో పనులు పూర్తయి మెట్రోరైలు పట్టాలెక్కుతుంది కాబట్టి బడ్జెట్‌లో రూ. 416.00 కోట్లను ప్రభుత్వం కేటాయించడం జరిగింది. హైదరాబాద్ నగరంలోని మురికివాడల అభివృద్ధి కోసం బడ్జెట్‌లో రూ. 250.00 కోట్లు కేటాయించడం జరిగింది. ఇకనేను పూర్తి లెక్కల్లోకి పోదలచుకోలేదు. ఫైనల్ కంక్లూజన్‌కు రాదలిచాను.

అధ్యక్షా, ఒకటి మాత్రం సత్యం. బడ్జెట్‌లో కేటాయింపులు, వాస్తవాలు ఎట్లా ఉంటాయనేది ఒకసారి గౌరవ సభ్యులు చూసుకోవాల్సి ఉంది. అది మొదటి అంశం. రెండవ అంశమేమిటంటే, ఏనాడైనా మీరు గతంలో మూడవ, నాలుగవ క్వార్టర్స్‌లో ప్రభుత్వ శాఖలకు నిధులిచ్చే సాంప్రదాయం ఉందా, మీరే చెప్పండి? మీరు తెలంగాణ ప్రభుత్వాన్ని నిలదీశారు. ఇంత లేటుగా బడ్జెట్ సమావేశాలను నిర్వహిస్తారా అని ప్రశ్నించారు. కానీ, ఆలస్యంగా బడ్జెట్‌సమావేశాలను ఎందుకు నిర్వహించుకోవాల్సి వచ్చిందో ఇప్పుడు అర్థమై ఉంటుందని నేను అనుకుంటున్నాను. తెలంగాణ ప్రజలకు ఒక విశ్వాసాన్ని, భద్రతను మా బడ్జెట్ కల్పించింది. అన్నమో రామచంద్రా అని అలమటించే తెలంగాణ ప్రజానీకానికి కచ్చితంగా బంగారు తెలంగాణ కలలు సాకారం చేసేది గా ఉంది మన బడ్జెట్. కానీ, మనం ప్రస్తుతం Third Quarterలో ఉన్నాం. Third, Fourth Quartersలో విడుదల అయ్యే ప్రభుత్వ నిధులను కచ్చితంగా నిర్ణయించుకున్న కాలంలోనే పనులు పూర్తిచేసేందుకు అవసరమైన కార్యాచరణను మా ప్రభుత్వం అవలంభిస్తుందనే విషయాన్ని సభ దృష్టికి తీసుకువస్తున్నాను. అందుకే గౌరవ ముఖ్యమంత్రి గారు మాకు ఒక మాట చెప్పారు. బడ్జెట్ సమావేశాలు పూర్తికాగానే ఏ జిల్లా మంత్రి ఆ జిల్లాలోనే ఉండాలి అని. ఏ నియోజకవర్గ ఎమ్మెల్యే ఆ

నియోజకవర్గంలోనే ఉండాలని వారు ఆదేశించారు. జలయజ్ఞాన్ని ధనయజ్ఞంగా మార్చి మొత్తం నిర్వీర్యం చేశారు గత పాలకులు. రోడ్ల పైన కార్లు వెళ్లే పరిస్థితి నేడు లేదు. అన్నింటినీ పెద్దయెత్తున నిర్మాణం చేసుకోవాల్సిన అవసరముంది. పాత పద్దతులను విస్మరించండి, కొత్త పద్ధతులకు శ్రీకారంచుట్టండి. అవసరమైతే యాభై టన్నుల బరువు కల్గిన వాహనాలు రోడ్లపైనే నడిచే పరిస్థితిని కల్పించాలని గౌరవ ముఖ్యమంత్రి గారు సంకల్పించారు. అవసరమైతే ప్రస్తుతమున్న ఎస్టిమేట్స్‌ను పెంచి పూర్తి స్థాయిలో రోడ్ల నిర్మాణం జరగాలని వారు సంకల్పించడం జరిగింది. ఆ దిశలో భాగంగానే రహదారులు మరియు భవనాల శాఖకు అదే విధంగా పంచాయతీ రాజ్ శాఖకు రోడ్ల నిర్మాణం విషయంలో, ఆయా శాఖలు కోరిన విధంగా నిధులు మంజూరు చేయడానికి అవసరమైన నిధులను బడ్జెట్‌లో ఈనాడు కేటాయించుకోవడం జరిగిందనే విషయాన్ని సభాముఖంగా తెలియజేస్తున్నాను.

అధ్యక్షా, మా పెద్దలు శ్రీ జానారెడ్డి గారు సభలో నుంచి లేచివెళ్లిపోయారు. మళ్లీ సభకు రాలేదు.

(అంతరాయం)

అన్నా, నిన్న మా రవీందర్ రెడ్డి గారు సభలో ఒకమాట చెప్పారు. దరఖాస్తు ఇచ్చి ఎన్నిరోజులైనప్పటికీ పనులు జరగవనే విషయాన్ని చెప్పడం జరిగింది. ఆంధ్రా మంత్రులు ఎలాగు పనిచేయరు కదా! కనీసం తెలంగాణ రాష్ట్ర మంత్రులైన మీరు దరఖాస్తును పరిశీలించి సత్వర చర్యలు తీసుకోకుంటే ఎట్లా, మీరు నిధులు ఇవ్వకపోతే ఎవరిస్తారన్నా అని మేం ఆనాడు జానారెడ్డి గారిని అడిగాం. గతంలో మేం కూడా అడిగాం. అడిగితే ఆనాడు కోటి రూపాయలిస్తామని ఆనాటి పాలకులు, పంచాయతీ రాజ్ శాఖ మంత్రిగా పనిచేసిన జానారెడ్డి గారు చెప్పేవాళ్లు. ఆ కోటి రూపాయలు నియోజకవర్గంలో ఏ మూలకు సరిపోయేవి కావు. ఆ డబ్బులు ఎవరికి ఏ విధంగా ఖర్చు చేయాలనేది కూడా తెలిసేది కాదు. మా సీనియర్ నాయకుడు ఈశ్వరన్న గారు కూడా నిధుల విషయమై ఆనాడు జానారెడ్డి గారిని సంప్రదించడం జరిగింది. మీరే నియోజకవర్గానికి నిధులు ఇవ్వకపోతే ఇంకెవరిస్తారని బతిమలాడారు. కానీ, ఇచ్చారా, లేదు. ఇవాళ జీవన్‌రెడ్డి గారు గౌరవ ముఖ్యమంత్రి గారి దగ్గరకు వచ్చారు. వారి మధ్య స్నేహసంబంధాలున్నాయనుకోండి. అది వేరే విషయం. జీవన్ రెడ్డి గారు గౌరవ ముఖ్యమంత్రి గారి ప్రక్కన కూర్చొని దరఖాస్తు ఇవ్వగా, జీవనన్నా నీవు కూడా దరఖాస్తు ఇవ్వాలా. ఏమి కావాలి నీకు అని చెప్పడం జరిగింది. గోదావరి నదిపై బ్రిడ్జి నిర్మాణం నిమిత్తం రూ.70.00 కోట్లు వెంటనే మంజూరు చేయడం జరిగింది. ఆ సందర్భంగా వారు ఆశ్చర్యచకితులైనారు. అందుకే దరఖాస్తులిచ్చి దండం పెట్టే సాంప్రదాయం మా ప్రభుత్వంలో ఉండదు. రోడ్ల నిర్మాణం విషయంలో అధికార పార్టీ సభ్యులు కావచ్చు, ప్రతిపక్ష పార్టీ సభ్యులు కావొచ్చు, అది హైదరాబాద్ కావచ్చు, ప్రక్కనున్న మెదక్ జిల్లాకు చెందిన సభ్యులు కావచ్చు..... రోడ్ల నిర్మాణం విషయంలో ఎవరు వచ్చినా వారికి ప్రభుత్వం నిధులు కేటాయించి కచ్చితంగా రోడ్ల నిర్మాణానికి పూనుకుంటుందనే విషయాన్ని ఈ సందర్భంగా తెలియజేస్తున్నాను.

అధ్యక్షా, మైనారిటీ సంక్షేమం గురించి మాట్లాడుకోవాలి. ఎస్సీ, ఎస్టీలను ఓటు బ్యాంకుగానే గత ప్రభుత్వాలు చూసేవి. మిమ్మల్ని మోసిందే ఆయా వర్గాల ప్రజలు. చివరకు మైనారిటీ వర్గాలను కూడా గత పాలకులు ఓట్ల కొరకే పలకరించారు తప్ప మరొకటి కాదు. వారి సంక్షేమానికి అనుగుణంగా ఏనాడు ఏ ప్రభుత్వాలు బడ్జెట్‌లో కేటాయింపులు జరపలేదనేది వాస్తవం. నేను గతంలో కూడా ఇదే సభలో చెప్పేవాడిని. పంక్చర్ దుకాణంలో కూడా మైనారిటీ వర్గాలకు చెందిన వాళ్లే ఉంటారు. ఇరానీ హోటల్స్‌లో చాయ్ కప్పులు కడిగే దగ్గర కూడా మైనారిటీ వర్గాలకు చెందిన నిరుపేదలే ఉంటారు. ఆనాడు నిజాం నవాబుకు వారసులై ఉండొచ్చు గాక, కాని, మైనారిటీ వర్గాల బతుకులు బాగుగా లేవని సభలో గొంతెత్తడంలో మనమే ముందున్నాం. గత ప్రభుత్వాలను ప్రశ్నించింది కూడా మనమే. ఇవాళ తెలంగాణ రాష్ట్రం ఏర్పడింది కాబట్టి మైనారిటీ సంక్షేమానికి గాను బడ్జెట్‌లో కేటాయింపులు విరివిగా జరపాలనే ప్రభుత్వ సంకల్పంతో ప్రస్తుత బడ్జెట్‌లో మైనారిటీ సంక్షేమానికి గాను రూ.1,033.00 కోట్లు కేటాయించడం జరిగింది. ఇది కేవలం ఆరంభం మాత్రమే.

అధ్యక్షా, తెలంగాణ రాష్ట్రం ఏర్పడితే నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలు మెరుగుపడతాయని ఎంతో ఆశతో యువత ఉంది. ఈ గడ్డ మీద పుట్టిన పిల్లలకు ఈ గడ్డలో ఉపాధి లభించడం లేదనే విషయాన్ని గతంలో చాలా సందర్భాల్లో వేల సార్లు ఈ సభలో గత పాలకులను ప్రశ్నించాం. ఈ గడ్డలో పుట్టిన ఉద్యోగాలు ఈ బిడ్డలకు దక్కడం లేదనే విషయాన్ని చాలా సార్లు చెప్పడం కూడా జరిగింది. "నీళ్లు నియామకాలు నిధులు" గురించి మేం చెప్పడం జరిగింది. కాబట్టి ఇవాళ మా గడ్డ మీద ఉన్న ఉద్యోగాలు మా బిడ్డలకే అందించే బాధ్యత ఈ ప్రభుత్వం మీద ఉంది. అందుకే తెలంగాణ రాష్ట్ర పబ్లిక్ సర్వీస్ కమీషన్‌ను త్వరలోనే ఏర్పాటు చేయబోతున్నాము. ఆ విషయమై ప్రభుత్వ నిర్ణయం ఇప్పటికే జరిగిపోయింది. త్వరలోనే ఛైర్మన్ నియామకం జరగబోతోంది. ఎవరూ ఊహించని పద్ధతుల్లో మా

నిర్ణయాలే మీకొక దిక్సూచిలాగా కనబడాలి. ప్రభుత్వం ఏం కాంక్షిస్తోంది, ఏ దిశగా ప్రభుత్వ అడుగులు ఉండబోతున్నాయనే వాస్తవాన్ని త్వరలోనే గ్రహించే పరిస్థితి కల్గుతుంది. కచ్చితంగా టిఎస్‌పిఎస్‌సిని ఏర్పాటు చేసుకుంటాం. ఇవాళ తెలంగాణ ఉద్యమంలో మా ఉస్మానియా విశ్వవిద్యాలయానికి చెందిన విద్యార్థులు, మా కాకతీయ విశ్వవిద్యాలయానికి చెందిన విద్యార్థులు, పాలమూరు విశ్వవిద్యాలయానికి చెందిన విద్యార్థులు, మహాత్మాగాంధీ విశ్వవిద్యాలయానికి చెందిన విద్యార్థులు, మా తెలంగాణ విశ్వవిద్యాలయానికి చెందిన విద్యార్థులు పాల్గొని తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుకు దోహదపడ్డారు. వారి మేలును ఏనాటికి మేం మర్చిపోం. ఆనాడు ఆంధ్రా పాలకులు, ఆనాటి ప్రభుత్వాలు, తెలంగాణ విద్యార్థులపైన రబ్బర్ బుల్లెట్లను పేలిస్తే, ఆనాడు హైదరాబాద్ నగరంలో టియర్ గ్యాస్‌ను వదిలితే, వాళ్లపై తిరగబడి మళ్లీ ఉద్యమం, పోరాటం చేసినటువంటి మా విద్యార్థుల శ్రమ వృథా కాలేదు.

2.15 మ. మళ్లీ యుద్ధం చేసిన బిడ్డలు మా విద్యార్థులు. అందుకే ఈ గడ్డమీద ఉన్న ఉద్యోగాలు కచ్చితంగా మా తెలంగాణ బిడ్డలకే ఇచ్చుకునే కార్యక్రమం చేపట్టబోతున్నాం. అంతేకాకుండా ఈ ప్రభుత్వానికి ఇంకొక అతి ముఖ్యమైన కార్యక్రమమున్నది. మానవ సంపద కలిగిన భారతదేశం గొప్ప దేశమని అంటారు. వెనుకటి కాలంలోఒక సామెత చెప్పేవారు. అది ఏమిటంటే పడమనాడు కన్న పిల్లలైనా ఉండాలి లేదంటే పడమనాడు సంపాదించిన ఆస్తి అయినా ఉండాలి అనేవారు. అంటే పిల్లలను కూడా ఆస్తి మాదిరిగా భావించేవారు. కుటుంబ సంపదను కూడా ఆస్తి మాదిరిగా భావించేవారు. కుటుంబానికి పిల్లలు బరువు కారు. 120 కోట్ల పైచిలుకు జనాభా ఉన్న చైనా ఎక్కడుంది? జనాభా మాత్రమే పేదరికానికి, వెనుకబాటుతనానికి, ఆకలికి కారణమంటే ప్రస్తుతం ప్రపంచంలో చైనా పరిస్థితి ఏమిటి? మనసుంటే మార్గముంటుంది. కాబట్టి మా ప్రభుత్వం మానవవనరులను క్వాలిటేటివ్‌గా తీర్చిదిద్దాలని భావిస్తున్నది. మా ముఖ్యమంత్రి గారూ అలాగే భావిస్తున్నారు. కాబట్టి పాఠశాలల్లో డ్రాపవుట్స్‌ను తగ్గించడానికి, కె.జి. నుంచి పి.జి. వరకు విద్యార్థులలోని టాలెంట్‌ను వెలికితీయడానికి ప్రయత్నిస్తున్నాం. ఎ.సి.మెకానిక్‌లుగా, డ్రైవింగ్‌లో యువతకు శిక్షణ ఇస్తున్నాం. వారికి పనిచేయాలని నిబద్ధత ఉంటే ఇరవై వేల రూపాయల నుంచి ముప్పై వేల రూపాయలవరకు వారు సంపాదించే అవకాశముంది. కాబట్టి వారికి ప్రభుత్వ ఖర్చులతో శిక్షణ కల్పించి వారికి ఉపాధి అవకాశాలు కల్పిస్తాం. గ్రామాలలో పాన్‌డబ్బాల దగ్గర, చౌరస్తాల దగ్గర నిర్వీర్యంగా ఉన్న యువశక్తికి ఉపాధి కల్పించి సమాజంలో గౌరవప్రదమైన స్థానం కల్పించేందుకు ప్రభుత్వం చర్యలు చేపడుతున్నది.

మా ముఖ్యమంత్రి గారు విద్యపై వెచ్చించే మొత్తాన్ని వ్యయం కింద చూపించవద్దని, పెట్టుబడిగా భావించాలని గత పద్నాలుగు సంవత్సరాలలో వందల సార్లు చెప్పి ఉంటారు. వారు ఎన్ని సంవత్సరాలుగా అడుగుతున్నారు, వారు ఇంతకు ముందు ఏ పాత్ర నిర్వహించి అడుగుతున్నారు? మా సహచర మంత్రి శ్రీ జగదీశ్వర్ రెడ్డి గారు ఇంతకు ముందు మాట్లాడుతూ ఆగస్టు నాటికి పూర్తవుతుందని భావిస్తున్నామని, అంతకంటె ముందు పూర్తయితే సంతోషమని చెప్పారు. మధ్యాహ్న భోజన పథకం వచ్చిన తరవాత గ్రామాలలోని తరగతి గదులు మసిబారిపోయాయి. గ్రామాలలోని పాఠశాలలకు ప్రహరీగోడలు లేకపోవడంతో అన్నం వండిన తరవాత వంచిన గంజి కోసం పందులు రావడంతో విద్యార్థులు వాటితో సావాసం చేసే దౌర్భాగ్యం వచ్చింది. పాఠశాలలకు తాగునీరు లేకపోవడంతోబాటు కంటిన్‌జెన్సీ ఉద్యోగులను రూ.1600లకు పనిచేపిస్తున్న చరిత్ర ఇప్పటివరకు ఉంది. కానీ కంటింజెన్సీ ఉద్యోగులను గత ప్రభుత్వం పర్మనెంట్ చేయలేదు. కంటిజెన్సీ ఉద్యోగులను పర్మనెంట్ చేస్తామని మేం హామీ ఇచ్చిన ప్రకారం అమలవుతుందని తెలియజేస్తున్నాను. కరీంనగర్ జిల్లాలో కొంత తప్పుడు సమాచారం అందించడంతో అక్కడ అమలుకాలేదు.

ఇపుడు ప్రపంచం మొత్తం గ్లోబల్ విలేజ్‌గా తయారైనది. తెలంగాణలోని విద్యార్థులను గొప్పగా తీర్చిదిద్దాలనే లక్ష్యంతో ఎన్ని వేల కోట్ల రూపాయలనైనా వెచ్చించి వారిని చదివించాలని ప్రభుత్వం సంకల్పించింది. తెలంగాణ రాష్ట్ర సమితి తెలంగాణ కోసం పోరాడితే నిజామాబాద్ జిల్లాలో మహాత్మా గాంధీ విశ్వవిద్యాలయం, మహబూబ్‌నగర్ జిల్లాలో పాలమూరు విశ్వవిద్యాలయం, తెలంగాణ విశ్వవిద్యాలయాలు వచ్చాయి. వాటికి నిధుల కొరతను అధిగమించడానికి విద్యాశాఖ మంత్రి గారు ఇటీవలే సమావేశం నిర్వహించారు. ఆ విషయం కూడా ముఖ్యమంత్రి గారి దృష్టిలో ఉంది. అన్ని విశ్వవిద్యాలయాలకు అవసరమైన నిధులను తప్పకుండా కేటాయిస్తాం, ఎటువంటి నిధుల కొరత లేకుండా చూస్తాం. గతంలో కడప జిల్లాలో యోగి వేమన విశ్వవిద్యాలయానికి రూ.127 కోట్లు కేటాయించి, తెలంగాణ విశ్వవిద్యాలయానికి తట్టెడు మట్టి కూడా పోయని పరిస్థితి గురించి మనమే ప్రశ్నించాం, పోరాడాం. అభివృద్ధిలో విద్య ప్రధాన భూమిక వహిస్తుంది. అంతిమంగా ఒక మాట చెబుతున్నాను. గతంలో మేం ప్రతిపక్షంలో ఉండి ప్రభుత్వాన్ని

ప్రశ్నించినపుడు అప్పటి ముఖ్యమంత్రి మాట్లాడుతూ మేం 95 శాతం తెల్ల రేషన్ కార్డులిచ్చాం, పెన్షన్ రూ.75 నుంచి రూ.200కు పెంచామని చెప్పారు. అభివృద్ధి అంటే అది కాదు. అభివృద్ధి అంటే ప్రతి వ్యక్తి తన కాళ్ల మీద తాను నిలబడే ధైర్యాన్ని, స్థైర్యాన్ని, సత్తాను నింపి పోటీ ప్రపంచంలో నెగ్గుకువచ్చేలా తీర్చిదిద్దడమే తెలంగాణ ప్రభుత్వ లక్ష్యం. అందుకు అవసరమైన ఎన్ని వేల కోట్ల రూపాయలైనా మేం కేటాయించుకుని ఖర్చు చేస్తాం. మనందరికీ ప్రమాదం పొంచి ఉందని గౌరవసభ్యులకు తెలుసు. మన ప్రభుత్వానికి వ్యతిరేకంగా చాలా కుట్రలు జరుగుతున్నాయి. ఆ కుట్రల పరంపర ఇంకా కొనసాగుతూ ఉంది. ఎపుడు కూడా కులం ప్రాతిపదికన, మతం ప్రాతిపదికన వ్యవస్థలను నిర్మించలేం. మానవత్వమే పునాదిగా వ్యవస్థలను నిర్మించాలి.

డా.బి.ఆర్. అంబేద్కర్ గారు భారతదేశానికి ప్రపంచంలో ఏ దేశానికి కూడా లేనటువంటి గొప్ప రాజ్యాంగాన్ని అందించారు. భారతదేశం స్వాతంత్ర్యాన్ని పొందిన 20 సంవత్సరాల తరవాత కులం లేని, మతం లేని వైవిధ్యభరితమైన గొప్ప వ్యవస్థ ఏర్పడుతుందని భావించారు. కానీ 20 సంవత్సరాలలో ఆ అసమానతలు తొలగిపోలేదు, దరిద్రం పోలేదు. ఇవాల్టికి కూడా ఆ పరంపర కొనసాగుతూనే ఉంది. తెలంగాణ ప్రభుత్వానికి రాజ్యాంగ స్ఫూర్తే గీటురాయి. అంబేద్కర్ అందించిన రాజ్యాంగం మేరకు మేం పదవీస్వీకార ప్రమాణం చేశామో, ఆ రాజ్యాంగం స్ఫూర్తిగా వారి కోరిక మేరకు అభివృద్ధిలో అన్ని వర్గాలవారిని పైకి తీసుకురావడమే మా ప్రభుత్వ లక్ష్యం. చాలా మంది చాలా రకాలుగా మాట్లాడుతున్నారు కానీ ఎవరు ఏమి మాట్లాడినా మా దృష్టి మూసీ నది పక్కనున్న గుడిసెల మీద ఉంది. తెలంగాణ ప్రజల కలలను సాకారం చేయడంలో మీరందరూ సహకరించండి. తెలంగాణ మన కళ్ల ముందే ఇంకా అభివృద్ధి చెందాలి. కేసీఆర్ గారు తెలంగాణ గురించి పోరాడుతుంటే ఇంకెక్కడి తెలంగాణ అని అవహేళన చేశారు. 26 మంది శాసనసభ్యులు మా పార్టీ నుంచి ఉంటే అపుడేమి జరిగిందో మీరు చూశారు. కానీ ఆరోజు కేసీఆర్ గారు గుండె నిబ్బరంగా ఉండాలని ఒక మాటన్నారు. తెలంగాణ నైపుణ్యం సంతరించుకుందని, పెర్రి తెలంగాణ, గుడ్డి తెలంగాణ కాదని వారు చెప్పారు. ఇవాళ కూడా అలాగే చెబుతున్నాం. ఈ ప్రభుత్వం పెట్టి ప్రభుత్వం, కుంటి ప్రభుత్వం కాదు, నైపుణ్యం సంతరించుకున్న తెలంగాణ ప్రభుత్వం. అంతే కాదు కుట్రలను, కుతంత్రాలను తొక్కిపడేసి ఈ దేశంలో 29వ రాష్ట్రంగా తెలంగాణ ఏర్పడింది. ఈ రాష్ట్రంలో సమగ్రాభివృద్ధి జరిగి దేశంలోనే ఆదర్శవంతమైన రాష్ట్రంగా ఏర్పడుతుంది. ఈ దిశలో సభ్యులందరూ సహకరించాలని మనసారా కోరుకుంటూ, ఈ అవకాశం కల్పించినందుకు మీకు ధన్యవాదాలు తెలుపుకుంటూ సెలవు తీసుకుంటున్నాను.

మేడమ్ డిప్యూటీ స్పీకర్: భట్టి విక్రమార్క గారూ, క్లారిఫికేషన్స్ సింపుల్‌గా, సూటిగా అడగండి. క్లారిఫికేషన్‌లో ఒకరికే అవకాశం వస్తుంది.

శ్రీ మల్లు భట్టి విక్రమార్క: గౌరవ ఆర్థిక మంత్రి రాజేందర్ గారు ప్రవేశపెట్టిన బడ్జెట్‌పైన ప్రధాన ప్రతిపక్షం నుంచి మాట్లాడే అవకాశం నాకిచ్చినందుకు ధన్యవాదాలు. మేం వ్యక్తం చేసిన సందేహాలను నివృత్తి చేస్తారని, మా ప్రశ్నలకు సమాధానాలిస్తారని ఆశించాం. హరీశ్‌రావు గారు సమాధానమిస్తారని నేను అనుకోవడం లేదు, రాజేందర్‌గారు ఇస్తారని అనుకుంటున్నాను. వారి రిప్లైలో సమాధానం కంటె ఊకదంపుడు ఉపన్యాసం ఎక్కువగా ఉంది.

(అంతరాయం)

హోం మంత్రి గారు వయసులో చాలా పెద్దవారు. వారి గురించి నేనేమీ మాట్లాడలేకపోతున్నాను. బడ్జెట్‌పైన చాలా సందేహాలు పెద్దలు జానారెడ్డిగారు వ్యక్తం చేశారు. వారు చెప్పినట్లుగా ప్రణాళికేతర బడ్జెట్ ఉత్పాదక రంగాలకు ఉపయోగపడదు కాబట్టి వారి ఆందోళన సహజమే. మా పార్టీ సభ్యులు ప్రధానంగా ప్రణాళికా బడ్జెట్ పైన మాట్లాడినది. మిగులు బడ్జెట్ రూ.301కోట్లు మాత్రమే ఉందని చెప్పాను. ప్రణాళికా బడ్జెట్‌లో వచ్చే ఆదాయవనరులు, మార్గాలలో అదొక మార్గమని చెప్పారు. ఆ విధంగా రూ.301కోట్లు మాత్రమే ఉందని మీ బడ్జెట్ ప్రసంగం పుస్తకంలో చూపించారు. నేను కొత్తగా చెప్పడం లేదు. వారు చెప్పిన దానిని తిప్పి నేను మరోలా చెప్పినట్లుగా చెబుతున్నారు కానీ నేను అలా చెప్పలేదు. ప్రణాళికా బడ్జెట్‌లో ఉన్న ప్రధాన నాలుగు మార్గాలలో ఒక మార్గంలో రెవిన్యూ మిగులుగా చూపించిన దానిలో రూ.301కోట్లు మాత్రమే ఉందని చెప్పాను. ఆ వివరాలపై మీకేమైనా సందేహాలుంటే ఆ పుస్తకాన్ని చూడవచ్చు. నన్ను ఇవ్వమంటే ఇవ్వడానికి నేను సిద్ధంగా ఉన్నాను.

తెలంగాణ రాష్ట్రం అనేకమంది త్యాగధనుల వల్ల ఏర్పడిందని చెప్పడంలో నాకెటువంటి సందేహం లేదు. అమరుడైన శ్రీకాంతాచారి అనే యువకుడు మా జిల్లాకు చెందిన వ్యక్తి. అటువంటి యువకులెందరో బలిదానాలతో ఏర్పడినది తెలంగాణ రాష్ట్రం.

(అంతరాయం)

అధ్యక్షా, వారు చెప్పిన వివరాలే నేను చెబుతున్నాను. నేను మాట్లాడుతుంటే వారికి వినే ఓపిక ఉండాలి.

శ్రీ టి. హరీశ్‌రావు (శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి)ః అధ్యక్షా, మూడున్నర గంటలకు గౌరవ ఆర్థిక మంత్రి గారు కౌన్సిల్‌కు వెళ్లి బడ్జెట్‌పైన సమాధానం చెప్పాల్సి ఉన్నది. నిన్న మీరు మీ పార్టీ నుంచి మాట్లాడే సభ్యులలో రెండవ సభ్యులైనప్పటికీ సుమారు గంటన్నర సమయం మాట్లాడారు. ప్రభుత్వం వైపు నుంచి మీకు ఎటువంటి ఆటంకం కలిగించడానికి ప్రయత్నం చేయలేదు. నేను కోరేదేమిటంటే మీరు అడగదలుచుకున్న క్లారిఫికేషన్‌లను నేరుగా అన్ని పార్టీలకు చెందిన సభ్యులు అడిగితే మంత్రి గారు సమాధానం చెప్పడానికి వీలుగా ఉంటుంది. కానీ మళ్లీ యథావిధిగా ఉపన్యాసాలు మొదలుపెడితే కౌన్సిల్‌లో ఇబ్బంది అవుతుంది. ఎలాగూ మళ్లీ అప్రాప్రియేషన్ ఉన్నది. మనందరం పద్దుల మీద చర్చ చేద్దామనుకుంటున్నాం. ఇంకేమైనా పూర్తి వివరాలు కావాలనుకుంటే పద్దుల మీద చర్చ జరిగినప్పుడు మీరు మీ అనుమానాలను అడిగితే గౌరవ మంత్రిగారు సమాధానం చెబుతారు.

2.30 మ.

శ్రీ మల్లు బట్టి విక్రమార్క : నేను, వారు మాట్లాడిన దాని నుండే కోట్ చేసి మాట్లాడుతున్నాను. అది కూడా వద్దు అంటె, రేపటి నుంచి మేము మాట్లాడేటటువంటిది కూడా చెప్పండి, అదే చెపుతాను.

మేడమ్ డిప్యూటి స్పీకర్ః అందరు సభ్యులు కూడా మాట్లాడాలి. కావున, భట్టివిక్రమార్క గారు క్లారిఫికేషన్స్‌లో మీరు విషయాన్ని సూటిగా అడగాలని కోరుతున్నాను.

శ్రీ మల్లు భట్టి విక్రమార్క : అధ్యక్షా, మీరు సమయం తక్కువగా ఉన్నదని చెబుతున్నందున నేను ఈ విషయంపై లోతుగా వెళ్లను. కానీ, భవిష్యత్‌లో తప్పకుండా అడుగుతాను. ఇంతకు ముందు మాట్లాడిన సందర్భంలో కొన్ని విషయాలను అడగటం జరిగింది. గత 5 నెలలుగా సింగరేణి నుంచి ఎంత బొగ్గు ఉత్పత్తి అవుతున్నది, ఉత్పత్తి అయిన బొగ్గును ఏం చేశారో చెబుతారని నేను ఆశించాను. కాంగ్రెస్ ప్రభుత్వాలు కొన్ని సంవత్సరాలుగా పనిచేస్తున్నప్పటికి కేవలం రూ.90కోట్లతో ఎస్‌సి కార్పోరేషన్ ద్వారా భూములను కొనిచ్చారని మీరు చెప్పడం జరిగింది. ఆ విషయం నిజమే. ఈ దేశంలో, ఈ రాష్ట్రంలో భూమి లేని దళిత, గిరిజనులకు భూములను పంపిణి చేయాలనే ఉద్దేశ్యంతో భూసంస్కరణల చట్టాన్ని తీసుకోరావడం, అదే విధంగా మీరు చెప్పినట్లుగా బ్యాంకుల జాతీయకరణ, ఇతరత్ర మొదలైన కార్యక్రమాల ద్వారా భూసంస్కరణల ద్వార దాదాపు రాష్ట్రంలో 9-10లక్షల ఎకరాల భూమిని పంపిణి చేయడం జరిగింది. దానితో బాటుగా ఇంకొన్ని కార్యక్రమాలు చేయాలనే భావించే కొన్ని కార్యక్రమాలను ఈ సభనుంచే చేపట్టాం.

జనాభా ప్రాతిపదికన ఎస్సీ సబ్‌ప్లాన్‌కు రూ.7,579.45 కోట్లు, ఎస్టీ సబ్‌ప్లాన్‌కు రూ.4,559.81 కోట్లు ప్రతిపాదించామని మీరు చెప్పడం జరిగింది. మీ ప్రభుత్వం ఆ విధంగా జనాభా ప్రాతిపదికన నిధులు కేటాయించే విధంగా, మీ ప్రభుత్వమే కాకుండా ఏ ప్రభుత్వం వచ్చిన జనాభా ప్రాతిపదికన నిధులు కేటాయించే విధంగా చట్టాన్ని, యూపిఏ చైర్‌పర్సన్ శ్రీమతి సోనియా గాంధీ గారి సూచన మేరకు, ఎస్సీ, ఎస్టీలపై ఉన్నటువంటి ప్రేమతో 13వ శాసనసభలో కాంగ్రెస్ ప్రభుత్వమే ఆనాడు ఉన్నటువంటి ఉమ్మడి శాసనసభ ద్వారా ఈ చట్టాన్ని తీసుకరావడం జరిగింది. మేము ఏర్పాటు చేసిన చట్టం ద్వారానే మీరు ఈ రోజు ఎస్సీలకు సబ్‌ప్లాన్ నిధి ద్వారానే 3ఎకరాలు భూమిని ఇస్తామని చెబుతున్నారు. సబ్‌ప్లాన్ నిధుల ద్వారా కాకుండా వేరే నిధులతో భూములేమైనా కొనే కార్యక్రమం ఏమైనా చేపడితే చెప్పాలని కోరుతున్నాను. మీరు ఈవిధంగా భూమిని కొనుగోలు చేయడానికి నిధిని సమకూర్చింది, చట్టాన్ని తీసుకువచ్చింది మా కాంగ్రెస్ ప్రభుత్వమే. మేము ఈ చట్టం తీసుకువచ్చిన తరువాత జరిగిన విషయాలన్ని కూడా మీకు తెలుసు. ఈ సభలో సమావేశాలు ఏవిధంగా జరిగాయో కూడా మీకు తెలుసు. ఆ తరువాత రాష్ట్ర విభజనకు సంబంధించి జరిగిన సంఘటనలు , గవర్నర్ పరిపాలన వచ్చిన విషయం కూడా మీకు తెలుసు.

మీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన, ఏ ప్రభుత్వం అధికారంలోకివచ్చినా ఈ నిధిని ఖర్చు పెట్టే విధంగా చట్టాన్ని తయారు చేసిచ్చాం. ఈ విషయాన్ని రాష్ట్ర ఆర్థికశాఖమాత్యులు ఒప్పుకుంటారని భావిస్తున్నాను. మీరు ఆశించేవి, ఊహించేవన్ని వాస్తవానికిచాలా దూరంగా ఉన్నాయని నేను, జానారెడ్డిగారు లెక్కలతో సహా చెప్పడం జరిగింది. ఆ విషయాలపై మీరేమైనా సమాధానం చెబుతారని ఆశించాను. కానీ, మీరు సమాధానం చెప్పేదానికన్నా వ్యంగాన్ని జోడించి మాట్లాడటం జరిగింది.

గిరిజనులకు 12 శాతం, మైనారిటీలకు 12 శాతం రిజర్వేషన్‌లు ఇస్తామని చెప్పడం జరిగింది. కానీ, ఇప్పుడు ఆర్థికశాఖ మాత్యులు గారు గిరిజనలకు జనాభా ప్రాతిపదికన 9శాతం రిజర్వేషన్‌లు ప్రతిపాదించామని చెప్పడం జరిగింది. గందరగోళంగా ఉన్న ఈ విషయంపై క్లారిటి ఇవ్వాలని కోరుతున్నాను. నిరుద్యోగుల కొరకు ఎన్ని లక్షల ఉద్యోగాలను మీరు సృష్టించబోతున్నారో ఈ సభకు

తెలియజేయాలని కోరడం జరిగింది. ఈ విషయాన్ని కూడా ఆర్థికమంత్రి దృష్టికి తీసుకువెళ్తున్నాను. చత్తీస్‌ఘడ్‌కు వెళ్లి వెయ్యి మెగావాట్ల విద్యుత్ కొనుగోలుకు అగ్రిమెంట్ చేసుకొని వచ్చామని చెప్పడం జరిగింది. అ విద్యుత్ మనకు ఎప్పుడు వస్తుంది. రాష్ట్ర ప్రభుత్వమే అక్కడ ప్లాంట్‌ను ఏర్పాటు చేస్తున్నదా? అక్కడ ఉత్పత్తి చేసే ప్లాంటు నుండి తీసుకుంటున్నదా? అసలు ఆ ప్లాంటు ఉత్పత్తి చేస్తున్నదా? ప్లాంటు ఉత్పత్తి చేస్తూ మధ్యలో నిలిపివేసిందా అనే సందేహాలు వెలుబుడుతున్నందున వీటికి సంబంధించిన సమాచారాన్ని ఇవ్వాలని అడగడం జరిగింది. ఆ అగ్రిమెంట్‌కు సంబంధించిన పత్రాలను శాసనసభ ముందు పెడతారని ఆశించాం.

ఈ నగరానికి శోభను సమకూర్చేటువంటి మెట్రోకు సంబంధించిన విషయాలు కూడా అడగడం జరిగింది. మెట్రోకు సంబంధించిన పనులకు రకరకాల ఇబ్బందుల తలెత్తున్న విషయం గురించి, ఈరాష్ట్ర ఖజానాకు ఉపయోగపడే భూములను కొంతమందికి ధారాదత్తం చేసేరనే విషయం ఈ రాష్ట్రంలోని అనేక రకాల మీడియాల ద్వారా విన్నాం. ఇవి రాష్ట్రానికి సంబంధించిన ఆస్తులు కాబట్టి రాష్ట్ర ప్రజానికి, ఈ సభకు తెలియాల్సిన అవసరమున్నందున ఆ సమాచార్ని మా దృష్టికి, సభకు అందిస్తే బాగుంటుందని కోరుకుంటున్నాను. కానీ, ఆ సమాచారాన్ని అందించలేదు. సమాజంలో ఉన్నటువంటి అంతరాలను తొలగించేందుకు కృషి చేస్తామని చెబుతున్న విషయాన్ని మేము ఆహ్వానిస్తూ మీరు తప్పకుండా ఆ దిశగా పనిచేయాలని కోరుకుంటున్నాను.

శ్రీ కె. చంద్రశేఖర్ రావు (ముఖ్యమంత్రి): అధ్యక్షా, మిత్రులు భట్టి విక్రమార్క గారు కొన్ని విషయాలు చెప్పారు. ఒక విషయాన్ని అందరం దృష్టిలో పెట్టుకోవడం మంచిది. కొత్త రాష్ట్రం ఏర్పడిన సందర్భంగా చాలా విషయాలు ఛిొషిచ్చిటు లో ఉన్నాయి. అవశేష ఆంధ్రప్రదేశ్‌కు మన రాష్ట్రానికి పంపకాల విషయంలో, కేంద్రం నుంచి వచ్చే నిధుల విషయంలో, ఇప్పటికి కూడా కొన్ని నిధులు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికే జమ కావడం జరిగింది. వీటన్నింటిని టీతింగ్ ప్రాబ్లమ్స్ అంటారు. పూర్తిస్థాయి అవగాహన, వందశాతం నిర్ధారణ రావడానికి మరో రెండుమూడు నెలల సమయం పడుతుంది. తరువాత వచ్చే బడ్జెట్ సమయానికి పక్కాగా క్లారిటి వచ్చే అవకాశమున్నది. ప్రొ.శ్రీ జి. ఆర్ .రెడ్డి గారు గతంలో ఫైనాన్స్ కమీషన్ అఫ్ ఇండియాకు అడ్వయిజర్‌గా పనిచేశారు. వారు తెలంగాణ బిడ్డ, మంచి ఆర్థికవేత్త, నిష్ణాతులు. వారి సలహాలు, సూచనలు తీసుకొని చేయవల్సిన పనులన్ని చేసి బడ్జెట్‌ను ఈ సభ ముందు పెట్టడం జరిగింది. రాబోయే రోజుల్లో టైమ్ ఈజ్ డైనమిక్ సిట్యుయేషన్ కాబట్టి పూర్తి స్థాయి అవగాహనతో ముందుకు పోయే ఆస్కారమున్నది.

భట్టి విక్రమార్క గారు అడిగినట్లుగా గిరిజనులకు 12 శాతం రిజర్వేషన్ విషయంలో 9శాతమే రిజర్వేషన్ అని చెప్పిన విషయమై వివరణ అడగడం జరిగింది. ఇప్పుడున్న వివిధ లెక్కల ప్రకారం ఎస్టీ జనాభా సుమారుగా మొత్తం జనాభాలో 10శాతంగా ఉన్నది. వాల్మీకి బోయలు అనే కులం ఉన్నది. వీటితో పాటు ఇంకో రెండుమాడు కులాలు, కాగిత లంబాడి అనే ఉపకులాలు కూడా ఉన్నాయి. వీరందరిని కలిపితే ఇప్పుడున్న ఎస్టీ జనాభా 12శాతంగా అవుతున్నందన 12శాతం రిజర్వేషన్‌గా చెప్పడం జరిగింది. ఈ మిగతా కులాలను చేర్చడానికి కమీషన్ కూడా అపాయింట్‌మెంట్ చేయబోతున్నాము, ఇప్పటికే సంప్రదింపులు కూడా జరిగాయి. మైనారిటీలకు, గిరిజనులకు ఇచ్చే రిజర్వేషన్ విషయంలో కమీషన్‌ను అపాయింట్ చేస్తున్నాం. ఆ కమీషన్ నుంచి వచ్చిన రిపోర్ట్‌ను తీసుకొని తమిళనాడు తరహాలో యాక్ట్‌ను తీసుకువచ్చి అమలు చేసే ఆలోచన ప్రభుత్వానికి ఉన్నది. ప్రస్తుత కమీషన్‌ను ఏర్పాటు చేయాలంటే ఆడిట్ సమస్యలుంటాయి. ప్రస్తుతం అధికారికంగా ఉన్న జనాభా లెక్కల ప్రకారమే మన నడుచుకోవాల్సిన అవసరం ఉంటుంది. ఉద్యోగాలెన్ని సృష్టిస్తారనే విషయంలో గతంలో ఇరవై,ముప్పై, యాభై లక్షల ఉద్యోగాలొస్తాయని చెప్పడం జరిగింది. మాటలు కోటలు దాటాయి కానీ, కాలు మాత్రం తంగేలు దాటలేని పరిస్థితి. ప్రభుత్వంలో వచ్చే ఖాళీల విషయంలో దాదాపు ఒక లక్ష ఉద్యోగాలు వస్తాయని తెలంగాణ యువత, మనం ఆశిస్తున్నాం.

కమలనాథన్ కమిటి ఇప్పటివరకు కూడా ఉద్యోగుల పంపిణి విషయాన్ని పూర్తి చేయలేదు. ఈ పంపిణిని చాలా తొందరగా చేయాల్సిన అవసరమున్నది. ఆ తరువాత ప్రభుత్వ రంగ సంస్థలైన మెగా కంపెనీస్ ఎలక్ట్రిసిటీ, సింగరేణి, RTC మొదలైన వాటిలో ఇంకా స్పష్టత రాలేదు. ఉద్యోగాల పంపిణి విషయమై ప్రధానమంత్రిగారికి చాలా సందర్భాల్లో ఉత్తరాలు వ్రాయడం జరిగింది. కమలనాథన్ కమిటి కూడా రిపోర్ట్ పంపించి ఉన్నారు. కేంద్ర సర్వీసుల విషయంలో స్పష్టత రాలేదు, రాష్ట్రంలో పనిచేస్తున్న ఉద్యోగుల పంపిణి విషయంలో కూడా స్పష్టత రాలేదు. ఒకసారి ఈ విషయాల్లో కొలిక్కి వస్తే, త్వరలోనే తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమీషన్‌ను కూడా అపాయింట్ చేయబోతున్నాము. ఉద్యోగుల పంపిణి పూర్తి కాగానే దానికి

సంబంధించిన అన్ని వివరాలు కూడా బయటకు వస్తాయి. రిక్రూట్‌మెంట్ కూడా చేయడం జరుగుతుంది.

ప్రైవేట్ రంగంలో గత ప్రభుత్వం హైదరాబాద్‌లో ఉన్నటువంటి IT దిగ్గజాల కోరికమేరకు ITIR — & Information Technology Investment Region ను ఏర్పాటు చేయడం జరిగింది. హైదరాబాద్, పరిసర ప్రాంతాలను IT రంగంలో పెట్టుబడులు పెట్టడానికి వీలైన ప్రాంతంగా గత UPA ప్రభుత్వం గుర్తించి, ఆర్డర్స్‌ను విడుదల చేయడం జరిగింది. ఆ ప్రాజెక్టుకు కావాల్సిన Infrastructure ఫండింగ్ కోసం ఆరు నుంచి పది వేల కోట్ల రూపాయలు ఇస్తామని చెప్పడం జరిగింది. ఆ రంగంలో వచ్చే ఉద్యోగాలు కూడా తప్పకుండా వస్తాయి. ఈ మధ్యనే విప్రో కంపెని అధినేత అజీజ్ ప్రేమ్ గారు నన్ను కలిసి మాట్లాడటం జరిగింది. వారు 5వేల అడిషనల్ ఉద్యోగాలను కల్పిస్తామని చెప్పడం జరిగింది. నేను ఆ విషయాన్ని వెల్‌కమ్ చేస్తూ కావల్సిన సపోర్ట్‌ను కూడా చేస్తామని చెప్పడం జరిగింది. టాటా కన్సల్టెన్సీ సర్వీస్ TCS దేశంలో పెద్ద సాఫ్ట్‌వేర్ సంస్థ. అంతర్జాతీయంగా కూడా పేరు ప్రఖ్యాతులు పొందిన సంస్థ. ఈ టిసిఎస్‌లో ఇప్పటికే 28వేల మంది పనిచేస్తున్నారు. ఆదిభట్లలో మరొక ఫెసిలిటిని కూడా కడుతున్నామని మరో 25వేల మందికి కూడా ఉద్యోగావకాశాలు కల్పిస్తామని చెప్పడం జరిగింది. ఆ సంస్థలో పని చేస్తున్న మహిళ ఉద్యోగుల కోసం ఒక పోలీస్ స్టేషన్‌ను ఏర్పాటు చేయమని కోరిన సందర్భంలో నేనే ప్రత్యేక చొరవ తీసుకొని మూడు రోజుల్లో పోలీస్ స్టేషన్‌ను ఏర్పాటు చేయడం జరిగింది. పెద్ద సంఖ్యలో ఉద్యోగాలు వస్తాయి. ఇంతాఅంతా అని డబ్బాకొట్టుకోవాల్సిన అవసరం మాకు లేదు. వచ్చిన అవకాశాలను ప్రతి సంవత్సరం తప్పకుండా సభ ముందు ఉంచుతాము.

చత్తీస్‌ఘడ్ నుంచి వచ్చే విద్యుత్ విషయంలో ఎటువంటి అనుమానం లేదు. భట్టి విక్రమార్క గారు చాలా మంచి విషయాన్ని లేవనెత్తారు. మన రాష్ట్రంలో సింగరేణి ఉన్నట్లుగానే వాళ్ల రాష్ట్రంలోని గనుల నుంచి వచ్చే బొగ్గు చాలా క్వాలిటీగా ఉంటుంది. చత్తీస్‌ఘడ్ రాష్ట్రంలో విద్యుత్ ప్లాంటును వేరే వాళ్లు ఏర్పాటు చేసుకోవాలంటే వాళ్లకి 30శాతం విద్యుత్‌ను ఇచ్చే విధంగా నిబంధనను ఆ రాష్ట్ర పెట్టుకోవడం జరిగింది. ఆ 30శాతం విద్యుత్‌ను అక్కడి ప్రతి ప్లాంట్ కూడా ఆ రాష్ట్ర ప్రభుత్వానికి ఇవ్వాల్సిందే. ఆ రాష్ట్రంలో వాడే విద్యుత్ చాలా తక్కువ. ఇప్పటికే వారికి విద్యుత్ సర్‌ప్లస్ కావడం జరిగింది. ఆ విషయం తెలుసుకొని నేను చత్తీస్‌గడ్ ముఖ్యమంత్రి రమణ సింగ్ గారితో నేను ఫోన్‌లో ప్రత్యక్షంగా మాట్లాడం జరిగింది. మేము జీ టు జీ కి మాత్రమే ఆంగీకరించాం. ప్రైవేట్ కంపెనీల ద్వారా కొనుగోలు చేస్తే సమస్యలు వస్తాయనే ఉద్దేశ్యంతో వారి వద్ద కొనుగోలుకు ఆంగీకరించలేదు.

PGCIL 9000 మెగావాట్ల సామర్థ్యం రెండు లైన్లను నిర్మిస్తున్నది. అంగుల్–పలాస ఈ లైను నార్త్ సైడుకు సంబంధించినది. ఈ లైన్ వచ్చే మూడునాలుగు నెలల్లో కమీషన్ అయ్యే ఆస్కారమున్నది. ఈ లైన్ 4,500మెగావాట్ల విద్యుత్‌ను క్యారీచేసే సామర్థ్యం ఉంటుంది. అదేవిధంగా మరో 4,500మెగావాట్ల విద్యుతను క్యారీచేసే సామర్థ్యం గల లైన్‌వార్థా – డిచ్‌పల్లి వరకు వేయడం జరుగుతుంది. డిచ్‌పల్లిలో 60 ఎకరాల భూమిని కూడా వారికి ఇవ్వడం జరిగింది. వార్థా–డిచ్‌పల్లి లైన్ ఒకటిన్నర సంవత్సర కాలంలో కమీషన్ చేస్తామని వారు చెప్పడం జరిగింది. అంగుల్–పలాస ఈ లైను మూడునాలుగు నెలల్లో కమీషన్ అయ్యే ఆస్కారమున్నదని చెప్పారు. ఈ రెండింటిలో ఏలైన్ ముందుగా పూర్తయితే దాని ద్వారా మన వెయ్యిమెగావాట్ల విద్యుత్‌ను తెచ్చుకుంటాం. విద్యుత్‌ను చత్తీస్ గడ్‌లోని మార్వా అనే జనరేషన్ స్టేషన్‌లో ఉత్పత్తి అయ్యే విద్యుత్‌లో గవర్నమెంట్ కంపెనీలకు విద్యుత్‌ను సరఫరా చేసిన తరువాత ప్రభుత్వం దగ్గర ఉన్నటువంటి వాటలోనుంచే కొనుగోలు చేశాం. కానీ, ప్రైవేట్ కంపెనీల నుండి కొనుగోలు చేయలేదు. ఆ విధంగా కొనుగోలు చేయాడాన్ని నేను ఆంగీకరించలేదు. చత్తీస్‌ఘడ్ ప్రభుత్వం నుంచే పవర్‌ను కొనుగోలు చేశాం. ఇది జి టు జి పద్ధతి ద్వారా కొనుగోలు చేయడం జరిగింది. ఈ విధానం చాలా transparent గా ఉంటుంది. MOU జరిగింది. PPA లు ఎంటర్ అవుతున్నాము. నాలుగైదు నెలల్లో విద్యుత్ మనకు వస్తది. పెద్దలు జానారెడ్డి గారు మాట్లాడినప్పుడు కూడా చెప్పడం జరిగింది. చాలా మందికి పవర్ ఏవిధంగా వస్తుందనే అనుమానాలు ఉండొచ్చు. అద్భుతాలు జరుగుతాయి. అద్భుతాలు మేము కలగని సృష్టించి చెప్పడం లేదు. ఈ రోజు ఉన్న పరిస్థితులలో రైతులకు 7 గంటలపాటు విద్యుత్‌ను ఇవ్వడానికి మన దగ్గర వెయ్యినుంచి పదిహేను వందల మెగావాట్ల కొరతలో మన రాష్ట్రం ఉన్నది.

వెయ్యిమెగావాట్ల సామర్థ్యం గల NTPC ప్రాజెక్ట్‌హుద్‌హుద్ తుఫాను వల్ల ఆగిపోవడం, అదే సమయంలో కొత్త గూడెంలో ఉన్నటువంటి 500 మెగావాట్ల సామర్థ్యం గల ప్రాజెక్టు ఆగిపోవడం వలన చాలా కొరత వచ్చి మనం శ్రీశైలం, నాగార్జున సాగర్ హైడల్ విద్యుత్ కోసం ఉపక్రమించడం జరిగింది. సింగరేణి మొదలు పెట్టిన 1,200 మెగావాట్ల ప్రాజెక్టులో ఆగస్ట్ 2015 నాటికి 600మెగావాట్ల

విద్యుత్ వచ్చే ఆస్కారం ఉన్నది. భూపాల పల్లిలో కూడా మరో 600 మెగావాట్ల విద్యుత్ కూడా అదే సమయానికి రావడం జరుగుతుంది. అదే సమయంలో సెంట్రల్ గవర్నమెంట్ షేర్ నుంచి మరో 300 యూనిట్లు రావడం జరుగుతుంది. 2015 లో జూన్‌జులై మాసం అయిపోయే వరకు 1,500మెగావాట్ల విద్యుత్ మనకు అందుబాటులోకి వచ్చే అవకాశం ఉన్నది. 2015 సంవత్సరాంతానికి మరో 600 మెగావాట్ల విద్యుత్ సింగరేణి నుంచి అందుబాటులోకి వచ్చే అవకాశమున్నది. ఆల్‌మోస్ట్ గా 2,000 మెగావాట్ల అడిషనల్ విద్యుత్ మనకు వచ్చే అవకాశమున్నది. దీనితో బాటుగా మొన్న తీర్మానం పాస్ చేసి కేంద్రానికి పంపాలనుకున్నది, ఆల్‌పార్టీస్ డెలిగేషన్‌గా మనము అనుకున్న విధంగా సభ ముగిసిన తరువాత ప్రధానమంత్రిగారి వద్దకు వెళ్దాం. కృష్ణపట్నం, హిందుజాలో వాటాలున్నాయి. పిపిఏల్లో ధర్మంగా మనకు రావాల్సిన వాటాను కూడా తెచ్చుకుందాం.

మన దగ్గర వచ్చే 1,800 మెగావాట్లల్లో వారికి 46శాతం వాటాను ఇవ్వాల్సి ఉన్నది. వారి దగ్గర వచ్చే 2,600 మెగావాట్లలో 54శాతం వాటా మనకు రావాల్సిఉంది. వీటన్నింటి ద్వారా మనకు అడిషనల్‌గా 2,600మెగావాట్ల విద్యుత్ 2015లో అందుబాటులో రానున్నది. కావున మన రైతుల పంటలు ఎండవు, సేఫ్‌గా ఉంటాయి. అదే సమయంలో చత్తీస్‌గఢ్ నుంచి కూడా వెయ్యి మెగావాట్ల విద్యుత్ కూడ మనకు వస్తుంది. మనం డేంజర్ జోన్ నుంచి దాదాపుగా బయటపడటం జరుగుతుంది.

BHEL దగ్గర 270 మెగావాట్ల సామర్థ్యం గల 4 యూనిట్లు ఉన్నాయి. ఇతర కంపెనీల కోసం తయారు చేసిన మెషీన్స్ వారి దగ్గర ఉన్నందున వారికి కాంట్రాక్ట్ ఇవ్వడం జరిగింది. BHEL రెండు సంవత్సరాల్లో ప్రాజెక్టును పూర్తి చేసి విద్యుత్‌ను ప్రొడ్యూస్ చేస్తామని చెప్పారు. నీరు పుష్కలంగా ఉన్నటువంటి గోదావరి నది ఒడ్డున మణుగూరు వద్ద 1,100 ఎకరాల భూమిని ఇవ్వడం జరిగింది. ఆ ప్రాజెక్టు పనులను కూడా వారు ప్రారంభిండం జరిగింది. వచ్చే రెండు సంవత్సరాల్లో సుమారు ఆ వెయ్యి మెగావాట్ల విద్యుత్ కూడా మనకు అందుబాటులోకి రానున్నది. బొగ్గు గనులను సుప్రీం కోర్టు క్యాన్సిల్ చేసినందున వేరే కంపెనీల కోసం తయారు చేసిన మెషిన్స్ BHEL వద్ద ఉండటం వల్ల మరో 1,200 మెగావాట్ల విద్యుత్ కూడా ఇస్తామని చెప్పడం జరిగింది. ఆ విషయంపై చర్చలు జరుగుతున్నాయి. BHEL ప్రొడ్యూస్ చేసే మరో 1,280 మెగావాట్ల విద్యుత్ కూడా రెండో సంవత్సరం ముగిసే వరకు మనకు వచ్చే ఆస్కారం ఉన్నది. మూడో సంవత్సరం ముగిసిలో జెన్‌కో నుంచి 600మెగావాట్ల విద్యుత్ వచ్చే ఆస్కారమున్నది. తెలంగాణాలో ఇప్పుడున్న 8,000 మెగావాట్లు కాకుండా అదనంగా వచ్చే ఈ రెండురెండున్నర వేల మెగావాట్లు, చత్తీస్‌ఘడ్ నుంచి వచ్చే వెయ్యి మెగావాట్లు, ట్రాన్స్‌కో, జెన్కో ప్రొడ్యూస్ చేసే పదివేల మెగావాట్లతో ఈ మొత్తం కలుపుకొని మన రాష్ట్రానికి 20,000 మెగావాట్లు విద్యుత్‌కు పైగా మన రాష్ట్రానికి అందుబాటులోకి రానున్నది. ఇవన్ని కలుపుకొని నేను చెప్పడం జరిగింది కానీ నేను కలలు కని ఏమీ చెప్పలేదు. ప్రాక్టికల్‌గా ఇది రాబోతుంది, జరిగితీరుతుంది. సింహాద్రి NTPC 4,000మెగావాట్లలో సింహభాగం కూడా ఇస్తామని చెప్పడం జరిగింది.

మెట్రోకు సంబంధించిన పనులు, భూములు విషయాలను మీడియాలో చూశామని భట్టి విక్రమార్క గారు చెప్పడం జరిగింది. మెట్రో కు సంబంధించిన విషయాలను కూడా మేమే బయటకు తేస్తున్నాము. మెట్రో పనులు, భూములకు సంబంధించిన భండారం కూడా బయట పడాలి. రేపు సాయింత్రం మెట్రో ఛైర్మెన్‌తో మీటింగ్ ఉన్నది. మెట్రోపై ఎవరికి కూడా ఎటువంటి అనుమానం అక్కరలేదు. మెట్రో కు సంబంధించిన భూములే కాకుండా రాయదుర్గం భూములు కూడా ఇతరులకు కట్టబెట్టారని చెప్పడం జరిగింది. కానీ, ఆ భూములను ఎవ్వరికి కట్టబెట్టలేదు, ఇంచు భూమి కూడా ఎవ్వరికి ఇవ్వలేదు. అవన్ని కూడా బటంగి, పనికిమాలిన ఆరోపణలు, తాడు,బొంగరం లేని ముచ్చట్లు. ఆ మాటల్లో ఒక్కటి కూడా నిజం లేదు. కొంత మందికి మేము తప్పులు చేయాలని ఉన్నది. కానీ, వాళ్ళ మా కాళ్ళ మొక్కిన మేము తప్పులు చేయం.

**2.45 ప.** అధ్యక్షా, కడుపు, నోరు దగ్గర పెట్టుకొని చాలా నిబద్ధతతో పని చేస్తున్నాం. ఆ విషయంలో రాజీ పడే ప్రశ్నే లేదు. మెట్రో భూములకు సంబంధించిన కాగితాలన్ని తెస్తాం. టిఆర్‌ఎస్ సభ్యులకు ప్రశ్న కూడా వేశారు. బహుశా, స్పీకర్ గారు ఆబ్జెక్ట్ చేశారోమో నాకు తెలవదు. ఆ ప్రశ్నను మేమే తెస్తున్నాం. ఆ విషయానికి, దానికి సంబంధించి చర్చ బ్రహ్మాండంగా చేద్దాం. మెట్రోకు ఏం ధోకా లేదండి, ఆన్‌టైమ్‌లోనే అవుతుంది. తెలంగాణా ప్రగతిని అడ్డుకోవాలనే పేపర్‌లో ఆవిధంగా రాశారు. ప్రపంచ వ్యాప్తంగా 200 మెట్రో పనులు జరుగుతున్నాయి. వీటన్నింటిలోను హైదారాబాద్ మెట్రో పనులు వేగంగా జరుగుతున్నాయి. మెట్రోవారు నన్ను అప్రోచ్ అయినప్పుడు హోంమంత్రి నాయిని నర్సింహా రెడ్డి , ఉపముఖ్యమంత్రి రాజయ్య, ఎక్సైజ్ శాఖా మంత్రి, జంట నగరాల నాయకులను, డిజిపి, పోలీస్ కమీషనర్ వీరందరిని పిలిపించి సమన్వయ పరిచి ల్యాండ్ అక్విజేషన్‌ని

లేటు చేయకుండా ఒక రూపాయి ఎక్కువైన చెల్లించి ఫాస్ట్‌గా చేయమని చెప్పడం జరిగింది. బ్రహ్మాండంగా పనులన్ని కూడా జరుగుతున్నాయి, సుభిక్షంగా ఉంది, ఎక్కడ కూడా పనులు ఆగిపోలేదు. ప్రపంచంలోనే నెం.1 స్థానంలో ఫాస్ట్‌గా ముందుకు పోతున్నది. అనుకున్న టైమ్‌లోనే మెట్రో పనులన్ని కూడా చేసి తీరుతాం.

మేడమ్ డిప్యూటి స్పీకర్ః బిజెపి సభ్యులు ముందుగా పరిమిషన్ తీసుకున్నారు. వారి తరువాత అందరిని మాట్లాడిస్తాం. లక్ష్మణ్ గారు మాట్లాడండి.

శ్రీ కె. జానారెడ్డిః అధ్యక్షా, గౌరవ ముఖ్యమంత్రి గారు ఎలక్ట్రిసిటి గురించి చాలా విషయాలు చెప్పినందుకు చాలా సంతోషం. ఇప్పటికైనా నేను లేవనెత్తిన అంశం, నేను చెప్పేదేమంటే, నేను ఏదైతే చెప్పానో అదే విషయాలు మీరు చెప్పారు. రెండుమూడు సంవత్సరాల్లో 2,600 మెగావాట్లు, ఇంకో 4 సంవత్సరాల్లో మరో 1,500 మెగావాట్లు, కేంద్రం నుంచి వచ్చే వాట, ఇప్పటికే 4వేల మెగావాట్ల విద్యుత్‌కు శంకుస్థాపన చేసినవి రన్నింగ్‌లో ఉన్నందున వాటిని సాధించడం ప్రధమ కర్తవ్యం. వీటన్నింటిని కలిపితే మనకు ఇమ్మీడియేట్‌గా న్యాయం జరుగుతది. NTPC నుంచి వస్తే ఇంకా సఫీషియంట్ అవుతాము. ఇదే విషయాన్ని నేను మీకు వివరించాను అదే విషయాన్ని మీరు వివరణ ఇచ్చారు. నేనిచ్చిన సొల్యూషన్ ఇదే, ఈ సొల్యూషన్‌ను కరెక్టని మీరు అంగికరించండి. నేను అద్భుతమని చెప్పిన విషయాన్ని మరొకసారి గుర్తుచేస్తున్నాను. మీ మాటల్లో 3 సంవత్సరాలల్లో 20వేల మెగావాట్ల విద్యుత్‌ను నిర్మాణం చేస్తామన్నారు. మీరు రికార్డుల్లో చూసుకోండి. ఇప్పుడు 15వేలున్నది, ఈ మూడు నాలుగు వేలు వస్తే ఇరవై వేలు అవుతదంటే అందులో అభ్యంతరమేమీ లేదు. ఇది మంచిది. కానీ, మీరు 20వేల మెగావాట్లు మా ప్రణాళిక, దానిని Construction చేస్తున్నామని అన్నారు. ఆ విషయానికి నేను అద్భుతమని అన్నాను. 3 సంవత్సరాల్లో 20వేల మెగావాట్లకు కట్టడమనేది అసాధ్యం. మీరు చెప్పిన ఆ నాలుగు వేలకు కృషి చేస్తే గట్టెకుతాము. మీరు ఎంత ప్రణాళిక వేస్తారో వేయండి. మూడేళ్లలో పదివేలు, ఇరవై వేలు, యాభైవేలు చేయండి. మూడేళ్లలో మీరు 20వేలు నిర్మాణం చేస్తామనే విషయంలో అద్భుతమైనదని, అసంభమని అన్నాను. మిగతా మీరు చెప్పిందంతా కూడా నేను చెప్పిందే. ఆ విషయాలను నేను ఆమోదిస్తున్నాను.

శ్రీ కె. చంద్రశేఖర్ రావుః అధ్యక్షా, జానారెడ్డిగారు వంద శాతం వాస్తవం చెప్పారు. జానారెడ్డి గారు మీరూ చూసుకోండి. నిజానికి నేనేమని చెప్పానంటే మొత్తం అంటే సోలార్ గానీ, చత్తీస్‌ఘడ్ నుంచి మనమడిగిన మరో వెయ్యి యూనిట్లు గానీ అన్నీ కలిపి మొత్తం 24వేల మెగావాట్లు ఈ టర్మ్ ఎండింగ్ వరకు అంటే..... నేనేమంటున్నానంటే ఉన్నవన్ని కలుపుకోని 24వేలంటున్నాను, కొత్తవేమీ కాదు. జానారెడ్డి గారు వాస్తవాలు తెలువాలని ఒక చిన్న మాట చెబుతాను. మనకు 6వేల మెగావాట్ల థర్మల్ విద్యుత్, సుమారు 2400 మెగావాట్ల పైచిలుకు హైడ్రో ఎలక్ట్రిక్ పవర్ సామర్థ్యం మన తెలంగాణాకు ఉన్నది. ఈ హైడ్రో పవర్ వర్షాలు భాగా పడితేనే మనకు వస్తుంది. స్టాండర్డ్ పవర్ మన 6వేల మెగావాట్లు గానే తీసుకుంటాం. 10నెలలుగా సీలేరు నుంచే వచ్చే విద్యుత్‌ను వారు కర్కషంగా తీసేసుకున్నారు. Existing మరియు ప్రొడక్షన్ రెండూ కలిపి 20వేలు దాటుతది. దాంతో మనం బయటపడుతామని చెప్పా.

శ్రీ కె. జానారెడ్డిః అధ్యక్షా, మూడేళ్లల్లో 20వేలు కడతామంటే, భారతదేశంలో ఎవరు చేయలేదని అది అద్భుతమని అన్నాను కానీ, ఇది చేస్తామంటే మేము కూడా సహకరిస్తాం, దానిని ప్రచారం చేస్తూనే ఉన్నాము.

శ్రీ కె. చంద్రశేఖర్ రావుః అధ్యక్షా, జానారెడ్డిగారికి ధన్యవాదములు. ఇప్పటికైనా వారు ఒప్పుకోవాలి అద్భతం కాదని, ప్రాక్టికల్‌గా పాసిబుల్ కాదని చెప్పి వారు ఒప్పుకున్నందుకు వారికి ధన్యవాదములు.

శ్రీ డా.కె. లక్ష్మణ్ః అధ్యక్షా, గౌరవ ముఖ్యమంత్రిగారు విద్యుత్ విషయంలో తెలంగాణా రాష్ట్రంలో రైతులు ఎవరైతే ఆందోళన చెందుతున్నారో వారందరికి వచ్చే జూన్ వరకు ఖచ్చితంగా 7 గంటలపాటు సరఫరా చేయడానికి విద్యుత్ ఉత్పత్తి అందుబాటులోకి వస్తుందని చెప్పడం జరిగింది. వచ్చే ఖరీఫ్ సీజన్ నాటికి రైతాంగానికి విద్యుత్ ఏడెమినిది గంటలు లభ్యమవుతుందనే భరోసా ఇచ్చినదానికి ఆచరణలో అమలుచేసే ప్రయత్నం చేస్తే సంతోషం. ఆర్థికమంత్రిగారు రూ.31వేల కోట్లను రాష్ట్రంలో టాక్స్‌ల ద్వారా సాధించికుంటామని చెప్పారు. కానీ, ఈ నాలుగుఐదు మాసాలలోనే రిజిస్ట్రేషన్, స్టాంప్ డ్యూటీలు తగ్గడాన్ని చూస్తూనే ఉన్నారు, కానీ వారు ఏవిధంగా సమకూరుస్తారనే భరోసా ఇవ్వాలి.

రెండో విషయం ప్రధానంగా గ్రామాల్లోకానీ, పట్టణాల్లో కానీ పేదలకు ముఖ్యంగా రెండుపడకల గృహాలపైన స్పష్టత రావాలి. ఈ సమయంలో ఎన్ని ఇండ్లను నిర్మాణం చేస్తాము, వాటి సేకరణ భూమి లభ్యత ఏవిధంగా ఉన్నది. ముఖ్యంగా ఆర్థికమంత్రి గారు విద్యా విషయంలో కూడా కేజీ నుండి పీజీ వరకు విషయంలో కూడా ఈసారి

విద్యా సంవత్సరం అయిపోయింది, ఇప్పటికే ప్రభుత్వ పాఠశాలల గురించి చర్చించాం, వచ్చే సంవత్సరానికి పటిష్టమైన ప్రణాళిక ప్రకారం ఏరకంగా నాణ్యమైన విద్యను పేదలందరికి అందుబాటులోకి తెస్తామనే విషయంలో స్పష్టత రావాల్సిన అవసరమున్నది. రెండోది సంక్షేమానికి పెద్దపీట వేస్తామని చెప్పారు. ఎస్సీ సబ్‌ప్లాన్‌కి రూ.7,500కోట్లు, ఎస్టీ సబ్‌ప్లాన్‌కు రూ.4,500కోట్లు కేటాయిస్తామనే విషయంలో కూడా స్పష్టత రావాల్సిన అవసరమున్నది. అదే విధంగా దళితులకు మూడెకరాల భూమి విషయం, అదే విధంగా ముఖ్యమంత్రి గారు గిరిజనులకు కూడా మూడెకరాల భూమి ఇస్తామనడం జరిగింది. దానికి కూడా ప్రణాళిక ప్రకారం ఈ సంవత్సరంలో ఎంతమందికి పంపిణీ జరుగుతందనే విషయంలో కూడా స్పష్టత రావాల్సిన అవసరమున్నది. వైద్యం విషయంలో, రాజీవ్ ఆరోగ్య శ్రీ విషయంలో కూడా పేదవాళ్లు చాలా ఆందోళన చెందుతున్నారు. ఈ విషయంలో కూడా స్పష్టత రావాల్సిన అవసరమున్నది. సంక్షేమం విషయంలో ఆర్థికమంత్రి చెప్పిన దాంట్లో 50శాతం ఉన్న బీసీల జనాభా విషయంలో మీరు ఇంతవరకు స్పష్టమైన ప్రణాళికను రూపొందించ లేకపోయారు.

3.00 మ. ఈ సభ ద్వారా గౌరవ ముఖ్యమంత్రి గారికి విజ్ఞప్తి చేస్తున్నాను - 50 శాతం జనాభా తెలంగాణా సాధించడంలో దిగ్విజమైన పాత్ర పోషించారు. బిసి, ఈబిసిలకు కళ్యాణలక్ష్మి వంటి పథకాల అమలు విషయంలో, వాళ్ల కులం పేరును చెప్పుకోడానికి కూడా సిగ్గుపడే సంచార జాతుల విషయంలో ఒక కమీషన్‌ను ఏర్పాటు చేసి వారి స్థితిగతుల గురించి ఒక పకడ్బందీ ప్రణాళికను తయారు చేసి, సామాజిక స్పృహ ఉన్న ముఖ్యమంత్రిగా ఖచ్చితంగా స్పందిస్తారని ఆశిస్తున్నాను. సామాజిక తెలంగాణా కోసం పోటు పడిన మాకు తగిన న్యాయం జరగలేదు, మొదటి బడ్జెట్‌లో కూడా అటువంటి దిశగా అడుగులు వేస్తున్నట్లు కనపడటం లేదని ఆ వర్గం వారు భావిస్తున్నారు. మెదక్, ఆదిలాబాదు మొదలైన జిల్లాల బీడీ కార్మికులకు రూ.1000లు భృతి కల్పిస్తామని ముఖ్యమంత్రిగారు చాలా సందర్భాల్లో చెప్పారు. కానీ, బడ్జెట్‌లో ఈ విషయమై ఎటువంటి ప్రస్తావన లేదు, నిన్న కూడా కొందరు కార్మికులు మమ్మల్ని కలిసి ఆ విషయం అడిగారు. అదే విధంగా నిజాం చెక్కర ఫ్యాక్టరీకి సంబంధించిన కార్మికుల గురించి కూడా ప్రస్తావన రాలేదు, ఆరోగ్య భద్రతకు సంబంధించి నగదు రహిత వైద్యానికి సంబంధించి కొన్ని ప్రయివేటు హాస్పిటల్స్‌తో అనుసంధానం లేదని ఉద్యోగులు ఆందోళనలో ఉన్నారు. కాబట్టి ముఖ్యమంత్రిగారు సభలో ఉన్నారు, కాబట్టి పై విషయాలపై సహృదయంతో స్పందించాలని కోరుతున్నాను.

శ్రీ కె. చంద్రశేఖర రావు : అధ్యక్షా, ఫైనాన్స్ మినిస్టర్‌గారు భోజనం చేసి మరలా కౌన్సిల్‌కు కూడా తప్పనిసరిగా వెళ్లాలి కాబట్టి అంశాల వారిగా క్లుప్తంగా ఉంటే బాగుంటుంది, కాబట్టి సభ్యులు ఆ విధమైన సహకారాన్నందించాలని కోరుతున్నాను. గౌరవ సభ్యులైన డా.కె. లక్ష్మణ్ గారు మంచి అంశాలు లేవనెత్తి, క్లారిఫికేషన్ కోరారు. రెండు గదుల బెడ్ రూము గృహ నిర్మాణాన్ని నూరు శాతం నిర్మించి ఇస్తాం, అందులో అనుమానం లేదు. ఈ సంవత్సరం తక్కువ నిధులు కేటాయించుకున్నాం, నియోజకవర్గానికి, టౌన్‌ల వారీగా ఒకటి చొప్పున ప్రయోగాత్మకంగా నిర్మాణం చేపట్టే విషయమై అందిరితో కలిసి ఒక నిర్ణయానికి వద్దామనుకున్నాం. కానీ, అందులో పెద్ద కుంభకోణం జరిగింది. ఆ విషయమై నివేదికను బట్టి సిబిఐకి దాన్ని అప్పగిస్తే ఎంతమందిని జైళ్లల్లో పెట్టవలసి వస్తుందో అర్థం కావడంలేదు. కనుక దానిపై మనందరం కలసి ఒక నిర్ణయం చేయవలసి ఉంటుంది. శాసన సభలోకి సదరు సిఐడి నివేదికను, గత ప్రభుత్వంలో డిపార్ట్‌మెంట్ వారు చేసిన విచారణ నివేదిక కూడా ఉంది, కాబట్టి దాన్ని మనం ముందు పెట్టుకొని అందరం కలిసి ఒక నిర్ణయం చేద్దాం. శాసన సభ ముగిసిన తరువాత మిగిలిన సమయంలో అందరూ అందుబాటులో ఉంటారు, కాబట్టి పలుమార్లు సమావేశాలు నిర్వహించుకొని అందురు ఇచ్చే సూచనల మేరకే ప్రభుత్వం ఒక నిర్ణయం తీసుకుంటుందని మనవి చేసుకుంటున్నాను.

కెజి నుంచి పిజి వరకు ఉచిత విద్య గురించి సభ్యులు అడిగారు, ఇది ఒక రాత్రిలో చేసే కార్యక్రమం కాదు. అకడమిషియన్స్ మీటింగును ఏర్పాటు చేస్తామని మొన్ననే మీకు చెప్పాను, అది ప్రారంభమవుతుంది. సింపోజియమ్స్ స్టడీ చేయడానికి, కొన్ని ఇతర ఖర్చులకు మినిమమ్ బడ్జెట్‌ను మాత్రమే కేటాయించుకున్నాం, కానీ ఇది పూర్తి బడ్జెట్ కాదు. ఇది జాగ్రత్తగా ముందడుగు వేయాల్సిన అంశం. రాబోయే విద్యా సంవత్సరానికి ప్రారంభించాలా, ఏ స్థాయి వరకు వెళ్లాలి అనే విషయం అందరం కలిసి నిర్ణయం తీసుకుందాం. మూడెకరాలకు సంబంధించి పెద్దలు జానారెడ్డిగారు కూడా చెప్పారు, పేదలకు ఇచ్చే భూముల విషయంలో సభ్యులు శ్రీ ఈటల రాజేందర్‌గారు వ్యతిరేకంగా ఏమీ చెప్పలేదు. ఈ దేశంలో ల్యాండ్ సీలింగ్ తెచ్చిన ఘనత ఇందిరాగాంధీ గారిదే, అది ఒక చరిత్రాత్మక నిర్ణయం, దాన్ని ఎవరూ కాదనలేరు, వక్రీకరించలేరు. భూసంస్కరణలు తెచ్చి, రాజభరణాలు రద్దు చేసింది ఇందిరాగాంధీగారే. చరిత్ర, భూప్రపంచం ఉన్నన్ని రోజులు ఆ ఘనత ఇందిరాగాంధీ గారికే దక్కుతుంది, దాన్ని ఎవరూ మార్చలేరు. పేదలకు ఖచ్చితంగా అసైన్

చేశారు, అందులో చాలా అన్యాక్రాంతమయ్యాయి, అందులో Multy dimensional problem ఉంది అది వేరే అంశం. అయినప్పటికీ దళితులకు ఇచ్చిన భూములు దళితుల దగ్గర పూర్తిగా లేవు, ఆ అంశాన్ని కూడా మనం అఖిలపక్ష భేటీలో మనస్ఫూర్తిగా మాట్లాడుకుందాం. ఇంతకు ముందు రాష్ట్రంలో జరిగిన అసైన్‌మెంట్ చాలా అశాస్త్రీయంగా ఉంది. భూమి ఇచ్చేటప్పటికి ఒక ఎకనమికల్ యూనిట్ ఉండాలి. నేను పుట్టిన ఊరు చింతమలక గ్రామంలో 90 ఎకరాల భూమి చాలా కాలం క్రితం ఇచ్చారు. దాన్ని 136 మందికి పట్టాలిచ్చారు, అందులో ఒక దారి కూడా తీయకుండా చాలా అశాస్త్రీయంగా చేశారు. కాబట్టి దళితులకు, బిసిలకు ఉపయోగపడుతుందని ఇచ్చిన భూమి ఎకనమికల్‌గా వారికి ఉపయోగపడటం లేదు. మూడు ఎకరాలను తీసుకురావాలని, కమతాల ఏకీకరణ చేయాలని, ఇంతకుముందున్న అశాస్త్రీయతను తొలగించడానికి ఒక గొప్ప ప్రయత్నమిది. ఈ విషయంలో రాజేంద్రగారు సమాధానం సంతృప్తికరంగానే చెప్పారు. ఈ పథకం నిరంతరం జరుగుతుంది. ఈ బడ్జెట్‌లో రూ. 1000 కోట్లు మాత్రమే కేటాయించుకున్నాం. అందులో ఒక ఎకరా ఉన్న రైతులకు రెండు ఎకరాలు సమకూరుస్తాం, ఒకటిన్నర ఎకరా ఉంటే మరొక ఒకటిన్నర ఎకరా చేస్తాం. అలాగే రెండు ఎకరాలు ఉన్న వారికి మరొక ఎకరా ఇస్తాం. ఈ విధంగా మూడు ఎకరాల కమతం తయారు కావాలనే లక్ష్యం ఉంది. ప్రతి మూడు నెలలకు ఒకసారి నివేదికను తెప్పించి రైతులు దున్నుతున్నారా లేదా, లేకపోతే కబ్జాలో ఉందా, దాన్ని పరాయివాళ్లు కొట్టేశారా అనే విషయాలను తెలుసుకోవడానికి ఒక ఎవాల్యుయేషన్ చేసే మెకానిజాన్ని డెవలప్ చేస్తాం. ఎస్సీ పద్దు వచ్చినప్పుడు దానిపై సమగ్రంగా చర్చిద్దాం. అది చాలా మంచి పథకం, సభ్యులందరూ దానికి సహకరిస్తారని నాకు విశ్వాసం ఉంది. దాంతోపాటుగా ఒక సంవత్సరం పాటు రైతుకు అవసరమయ్యే పెట్టుబడి కూడా ప్రభుత్వమే ఇవ్వాలని నిర్ణయం తీసుకున్నాం. దాన్ని ఖచ్చితంగా అమలు చేస్తాం. దళితులకంటే యంబిసిల పరిస్థితి ధారుణంగా ఉంది. గతంలో నేను, కృష్ణయ్యగారు కూర్చొని మాట్లాడినప్పుడు ఆ విషయాలు చర్చకు వచ్చాయి. సంచారజాతుల దయనీయమైన పరిస్థితులపైన ఒక పుస్తకం రాసారు. ఖచ్చితంగా వంద శాతం వారి సమస్యలు అడ్రెస్ కావలసిన అవసరం ఉంది. చాలామంది బిసిలలో వృత్తి పని కూడా కోల్పోయిన వారున్నారు. పరిణామ క్రమంలో మనం ఏమి చేయలేక కోల్పోతున్న వృత్తులు కొన్ని ఉన్నాయి, ప్రభుత్వం చేయూతనిస్తే ఆదరణ పొందే వృత్తులు కొన్ని ఉన్నాయి. బిసిల జనాభా 50 శాతం ఉన్నమాట వాస్తవమే. వారికి అన్యాయం జరుగుతున్న మాట కూడా వాస్తవమే. ఎందుకంటే, బిసిలకు జరుగుతున్న పరిస్థితుల దృష్ట్యా ఒక వ్యక్తిగా నేను సంతృప్తి చెందడం లేదు. అంతా కలిసినప్పుడు బిసిల ప్రణాళిక కూడా పెద్దగానే కనపడుతుంది. బిసిలకు ఉపయోగకరంగా కొన్ని ప్రయత్నాలు చేస్తున్నాం. డ్రిప్ ఇరిగేషన్‌లో సబ్సిడీలు పెట్టాం. బిసిలకు ఇంతకుమునుపు రిజర్వేషన్ లేదు. నేను పట్టుబట్టి రిజర్వేషన్ చేయించాను. ఎస్సీ వర్గాలకు, ఇతర వర్గాలకు 80 శాతం, బిసిలకు 90 శాతం పెట్టాం, దానికి సంబంధించి ప్రయత్నాలు జరుగుతున్నాయి. అన్ని పార్టీల బిసి ఎంపి, ఎంఎల్‌ఏలతో త్వరలోనే ఒక సమావేశాన్ని శాసన సభలోనే ఏర్పాటు చేసుకుందాం. ప్రభుత్వం వద్ద ఉన్న సమాచారాన్ని సమావేశం ముందుంచుతాం, సమావేశానికి ఛీఫ్ సెక్రటరీలను, సెక్రటరీలను కూడా హాజరవ్వాలని కోరుదాం. బిసి ప్రణాళిక రూపకల్పనలో మీరందరూ దయచేసి సూచనలివ్వండి, ఆ విషయంలో కాంక్రిటైజ్డ్‌గా ఒక నిర్ధారణకు వద్దాం. కళ్యాణ లక్ష్మిని ఎక్స్‌టెండ్ చేయమని అంటున్నారు, ఇంతకు ముందు ఈ పథకం లేదు, ఆడపిల్లలు పుట్టగానే చంపేస్తున్నారు, ఇందులో రక రకాల ఇబ్బందులున్నాయి. గతంలో కాంగ్రెస్ ప్రభుత్వంలో బంగారుతల్లి పథకాన్ని తెచ్చారు. ఢిల్లీలో లాడ్లీ అనే పథకం తెచ్చారు. వివక్షతనేది తగ్గాలనేది ప్రభుత్వాల లక్ష్యంగా ఉంది. కాబట్టి కళ్యాణ లక్ష్మి అనే పథకాన్ని ముందుగా ఎస్సీ, ఎస్టీ వర్గాలకు ప్రవేశపెట్టాం. షాదీ ముబారక్ పథకం క్రింద ముస్లింలకు కూడా కేటాయించాం. ప్రస్తుతం పెళ్లిళ్ల సీజను ప్రారంభమవుతుంది, కనుక ప్రభుత్వం ఎంత ఖర్చు భరించాల్సి వస్తుందో ఒక అంచనాకు వద్దాం. మనం తెలంగాణాలో పథకం ప్రారంభించాం, దానికి సంబంధించి ఎక్కడా స్టాటిస్టిక్స్ లేవు, ఒక సంవత్సర కాలంలో వివిధ వర్గాల నుంచి ఎన్ని పెళ్లిళ్లు జరుగుతాయో మనం గమనిస్తే, దాన్ని బట్టి మనం ఒక అంచనాకు రావొచ్చు. మన వద్ద సంఘం సాక్షిగా వివాహాలు జరుగుతాయే తప్ప, రిజిస్టరు ఆఫీసు వద్దకు వెళ్లే పరిస్థితులు ఉండవు, అందరూ పెళ్లిని రిజిస్టరు చేసుకోరు. కాబట్టి మేము ఒక అంచనాతోనే బడ్జెట్‌ను ఏర్పాటు చేశాం తప్ప వేరే విధంగా కాదు. ఒక సారి కళ్యాణ లక్ష్మి అమలైతే ప్రభుత్వం ఎంత ఖర్చు భరించాల్సి వస్తుందన్న అంచనాకు వస్తాం, కాబట్టి దాన్ని బట్టి బిసి వర్గాల్లో ఎన్ని పెళ్లిళ్లు జరుగుతాయనే అంచనాకు వచ్చే ఆస్కారం ఉంటుంది. నేను పేద ఇంటి ఆడబిడ్డ పెళ్లి చేయాలంటే ఎంత ఇబ్బందులుంటాయో నాకు కూడా తెలుసు ఎందుకంటే నాకు తొమ్మిది మంది అక్కయ్యలు, వారి పెళ్లి చేసినప్పుడు నా తల్లిదండ్రులు ఎంత బాధపడ్డారో నేను చూశాను. కాబట్టి ఇందులో ఎలాంటి దురుద్దేశ్యం

లేదు లక్ష్మణ్‌గారు, రానున్న నాలుగు నెలలు గడవనీయండి, దాని అంచనాను బట్టి బిసి వర్గాలకు కూడా వర్తింపజేయడానికి నాకు ఎలాంటి అభ్యంతరం లేదు.

బీడి కార్మికుల విషయాన్ని కూడా మీరు లేవనెత్తారు, వారికి రూ.1000 అదనపు భృతి ఇస్తామన్నాం. దాన్ని అమలుచేయడానికి ప్రయత్నాలు జరుగుతున్నాయి, సంబంధిత ఫైలు పెద్దలు ఆర్థిక మంత్రిగారి వద్ద ఉంది, కార్మికుల సంఖ్య కోసం విచారణ జరుగుతున్నది. పెన్షన్లు, రేషన్ కార్డులు ఇచ్చేవరకూ వారికి ఇవ్వమని చెప్పాం, కాబట్టి ఆ పంపిణీ పూర్తవగానే బీడి కార్మికులకు తప్పనిసరిగా రూ.1000 లు అదనపు భృతి ఇస్తాం. ఉద్యోగస్తులకు ఆరోగ్య కార్డులిస్తామని చెప్పాం. లక్ష్మన్ గారు ఏదైనా చెప్పినప్పుడు ఒక రాత్రిలోగా పూర్తవదండి. ఆ పథకం సెటిల్ కావడానికి సమయం పడుతుంది. మొదలే మనకు అధికారుల కొరత ఉంది, ఉన్న వారితోనే పని జరుపుతున్నాం. స్కీము సెటిల్ అయ్యి నూరు శాతం పని జరగాలంటే definitely it takes time. ఉద్యోగ సంఘాల, అధికారులందరి సహకారం తీసుకోవాలి, ప్రభుత్వం సదుద్దేశ్యంతోనే పథకం పెట్టింది, సదుద్దేశ్యంతోనే దాన్ని అమలు చేస్తుంది, దానికి వెనుకపోయేదేమి లేదు.

శ్రీ ఆర్. కృష్ణయ్య : అధ్యక్షా, ఈ బడ్జెట్‌లో చాలా మంచి అంశాలకు ప్రాధాన్యత ఉన్నా కూడా 52 శాతం జనాభా ఉన్న బిసిలకు అతి తక్కువ బడ్జెట్ కేటాయించారు. రూ.2022 కోట్లు అనేవి బిసిల అవసరాలకు ఏ మాత్రం సరిపోదు. ఎందుకంటే గతంలో కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో రూ.2.8 కోట్ల బడ్జెట్ కేటాయించారు. కొత్త ప్రభుత్వంలో దాదాపు మూడు శాతం నుండి నాలుగు శాతం వరకు పెరుగుతుందని ఆశించాం. కనుక గౌరవ ముఖ్యమంత్రిగారు దీన్ని రివైజ్ చేయాల్సిన అవసరం ఉంది. బిసిలకు చాలా తక్కువ బడ్జెట్ ఇచ్చారని గ్రామ స్థాయిలో చర్చజరుగుతుంది. బిసిలు భారత దేశ ఉత్పత్తిలో కానీ, రాష్ట్ర ఉత్పత్తిలో గానీ భాగస్వాములుగా ఉన్నారు. మంగలి పని చేశారు, బట్టలు ఉతికారు, వడ్రంగిపని మొదలగు చేతి వృత్తులు, కుల వృత్తులతోటి కొన్ని వేల సంవత్సరాలు ఈ సమాజాన్ని నడిపించారు. ఆ కుల వృత్తులకు ఈ బడ్జెట్ ఏ మాత్రమూ సరిపోదు. బిసిలల్లో అత్యంత వెనుకబడిన కులాలున్నాయని ముఖ్యమంత్రిగారే స్వయంగా ఒప్పుకున్నారు. అనేక సంచార జాతుల వారున్నారు, కాబట్టి వారందరి అభివృద్ధికి తప్పనిసరిగా కేటాయింపులు పెంచాల్సిన అవసరముంది.

3.15 మ. ఈ విషయాన్ని గౌరవ ముఖ్యమంత్రి గారే స్వయంగా ఒప్పుకున్నారు. బీసీల్లో అత్యంత వెనుకబడిన కులాలున్నాయి. చాలా పేదవారు ఉన్నారు. సంచార జాతులు, బిక్షాటన చేసే కులాలు కూడా బీసీ వర్గాల్లో ఉన్నారు. కాబట్టి వారి సంక్షేమానికి, అభివృద్ధికి గాను తగు రీతిలో బడ్జెట్‌లో కేటాయింపులు చేయాల్సి ఉంది. అదే విధంగా బీసి ఫెడరేషన్లు చాలా ఉన్నాయి. బీసీల్లో దాదాపు పధ్నాలుగు, పదహేను ఫెడరేషన్లు ఉన్నాయి. విశ్వబ్రాహ్మణ, వడ్డెర, రజక, నాయిబ్రాహ్మణ, సగర, ఉప్పర వంటి ఫెడరేషన్లకు గాను ప్రస్తుత బడ్జెట్‌లో కేటాయించిన మొత్తం కేవలం 6.25 శాతం మాత్రమే ఉంది. కానీ, ఆ కేటాయింపులు ఏమాత్రం సరిపోవు. ఫెడరేషన్ల ఏర్పాటు ముఖ్యోద్దేశం ఏమిటంటే, ఆయా కులాలకు ఆయా ఫెడరేషన్ల ద్వారా ప్రత్యేక శ్రద్ధ కనబర్చి బడ్జెట్ ఎక్కువ కేటాయిస్తే ఆ కులాలు అభివృద్ధి చెందుతాయి. ఈ విషయాన్ని అందరూ గ్రహించాల్సిన అవసరముంది. బీసి కార్పొరేషన్ ద్వారా ఫెడరేషన్లకు అవసరమైన నిధులను గతంలో ఇచ్చే సాంప్రదాయం ఉండేది. రాను, రాను వాటిపైన దృష్టి సారింపు తక్కువైంది. ప్రభుత్వం దృష్టిని ఫెడరేషన్ల పైన కేంద్రీకరించడం లేదు. ఫెడరేషన్ల ద్వారానే ఆయా వర్గాల ప్రజలకు అభివృద్ధి జరుగుతుందనేది సత్యం. ఆ ఉద్దేశంతోనే గత పాలకులు ఫెడరేషన్ల ఏర్పాటుకు శ్రీకారం చుట్టారు. కానీ, ఈ ప్రభుత్వం ఫెడరేషన్లకు ఎక్కువ బడ్జెట్‌ను కేటాయిస్తుందని మేం చాలా ఆశించాం. మా ఆశలకనుగుణంగా బడ్జెట్ కేటాయింపులు జరగలేదు. కాబట్టి బడ్జెట్‌ను మళ్లీ రివైజ్ చేయాల్సిన అవసరముంది. ఎందుకంటే గతంలో, ఫెడరేషన్ల ద్వారా, బీసి కార్పొరేషన్ సహకారంతో ప్రతి సంవత్సరం, ప్రత్యేక స్కీమ్ ద్వారా, ఒకొక్కరికి లక్ష రూపాయల చొప్పున, బ్యాంకుల ద్వారా దాదాపు ఆరు లక్షల మందికి ఋణాలు మంజూరు చేయడం జరుగుతుందని ప్రభుత్వం ప్రకటించింది. అందుకు అనుగుణంగానే గత ప్రభుత్వాలు బడ్జెట్‌లో కేటాయింపులు చేసాయి. చివరకు బ్యాంకులు కూడా ఋణం ఇచ్చేందుకు అంగీకారాన్ని తెలియజేశాయి. ఆ ప్రక్రియ వివిధ దశలలో పెండింగ్‌లో ఉన్నాయి. ఎన్నికల కోడ్ నెపంతో బ్యాంకర్లు నిర్ణయం తీసుకోలేదు. పనులు ఆగిపోయాయి.

శ్రీ కె.చంద్రశేఖరరావు: కృష్ణయ్య గారు మీరు చెప్పే అంశాన్ని మరొకసారి తెలియజెప్పండి. ఒకసారి రిపీట్ చేయండి.

శ్రీ ఆర్.కృష్ణయ్య: బీసి కార్పొరేషన్ ద్వారా, ఫెడరేషన్ ద్వారా దాదాపు ఆరు లక్షల మంది బీసిలకు లక్ష రూపాయల చొప్పున ఋణాలిచ్చే విధంగా గత ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది.

ఋణాలు కూడా మంజూరయ్యాయి. అర్హులైన లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియ కూడా జరిగింది. బ్యాంకులు కన్సెంట్ కూడా ఇచ్చాయి. వివిధ దశల్లో ఆ ఋణాలు మంజూరుకు నోచుకోకుండా పెండింగ్‌లో ఉన్నాయి. చివరకు సాధారణ ఎన్నికల కోడ్ అమలులోకి రావడం వల్ల పెండింగ్‌లో ఋణాల మంజూరు ప్రక్రియ నిల్చిపోయింది. లబ్ధిదారులందరూ బ్యాంకుల చుట్టూ, బీసి,ఎస్సీ,ఎస్టీ,మైనారిటీ కార్పొరేషన్ల చుట్టూ, ఋణం ఎప్పుడు వస్తుందా అని ఎదురు చూస్తూ తిరుగుతున్నారు. ప్రత్యేకంగా ఆ బడ్జెట్‌ను మనం ప్రస్తుతం ఇవ్వాల్సిన అవసరం లేదు. ఇప్పటికే ఆ ఇష్యూ కార్పొరేషన్ల దగ్గర ఉంది. ఆ ఇష్యూను వెంటనే ప్రభుత్వం క్లియర్ చేయాల్సిన అవసరముందనేది మొదటి ప్రధాన అంశం.

రెండవ అంశమేమిటంటే, బీసి కార్పొరేషన్‌ను, వివిధ రకాల బీసి ఫెడరేషన్స్‌ను ప్రభుత్వం బలోపేతం చేసినప్పుడే నిజమైన లబ్ధిదారులకు మేలు చేకూరుతుంది. కాబట్టి వాటిని పటిష్టపర్చాల్సిన అవసరం ప్రభుత్వానికి ఎంతైనా ఉంది. ఎందుకంటే కులవృత్తులన్నీ నిర్వీర్యమయ్యాయి. ఆధునికీకరణ జరిగింది. వివిధ రకాలైన యంత్రాలు, పనిముట్లు వచ్చాయి. బీసిల అభివృద్ధికి ప్రభుత్వం సానుకూలంగా స్పందించాల్సిన అవసరముంది. ప్రత్యామ్నాయ ఉపాధిని ఆయా కులాలకు కల్పించాల్సిన బాధ్యత ప్రభుత్వం పైన ఉంది. బీసిలంటే ఈ సమాజం నుంచి వేరుచేయడం కాదు. సానుకూల దృక్పథంతో ప్రభుత్వం ఆయా కులాలకు సహకారాన్ని అందించాలి. కుల కోణంలో చూడకుండా మానవీయ కోణంలో చూసి బీసిల సంక్షేమానికి, బీసిల అభివృద్ధికి ప్రభుత్వ పరంగా ఎలాంటి చర్యలు తీసుకుంటే సత్ఫలితాలొస్తాయనే దిశగా ప్రభుత్వ ఆలోచన ఉండాల్సిన అవసరముందని నేను సభాముఖంగా ప్రభుత్వం దృష్టికి తీసుకువస్తున్నాను. మంగలి పని చేసినప్పుడు వారు బీసిలని చూడకూడదు, బట్టలు ఉతికేటప్పుడు, రాయి కొట్టినప్పుడు వారు, బీసి వర్గం వారని చూడకూడదు. కొన్ని వేల సంవత్సరాలుగా మనం కుల వృత్తులను గౌరవించాం. ఆయా కులాలు మన సమాజానికి తరగని, చెరగనటువంటి సేవలనందించాయి. అందుకే ఈ మారినటువంటి పరిస్థితుల్లో యాంత్రీకరణలో భాగంగా గ్లోబలైజేషన్, లిబరలైజేషన్‌కు అనుగుణంగా ఆయా కులవృత్తులకు ప్రభుత్వం ప్రత్యామ్నాయ మార్గాలను చూపించాల్సిన ఆగత్యం ఏర్పడింది. ఈ అంశంపైన గౌరవ ముఖ్యమంత్రి గారు ప్రత్యేకమైన శ్రద్ధను కనబర్చాలని కూడా నేను ఈ సందర్భంగా సభాముఖంగా మనవి చేస్తున్నాను.

అధ్యక్షా, బీసి స్టడీ సర్కిల్‌కు గాను బడ్జెట్‌లో బాగానే రూ.25.00 కోట్లు కేటాయించారు. సంతోషమే గానీ తద్వారా ఏ ఒక్కరికీ, చివరకు గ్రూప్ 2 ద్వారా గాని, పోలీస్, ఎస్.ఐ, కానిస్టేబుల్స్ ఉద్యోగాల్లో గాని, డిఎస్సీ అభ్యర్థులకు గాని ప్రయోజనం చేకూరడం లేదు. సివిల్స్ అభ్యర్థులకు మాత్రమే శిక్షణ అనే పేరుతో బీసి స్టడీ సర్కిల్స్ లో శిక్షణ ఇప్పిస్తున్నారు. కాని ఎంట్రెన్స్ స్టేజ్‌లోనే విద్యార్థులు చతికిల పడుతున్నారు. అనుకున్న లక్ష్యాన్ని సాధించడం లేదనేది వాస్తవం. చివరకు ప్రిలిమినరీ స్టేజ్‌లోనే విద్యార్థులు అర్హత సాధించడం లేదు. మిగితా వర్గాలకు చెందిన నిరుద్యోగులు కొన్ని వేల రూపాయలు వెచ్చించి ప్రైవేట్ కోచింగ్ సెంటర్స్‌లో ఉద్యోగం సంపాదించే నిమిత్తం శిక్షణ పొందుతున్నారు. వారితో బీసి స్టడీ సర్కిల్‌లో శిక్షణ పొందుతున్న నిరుద్యోగులు పోటీ పడే పరిస్థితి కనబడటం లేదు. కాబట్టి ఆ విషయమై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించాల్సిన అవసరముంది. రివైజ్ చేయాల్సిన అవసరముంది. ఉద్యోగ ప్రకటనకు సంబంధించిన నోటిఫికేషన్ పేపర్లలో వెలువడకముందే బ్యాచ్ వైజ్‌గా బీసి స్టడీ సర్కిల్ నందు కోచింగ్ ఇచ్చే విధంగా ప్రణాళికను సిద్ధం చేసినట్లైతే ఎవరూ ప్రైవేట్ కోచింగ్ సెంటర్లను ఆశ్రయించరు. లేదంటే బీసి విద్యార్థులకు, నిరుద్యోగులకు ప్రైవేట్ కోచింగ్ సెంటర్స్ ద్వారానే కోచింగ్ ఇప్పించినట్లైతే కూడా కొంత ప్రయోజనం చేకూరుతుంది. అందుకు ప్రైవేట్ కోచింగ్ సెంటర్స్‌కు కొంత డబ్బు చెల్లిస్తే సరిపోతుంది.

అధ్యక్షా, బీసి స్టడీ సర్కిల్స్‌కి సంబంధించి గతంలో ఐదు కోట్ల రూపాయల నిధుల కుంభకోణం జరిగింది. కాని, ఇంతవరకూ ఎటువంటి విచారణ జరగలేదు. విచారణ జరపమని గతంలో చాలా సార్లు నేను ప్రభుత్వాన్ని కోరాను. అయినప్పటికీ ఇంతవరకూ ఆ దిశగా ఎటువంటి చర్యలు ప్రభుత్వ పరంగా జరగలేదనేది వాస్తవం. ఇప్పటికైనా సరే, తక్షణమే ఆ కుంభకోణం పైన విచారించి బాధ్యులపైన తగు చర్యలు తీసుకోవాల్సిందిగా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

అధ్యక్షా, రాష్ట్ర వ్యాప్తంగా ఎస్సీ, ఎస్టీ, బీసి మైనారిటీలకు సంబంధించిన హాస్టళ్లు ఉన్నాయి. చాలా హాస్టళ్లలో అవసరం మేరకు వర్కర్లు లేరు. చాలా ఖాళీలున్నాయి. ఉదాహరణకు మెదక్ జిల్లాలోని ఒక హాస్టల్‌కు ఒకే వర్కర్ విధులను నిర్వహిస్తున్నాడు. వంద, నూటా ఇరవై మంది విద్యార్థులు ఉంటున్న వసతి గృహాల్లో కూడా అరకొర సిబ్బంది విధులు నిర్వహిస్తున్నారు. సరిపడ వర్కర్లు హాస్టళ్లలో ఉండడం లేదు. కనీసం కాంట్రాక్ట్ వర్కర్లను పనుల్లో తీసుకోవాలంటే కూడా వీలుపడని పరిస్థితి దాపురించింది. సకాలంలో విద్యార్థులకు హాస్టళ్లలో వంటచేసే వాళ్లు లేక చాలా ఇబ్బందులు పడుతున్నారు. తద్వారా

విద్యార్థులకు సకాలంలో భోజనం అందే పరిస్థితి కనబడడం లేదు. అదే విధంగా కాలేజ్ హాస్టళ్లలో డిగ్రీ, పీజి, మెడిసిన్, ఇంజనీరింగ్ చదివే విద్యార్థులు వసతి పొందుతున్నారు. వాళ్లకు భోజనం నిమిత్తం ప్రభుత్వం లావు బియ్యం సరఫరా చేస్తోంది. గతంలో గౌరవ ముఖ్యమంత్రి గారు భోజనం నిమిత్తం హాస్టళ్లకు సన్న బియ్యం సరఫరా చేయడం జరుగుతుందని చెప్పడం జరిగింది. దాన్ని మేం స్వాగతిస్తున్నాం. అదే సమయంలో హాస్టళ్లలో వసతులను మెరుగుపర్చడానికి ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాల్సిన అవసరముందనే విషయాన్ని కూడా సభాముఖంగా ప్రభుత్వం దృష్టికి తీసుకువస్తున్నాను. హాస్టళ్లలో ఇంజనీరింగ్, మెడిసిన్, పీజి చదువుతున్న విద్యార్థులు వసతి పొందుతున్నారు కాబట్టి ప్రత్యేక చర్యలు తీసుకుని హాస్టళ్లలో వసతులు కల్పించాలని సభాముఖంగా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

అధ్యక్షా, ఫీజు రీఇంబర్స్‌మెంట్ పథకానికి సంబంధించి నూతన ప్రభుత్వం "ఫాస్ట్ పథకం" పేరుతో కొత్త పథకానికి శ్రీకారం చుట్టింది. అది సమ్మతమే. కానీ, గత సంవత్సరంలో ఉన్న పాత ఫీజు బకాయిల విషయమై ఇంతవరకూ ప్రభుత్వం నిర్ణయం తీసుకుని విద్యార్థులకు చెల్లించలేదు. తద్వారా విద్యార్థులు చాలా ఇబ్బందులు పడుతున్నారు. సత్వర చెల్లింపులు జరగాల్సిన అవసరముంది. ఎందుకంటే కాలేజ్ యాజమాన్యాలు విద్యార్థులను వేదిస్తున్నారు. పై కోర్సుకు చేరేందుకు వీలు లేకుండా టీసీలు ఇవ్వకపోవడం వంటి సందర్భాలున్నాయి. క్లాసులకు హాజరుకానివ్వడం లేదు. ఎట్లాగు మనం పాత బకాయిలు చెల్లించాల్సిందే కాబట్టి గౌరవ ముఖ్యమంత్రి గారు ప్రత్యేక శ్రద్ధ కనబర్చాల్సిన అవసరముంది. అవసరమైతే ఫీజు రీఇంబర్స్‌మెంట్‌లో ఏమైనా అవకతవకలుంటే వాటిని ప్రభుత్వం అరికట్టి బాధ్యులపైన చర్యలు తీసుకోవాల్సిందే. ఆ విషయంలో ఎవరం కూడా దుశ్చర్యలను సపోర్ట్ చేయం. ఫీజు రీఇంబర్స్‌మెంట్ విషయంలో అన్యాయానికి, అవకతవకలకు పాల్పడే అధికారులపైన కఠిన చర్యలు తీసుకోండి. వాటిని ఎవరూ సమర్థించరు. ఫీజు రీఇంబర్స్‌మెంట్ పథకమనేది ఒక పెట్టుబడి పథకం. ఆ పథకం ద్వారా ఒక గుడిసెలో నివసిస్తూ చదువుకుంటున్న పేద విద్యార్థి, ఒక రిక్షా కార్మికుడి బిడ్డ, ఒక ఆటో డ్రైవర్ కొడుకు, ఒక మామూలు రైతు కూలీ, ఒక ఫ్యాక్టరీలో పనిచేసే కార్మికుడి కొడుకు కూడా ఈనాడు కష్టపడి ఇంజనీరింగ్, మెడిసిన్ లాంటి పెద్ద చదువులు చదువుతున్నారు. ఫీజు రీఇంబర్స్‌మెంట్ పథకాన్ని మనం పాజిటీవ్ కోణంలో మాత్రమే చూడాల్సి ఉంటుంది. ఆ విషయంలో గౌరవ ముఖ్యమంత్రి గారు సానుకూలంగా ఆలోచించి ఇంకా ఏవైనా ఆ పథకంలో లోటుపాట్లుంటే, నిధులు దుర్వినియోగమౌతుంటే వాటిని అరికట్టే చర్యలు గైకొనాలి. కానీ, ఆ పథకం ద్వారా లబ్ధి పొందిన వాళ్లు ఈనాడు అమెరికా, ఇంగ్లాండ్ వంటి దేశాల్లో పెద్ద పెద్ద ఉద్యోగాలు చేసుకుంటూ బతుకుతున్నారు. కాబట్టి ఫీజు రీఇంబర్స్‌మెంట్ పథకాన్ని మరింత పటిష్టం చేయడం కొరకు ప్రభుత్వం చర్యలు తీసుకోవల్సిందిగా కోరుతున్నాను. ఐఐటి, ఐఐఎం వంటి చదువులకు కూడా ఫీజ్ రీయింబర్స్‌మెంట్ పథకం ద్వారా పేద విద్యార్థులకు ప్రభుత్వం చేయూతనివ్వాలని, ఈ సందర్భంగా గౌరవ ముఖ్యమంత్రి గారిని కోరుతున్నాను. పాజిటీవ్ కోణంలో చూడాల్సిన అవసరముందనే విషయాన్ని మరొకసారి సభ దృష్టికి తీసుకువస్తున్నాను.

రెండవ విషయానికొస్తే, బడ్జెట్‌కు సంబంధించిన చాలా అంశాలను గౌరవ ముఖ్యమంత్రి గారు వినాల్సి ఉంది.

MADAM DEPUTY SPEAKER: Please sit down Krisnaiah garu. మీరు ఇప్పటికే చాలా విషయాలను ప్రస్తావించారు. వాటన్నింటికి కూడా గౌరవ ముఖ్యమంత్రి గారు సమాధానం చెబుతారు. దయచేసి కూర్చోండి. ఆర్థిక శాఖామాత్యులు కౌన్సిల్‌కు వెళ్లాల్సి ఉంది. దయచేసి మీరు త్వరగా ప్రసంగాన్ని ముగించండి.

శ్రీ ఆర్. కృష్ణయ్య: అధ్యక్షా, బడ్జెట్‌కు సంబంధించిన చాలా అంశాలు సానుకూలంగా ఉన్నా, అనుత్పాదక వ్యయం కంటే ఉత్పాదక వ్యయాన్ని ఎక్కువ పెడితే ప్రయోజనం ఉంటుంది. ఆర్థిక శాఖామాత్యులు ఒక మంచి సూచన ఇచ్చారు. తమ కాళ్లమీద తామే పర్మనెంట్‌గా నిలబడేట్టుగా ప్రభుత్వ స్కీమ్‌లుండాలని వారు సూచించడం జరిగింది. ఆ సూచనను మేం స్వాగతిస్తున్నాం. చేపలు పట్టివ్వడం కాదు, చేపలు పట్టే విధానాన్ని మనం నేర్పాల్సి ఉంటుంది. ఆ విధంగా బడ్జెట్‌లో కొన్ని శాఖల ప్రాధాన్యతలను మార్చవల్సినటువంటి అవసరముంది. ఈనాడు కరెంటు ఉత్పత్తి విషయంలో కొన్ని సమస్యలున్నాయి. దానికి ఎవరూ బాధ్యులు కారు. సకాలంలో వర్షాలు కురవకపోవడం, రాష్ట్ర విభజన వంటి కారణాలే కరెంటు ఉత్పత్తికి దోహదాలు. తద్వారా రాష్ట్రంలో కరెంటు సమస్య ఉత్పన్నమైంది. ఆ సమస్యను శాశ్వతంగా అధిగమించడానికి సోలార్ ఎనర్జీకి సంబంధించి బడ్జెట్‌లో ఎక్కువ కేటాయింపులు చేయాల్సి ఉంది. అందుకు గాను కేంద్ర ప్రభుత్వ సహకారం తీసుకుని చెయ్యాలి. కేంద్ర ప్రభుత్వం ఎలాగు 30 శాతం సబ్సిడీ ఇస్తోంది కాబట్టి ఆ దిశగా రాష్ట్ర ప్రభుత్వం అడుగులు వేయాలి.

మేడమ్ డిప్యూటి స్పీకర్ : అక్బరుద్దీన్ ఒవైసి గారు, దయచేసి కూర్చోండి. గౌరవ ముఖ్యమంత్రి గారు విజ్ఞప్తి చేస్తున్నారు. దయచేసి సహకరించండి.

శ్రీ కె. చంద్రశేఖరరావు: అక్బరుద్దీన్ గారు దయచేసి కూర్చోండి. కృష్ణయ్య గారు, మీరు త్వరగా ప్రసంగాన్ని ముగించండి. గౌరవ మంత్రి గారు కౌన్సిల్‌కు వెళ్లాల్సి ఉంది. దయచేసి అర్థం చేసుకోండి.

శ్రీ ఆర్.కృష్ణయ్య: అధ్యక్షా, అదే విధంగా గౌరవ ముఖ్యమంత్రి గారికి నేను చేస్తున్న విజ్ఞప్తి ఏమిటంటే, కొందరు టిడిపి శాసనసభ్యులను సభ నుంచి సస్పెండ్ చేశారు. ఆ విషయమై సానుకూలంగా ఆలోచించాల్సి ఉంది. ఇప్పటికే రెండు రోజులైంది. వారం రోజుల పాటు కాకుండా, సత్వరమే సస్పెండ్ అయిన సభ్యుల విషయంలో సానుకూలంగా నిర్ణయం తీసుకుని, వారు సభకు రావడానికి అనుకూలంగా సభాధ్యక్షుల వారు నిర్ణయం తీసుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నాను. ప్రజాస్వామ్య వ్యవస్థలో అన్ని వర్గాల ప్రజల యొక్క, అన్ని పార్టీల యొక్క ఆలోచనను, సలహాలను, సూచనలను పరిగణనలోకి తీసుకుని నిర్మాణాత్మకమైన ఆలోచనతో ముందుకు వెళ్లాల్సిన అవసరం ప్రభుత్వానికుంది. ప్రభుత్వం చేసే మంచి పనిని ప్రశంసించాల్సిన ఆగత్యం ప్రతిపక్షాలకుంటుంది. అదే సమయంలో మానవ నైజంతో ఏర్పడినటువంటి లోటుపాట్లను సరిదిద్దుకుంటూ, తప్పనిసరిగా ప్రతిపక్షాల నుంచి వచ్చే నిర్మాణాత్మకమైన సలహాలను, సూచనలను ముఖ్యంగా అభివృద్ధి, సంక్షేమానికి సంబంధించిన సలహాలను ప్రభుత్వం పరిగణనలోకి తీసుకుని ముందుకు వెళ్లాల్సిన అవసరముంది. సభ్యుల సస్పెన్షన్ విషయంలో పునరాలోచన చేయాల్సిందిగా విజ్ఞప్తి చేస్తూ నా ప్రసంగాన్ని ముగిస్తున్నాను.

శ్రీ కె.చంద్రశేఖరరావు: అధ్యక్షా, బడ్జెట్‌కు సంబంధించి Vote on accoun నందు బీసి శాఖకు కేటాయించినటువంటి మొత్తం రూ. 1,692.00 కోట్లు. ప్రస్తుతం ఆర్థికశాఖామాత్యులు ఆ మొత్తాన్ని కొంచెం పెంచి రూ. 2,021.00 కోట్లుగా పద్దు క్రింద చేర్చడం జరిగింది. కృష్ణయ్య గారు ప్రస్తావించినటువంటి విషయాల్లో వాస్తవ విషయాలు చాలా ఉన్నాయి. నిజమే. గొప్ప పెరుగుదల కాదిది, సంతృప్తి పడేది కాదు. కాకపోతే చిన్నచూపు చూస్తున్నారనే మాట మాత్రం వాస్తవం కాదని చెప్పడానికి నేను ప్రయత్నం చేశాను. ఆర్థిక శాఖామాత్యులు కూడా ఉన్నంతలోనే ఒక ప్రయత్నం చేశారు. త్వరలోనే కార్పొరేషన్ల విషయంలో గాని, ఫెడరేషన్ల విషయంలో గాని చర్చించేందుకు ఒక సమావేశాన్ని ఏర్పాటు చేసుకుందాం. అందరం కలిసి కూర్చొని మంచి నిర్ణయం తీసుకుందాం. వాటి బలోపేతానికి చర్యలు తీసుకుందాం. అన్ని విషయాలను సుదీర్ఘంగా చర్చించేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందనే విషయాన్ని నేను సభాముఖంగా గౌరవ సభ్యులకు మనవి చేస్తున్నాను.

అధ్యక్షా, బీసి, ఎస్సీ, ఎస్టీల గురించి ఇప్పుడే ఆర్థిక శాఖా మంత్రి గారు నా దృష్టికి తీసుకువచ్చారు. వాస్తవానికి ఇంతవరకూ నాకు అవగాహన లేదు. రూ. 460.00 కోట్లతో 50% సబ్సిడీ ఇచ్చే విధంగా వాళ్లకు ఒక స్కీమ్‌ను గత ప్రభుత్వం పెట్టింది. ఆ ఇష్యూ పెండింగ్‌లో ఉందని, లబ్ధిదారుల ఎంపిక కూడా పూర్తయినట్టుగా కృష్ణయ్య గారు సభ దృష్టికి తీసుకువచ్చారు. వాస్తవానికి లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియ పూర్తయి ఉంటే తప్పకుండా వాళ్లకు నష్టం జరగకుండా చర్యలు తీసుకుందాం. వాస్తవ పరిస్థితిని గురించి అధికారుల నుంచి నివేదిక తెప్పిద్దాం. లబ్ధిదారులకు సంబంధించిన జాబితాను జిల్లాల నుంచి తెప్పించడం జరుగుతుంది. అర్హులైన లబ్ధిదారులకు ఈ ప్రభుత్వం అన్యాయం చేయదు. వాళ్లకు న్యాయం చేయడం జరుగుతుంది. త్వరలో జరిగే బీసి సంక్షేమానికి సంబంధించిన సమావేశంలో అన్ని అంశాలను చర్చించడం జరుగుతుందనే విషయాన్ని సభాముఖంగా తెలియజేస్తున్నాను.

అధ్యక్షా, హాస్టళ్లలో చదువుకుంటున్న విద్యార్థులకు సన్న బియ్యం అందించాలని కృష్ణయ్య గారు అన్నారు. అది వాస్తవం. నూటికి నూరు శాతం ఆ విధంగా జరగాలి. మినిస్టర్ గారు కూడా ఇదివరకే ప్రకటించారు. ఎందుకంటే సివిల్ సప్లైస్ శాఖను కూడా వారే నిర్వహిస్తున్నారు. వారు గతంలో అటు బయట, ఇటు హౌస్‌లో కూడా చెప్పడం జరిగింది. నేటి బాలురే రేపటి పౌరులు కాబట్టి వారి విషయంలో ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ వహించడం జరుగుతుంది. తెలంగాణ భవిష్యత్తు వారిదే. రేపొద్దున మనముండం, కాబట్టి ఎస్సీ, ఎస్టీ, బీసి, మైనారిటీ హాస్టళ్లల్లో చదువుకుంటున్న విద్యార్థులకు సన్న బియ్యం సరఫరా చేయడం జరుగుతుంది. డబ్బుకు వెనుకాడే పరిస్థితి లేదు. పది రూపాయలు ఎక్కువైనా సరే హాస్టల్ విద్యార్థులకు సన్న బియ్యాన్నే అందించడం జరుగుతుంది. మంచి ఫైన్ క్వాలిటీ సన్న బియ్యాన్నే హాస్టళ్లకు సరఫరా చేయడం జరుగుతుందనే విషయాన్ని మరొకసారి సభాముఖంగా తెలియజేస్తున్నాను. ఆ విషయంలో వెనక్కు తగ్గే ప్రసక్తే లేదు.

(సభలో చప్పట్లు)

అదే విధంగా కృష్ణయ్య గారు ఒక విషయాన్ని గమనించాలి. వారు నాకు మంచి మిత్రులు కూడా. ఫీజు రీఇంబర్స్‌మెంట్ విషయంలో మీ అభిప్రాయమే నా అభిప్రాయం. అందులో రెండో అభిప్రాయం లేదు. I am not negative towards the students. I am only negative towards the false institutions. కృష్ణయ్య గారి ద్వారా, తమరి ద్వారా కూడా సభ దృష్టికి ఒక విషయాన్ని తీసుకురాదలిచాను. ఏమిటంటే, ''NASCAM'' అనే సంస్థ ఒకటి ఉంది. All India I.T.Association యొక్క అసోషియేషన్ పేరు అది. నూతనంగా ఏర్పడిన ప్రభుత్వం వద్దకు ఫార్మాలిటీగా వచ్చి ఆ సంస్థ ప్రతినిధులు వచ్చి సంప్రదించడం జరిగింది. ఆ సందర్భంగా నేను తలెత్తుకోలేని పరిస్థితిని ఏర్పడింది. వాస్తవంగా చెప్పాలంటే నేను సిగ్గుతో తలదించుకోవాల్సి వచ్చింది. వాళ్లు ఆ సందర్భంగా రెండు విషయాలను నా దృష్టికి తీసుకువచ్చారు. కేసీఆర్ గారూ అంతా మంచిగానే ఉందండి, కానీ, దేశంలో ఒకవంద ఫేక్ సర్టిఫికేట్స్ వస్తాయి అని అన్నారు. అందులో 80 కేవలం హైదరాబాద్ నుంచే వస్తాయని, ఇదేమిటి దరిద్రం అంటూ వాపోయారు. ఆ సమయంలో చాలా ఇబ్బందికి గురయ్యాము. ఆ వచ్చిన ప్రతినిధులకు ఏమని సమాధానం చెప్పాలో అర్థం కాలేదు.

రెండవ విషయంలో వారు చెప్పినదేమిటంటే, మీ దగ్గర మేం గతంలో క్యాంపస్ రిక్రూట్‌మెంట్ చేసే పరిస్థితి ఉండేది, ఇప్పుడు క్యాంపస్ రిక్రూట్‌మెంట్‌ను మేం మానేసాము అని చెప్పారు. అప్పుడు ఎందుకని మేం వారిని ప్రశ్నించాం. అప్పుడు వారు చెప్పిందేమిటంటే, ఏముందండి, పౌల్ట్రీ ఫారాల్లో, బర్రెల ఫారాల్లో, డెయిరీ ఫారాల్లో ఇంజనీరింగ్ కాలేజీలు మీ దగ్గర నడుస్తున్నాయి. వాటిల్లో విద్యార్థులు చేరి చదువుకుంటున్నారు. కానీ, ఏమి క్వాలిటీ ఉందండి, మేం ఇండస్ట్రీ పెడితే వచ్చే లాభమేమిటి? మాకు కావల్సిన required skilled force ఇక్కడ దొరకడం లేదనే విధంగా వారు మాట్లాడడం జరిగింది. అప్పుడు మేం బాగా ఫీలై అసలేమి జరుగుతోందిక్కడ అనే విషయమై ఆలోచన చేయడం జరిగింది. నా దగ్గర రిపోర్ట్స్ ఉన్నాయి. చాలా విచ్చలవిడిగా నిధుల దుర్వినియోగం జరిగింది. వాస్తవానికి కాలేజి ఉండదు, విద్యార్థుల లిస్ట్ మాత్రం ఉంటుంది. ఖార్ఖానా ఉంది, డబ్బులు మాత్రం పోతున్నాయి. దీన్ని అరికట్టాలి, విచ్చలవిడి తనం పోవాలనే దిశగా మా ప్రభుత్వం అడుగులేసింది. బీసి పిల్లలు చదువుకుంటే మనకే గౌరవం పెరుగుతుంది. ఒక బీసి విద్యార్థి ఇంజనీరింగ్, మెడిసిన్ విద్యను చదువుకుంటే, We will feel great. 100% చదువుకునే బీసి విద్యార్థులకు ప్రభుత్వం ఫీజులు కట్టితీరుతుంది. అందులో ఎటువంటి అనుమానం లేదు. ప్రస్తుతమున్న ఫీజు రీఇంబర్స్‌మెంట్ పథకాన్ని ఇంకా మెరుగ్గా తీర్చిదిద్దుతాం. కానీ, ఫేక్ కాలేజీలుండి ఇష్టారాజ్యంగా ప్రవర్తిస్తే మాత్రం, మన గౌరవాన్ని దిగజార్చే పద్ధతుల్లో ఉంటే మాత్రం వాటిని భరించం. నూటికి నూరు శాతం బీసి విద్యార్థులు నిశ్చింతగా ఉండొచ్చు. ఆ వర్గాలకు నేను హామీ ఇస్తున్నాను. ఫీజు రీఇంబర్స్‌మెంట్ పథకానికి మేం నెగటివ్ కాదు. పాజిటివ్‌గా ఉన్నాం. కాకపోతే స్ట్రీమ్ లైన్ చేసి, స్కీమ్‌ను ఇంకా పర్‌ఫెక్ట్ చేసి నూటికి నూరు శాతం బీసి విద్యార్థులకు ఫీజు రీఇంబర్స్‌మెంట్ పథకాన్ని అమలు చేయడం జరుగుతుంది.

అధ్యక్షా, బకాయిల విషయానికొస్తే, నాలుగు సంవత్సరాల బకాయిలు పేరుకుపోయాయి. టి.ఆర్.యస్. ప్రభుత్వం వచ్చాక ఏర్పడిన బకాయిలు కావవి. నాలుగు సంవత్సరాల క్రిందవి. This credit goes to Krishnaiah garu. కృష్ణయ్య గారే ఈ ఫీజు రీఇంబర్స్‌మెంట్ పథకాన్ని పెట్టించారు. వారి ఆవేదన నాకు తెలుసు. వారి బాధను నేను అర్థం చేసుకున్నాను. ఈ పథకాన్ని కృష్ణయ్య గారే ప్రభుత్వం ద్వారా పెట్టించారు కాబట్టి గత ప్రభుత్వాలు సరైన రీతిలో బడ్జెట్‌లో కేటాయింపులు చేయకపోవడంవల్ల ఫీజు రీఇంబర్స్‌మెంట్ బకాయిలు గత నాలుగు సంవత్సరాలుగా పేరుకుపోయాయి. శ్యాచురేషన్ మోడ్ దిశగా పథకాన్ని తీసుకువెళ్లి, పద్ధతి లేకుండా ఆయా ప్రభుత్వాలు అనుసరించినందువల్లే ఈ దుస్థితి ఏర్పడింది. ఇప్పుడు చేయాల్సింది ఒక సంవత్సరానిది కాదు, నాలుగు సంవత్సరాల కాలానిది. పాత బకాయిలకు గాను ఈ మధ్యే రూ. 500.00 కోట్లను మా ప్రభుత్వం విడుదల చేసింది. మిగితా మొత్తాన్ని కూడా రెండు దఫాలుగా ప్రభుత్వం విడుదల చేయడం జరుగుతుంది. బకాయిలను ఏ ప్రభుత్వమైనా సరే చెల్లించాల్సిందే. నికరంగా తేలిన పాత బకాయిల మొత్తం రూ. 1,587.00 కోట్లు. టీఆర్‌యస్ ప్రభుత్వం ఏర్పడిన తరువాత ఏర్పడిన బకాయిలు కాదు. పాత బకాయిలను చెల్లించాల్సిన అవసరముంది. మిగితా వాటి విషయంలో ప్రభుత్వం చర్యలు తీసుకోవాల్సి ఉంది. ఫీజు రీఇంబర్స్‌మెంట్ విషయంలో బీసి విద్యార్థులకు ఎటువంటి అనుమానాలు ఉండాల్సిన అవసరం లేదని మరొకసారి కృష్ణయ్య గారికి తెలియజేస్తున్నాను. నూటికి నూరు శాతం ఫీజు రీఇంబర్స్‌మెంట్ పథకాన్ని అమలు చేసి తీరుతుందీ ప్రభుత్వం. అందులో మీకు కూడా ఎటువంటి అనుమానం అక్కర్లేదు. పర్‌ఫెక్ట్‌గా స్ట్రీమ్ లైన్ చేసి పథకాన్ని

పకడ్బందిగా అమలు చేస్తామనే విషయాన్ని మరొకసారి సభాముఖంగా తెలియజేస్తున్నాను.

కృష్ణయ్య గారు ఇందాక ఒక మాట అన్నారు. గత ప్రభుత్వం గత బడ్జెట్‌లో ఫీజు రీఇంబర్స్‌మెంట్ పథకానికి సంబంధించిన కేటాయింపులు రూ. 1,769.00 కోట్లు. టీఆర్‌యస్ ప్రభుత్వం ప్రస్తుత బడ్జెట్‌లో ఫీజు రీఇంబర్స్‌మెంట్ పథకం నిమిత్తం రూ. 2,735.00 కోట్లు కేటాయించింది. గత సంవత్సరానికి, ఈ సంవత్సరానికి గల వ్యత్యాసం చాలా ఉంది. మేం ఫీజు రీఇంబర్స్‌మెంట్ పథకానికి నెగటీవ్‌గా లేము, ఉండము కూడా. దాదాపుగా వెయ్యి కోట్ల రూపాయలను గతం కంటే ఎక్కువగా బడ్జెట్‌లో ఫీజు రీఇంబర్స్‌మెంట్ పథకానికి పెంచుతూ కేటాయింపులు చేయడం జరిగింది.

3.30 మ.

SRI AKBARUDDIN OWAISI (Chadrayana gutta): Madam Deputy Speaker, even before I start seeking clarifications, I am well aware that the Hon'ble Finance Minister has to go to the Legislative Council. I think it is not necessary for the Hon'ble Finance Minister to be here as the Hon'ble Chief Minister is very much available here and he is replying to all the questions put by all the Political Parties.

To begin with, in my Speech I had raised too many important issues pertaining to the Power Sector, Agriculture Sector, Minority Welfare, BC Welfare, SC Welfare, ST Welfare, Housing, School Education, Higher Education etc., etc., including Wakf. However, it is so unfortunate and I am really saddened to see that none of the issues raised by me were replied by the Hon'ble Finance Minister.

Madam, the main aim behind raising so many questions by me was to bring to the notice of the people of the State of Telangana the real situation as to where our State is standing. I also know and in fact I accept the position that injustice perpetuated for the past fifty years can't be rectified just in five months' time. But at the same time, the Government should be bold enough – strong enough to make open the picture and state of affairs of the newly formed State of Telangana. This is very important because when the struggle for Telangana started, why did it start. It started because in all walks of life, the hopes and aspirations of people of Telangana were taken away and their due respect was denied. As injustice has caused to Telangana, the Telangana Agitation picked up momentum. In that momentum, not only students and politicians, but all people of Telangana in fact everybody agitated for Telangana.



I have clearly asked how much revenue was raised from various sources and how much expenditure incurred so far. That has not been replied. I have also requested for White Paper to be released on Finances. Why that has not been released? Madam, through you, I would like to bring to the notice of the people, if the Government unveils the picture about finances, the people will come to know of the same.



SRI AKBARUDDIN OWAISI: I was very much listening to him each and every word and every sentence. He said about GDP. Hon'ble Leader of Opposition has raised some questions. They have been clarified by him. In his entire speech he has just stated approximately 67,000/-. That was only stated.

Why don't you give clear figures. When I say that more than 1.00 lakh debt was there for the State of Telangana, you say – 'yes' or 'no'. Let the people know. We will understand how we are suffering from Power crisis of the State – Financial crisis of the State. We wish to make Bangaru Telangana. When we waited for 60 years to achieve Telangana, we could wait for 5 to 10 years for making Bangaru Telangana subject to the fact that the Government comes with the clear picture of Finanaces to the people of Telangana. Madam, the Hon'ble Finance Minister failed to give me the details asked by me. I would like to bring to your notice and all the Hon'ble Members sitting here. I can seek information under RTI Act as to what has been the expenditure booked in Telangana. From 2011-14 under the RTI Act I have got information. Why can't the Government give that information to the people of Telangana and also to the Legislators.

As per the information I obtained under RTI Act, the expenditure in 2011-12 under Non Plan towards salaries, maintenance, pension, capital expenditure, loan payment, loan advances and others was Rs.28,543.74 crores in Telangana State. The expenditure in 2012-13 is Rs.34,705.20 crores, in 2013-14 Rs.38,664.60 crores and in two months of June and July, of 2014, the expenditure of the Telangana State was under Non Plan Rs.3,916.67 crores.

Coming to the Plan, in the year 2011-12 the expenditure was Rs.20,019.79 crores, in the year 2012-13 it is Rs.29,639.05 crores, in 2013-14 Rs.20,421.35 crores and in two months viz., June and July, 2014, the plan expenditure was Rs.2,018.60 crores. Madam, if we see for the last four years as per the information obtained under RTI Act, the total expenditure both under Non Plan and Plan was Rs. 48,663.55 crores in 2011-12, Rs.56.344.525 in 2012-13, Rs.59,085.95 in2013-14 and in two months – June and July Rs.5,935.57 crores.

3.40 మ.

Now, my question is, in two months the Telangana Government spent Rs.5,935.57 crore and in the next ten months, the Government could spend only Rs.50,000 crores, how Rs.1.00 lakh crore budget could be spent which has been introduced. This is my question. It has not been answered.





The farmers' loan waiver of Rs.4250-00 crores is shown under non-plan expenditure. You know that we are in a new State. These are the teething problems, which are being faced by the Government of Telangana. I am sure that these problems are not going to be there in the next budget.

SRI AKBARUDDIN OWAISI: Madam Deputy Speaker, I totally agree with what the Hon'ble Chief Minister has said. I had stated that 50 years of injustice done to the Telangana people cannot be made a justice in a span of five months. We are ready to wait for five years period. I have said that this is a new state, which needs time to rectify the issues. My demand, my request and my suggestion to the Government is that let us make the financial status very clear to the people of Telangana State. If I am wrong, I may be corrected.

Madam, this is the book published by the Reserve Bank of India. I am sure, this document may not be wrong. What does this document say? As per the details furnished in this book, the total loan for the State of Andhra Pradesh is Rs.1.70 lakhs and when we have to compare 52:48 share between Andhra Pradesh and Telangana State, the share of Andhra Pradesh will be at Rs.85,920 crores. Let the people know what the share of Telangana is. Last year, the interest paid by Talangana was Rs.6969.60 crores and this year it may be Rs.10,000-00 crores. When the financial status is like this, why do we hide it? It is not what the Hon'ble Chief Minister or the Telangana Government has done. It is the injustice, which has been done by the previous Government. That is the reason why the people had entrusted the responsibility and hope with KCR Saheb thinking that he will bring justice to the region of Telangana. And when they had shown faith with the Chief Minister then the picture should be made clear to the people. Why are you hiding it?

Madam, I also want to know the per capita debt burden on the people of Telangana State. As per the information available with me, it is more than Rs.29000-00. If I am wrong, I may be corrected. I hope that it might further increase.



By publishing White Paper, you can say that this is the situation and this is where the Telangana State is standing currently and the action plan contemplated by the present Government to overcome the situation. As a friend, I am advising the Government to kindly publish White Paper. Let

the people of the State know what the Congress Government has done to the Telangana and what the TDP Government has done to the people of Telangana and what you (TRS Government) is planning to do for the State of Telangana in the next five years period. That is why I am asking you to publish White Paper. Please understand it.

Further, I would request the Hon'ble Chief Minister to kindly instruct the Finance Department to release all four quarters of installments to all the welfare departments (i.e., scheduled castes, scheduled tribes, backward classes and minorities welfare department) before the end of this financial year because the Finance Minister has said nothing about this. Sir, there are about 22000 employees working in SC / ST / BC Corporations, where as there are only 100 employees working for Minorities Finance Corporation. How can these 100 employees spend Rs.1030-00 crores? The retired Government servants are being dumped in Wakf Board and Minorities Finance Corporation. Kindly review this situation.

Legislation to check communal violence. There is an urgent need to enact a legislation on the lines of Prevention of Communal Violence Bill.

4.15 ప. శ్రీ తాటి వెంకటేశ్వర్లు (అశ్వారావుపేట): ఇప్పటి వరకు అనేక సమస్యలపై గౌరవ మంత్రిగారు మా అనుమాలను చాలా వరకు తీర్చారు. రాష్ట్రంలో రైతులు చాలా అనుమానంతో ఉన్నారు. కనీసం రెండు మూడు గంటలు కరంటు కూడా రావడం లేదు. గౌరవ ముఖ్యమంత్రిగారు ఆరేడు నెలల్లో రైతులకు ఏడు గంటలు కరెంటు ఇస్తానని చెప్పడం మాత్రం అభినందనీయం . ముఖ్యంగా ఎస్‌అసి, ఎస్‌టిలకు ఆసరా పథకానికి సంబంధించి అనుమానంగా ఉంది. ఏజెన్సీలో 1/70 యాక్ట్ అమలులో ఉంది. ఏజన్సీ ప్రాంతంలో ఆసరా పథకాన్ని వంద శాతం ఇంప్లిమెంట్ చేయాలని చూస్తున్నారు. చాలా సంతోషం . గిరిజనులకు పోడు వ్యవసాయం చేసుకోమని భూమి ఇచ్చారు. గతంలో దానికి పట్టాలు కూడా ఇచ్చారు. దాని గురించి ఇప్పుడు మెన్షన్ చేయలేదు. ఇప్పటికి సుమారు 30 సంవత్సరాల నుండి వ్యవసాయం చేసుకుంటున్నారు. పోడు భూములలో వ్యవసాయం చేసుకునే వారికి, అర్హత ఉన్న గిరిజనులకే ఆ భూములు ఇవ్వాలని మీ ద్వారా కోరుతున్నాను.

శ్రీ కె. జానారెడ్డి: పార్టీల వారీగా బేరీజు వేసుకుంటే మా పార్టీ తరపున ఎక్కువ సభ్యులు ఉన్నా మాట్లాడిన సమయం ఎంతో లెక్కపెట్టారా? అధ్యక్షుల వారు ముందు ఆలోచించాలి. అన్ని పార్టీలకు మాట్లాడడానికి అవకాశం ఇవ్వడంలో అభ్యంతరం లేదు. ఒక సభ్యుడు ఉంటే ఎంతసేపు మాట్లాడారో మేము కూడా అంతే మాట్లాడి వదలి వేశాము. ప్రతిపక్ష నాయకులు లేచినప్పుడు విషయం ఏమిటో తెలుసుకోవలసిన అవసరం ఉంది. ఇది పద్ధతి కాదు.

అక్బర్‌గారు అడిగిన శ్వేత పత్రాన్ని అందచేసే ముందు ఈ ప్రభుత్వం ఏమి చేయబోతుంది, ఎలా చేయబోతుంది అనేది అత్యవసరం . వారు అన్న దానిని నేను కూడా వెల్‌కమ్ చేస్తున్నాను. దానిని వచ్చే బడ్జెట్‌ముందు నాటికి అందేచేస్తే రెండు మూడు నెలల్లో శ్వేత పత్రం ఇస్తే సబబుగా ఉంటుందని తెలియ చేస్తున్నాను.

శ్రీ కె. చంద్రశేఖర్ రావు: జానారెడ్డిగారు లీడర్ ఆఫ్ ది అపోజిషన్‌గానే కాక వయస్సు రీత్యా కూడా వారు పెద్దవారు. వారు అలా అనుకోవలసిన అవసరం లేదు. సభా నాయకునికి ఎంత మర్యాద ఉంటుందో ప్రతిపక్ష నాయకునికి కూడా అంతే మర్యాద ఉంటుంది. ఏ పక్షం వారు అయినా గౌరవించాలి. కాంగ్రెస్ పార్టీ వారు రెండు గంటల యాభై ఎనిమిది నిమిషాల సమయం సభలో మాట్లాడడం జరిగింది. అన్ని పార్టీల కంటే సింహభాగంలో మాట్లాడారు. వారికి సమయం ఇవ్వలేదని అనడం కరెక్ట్ కాదు. శ్వేత పత్రం గురించి జానారెడ్డిగారు చెప్పారు. వాటి మీద ఒక్కో ప్రభుత్వానికి ఒక్కో అభిప్రాయం ఉంటుంది. మనం ఉన్న వాళ్లమని లేక లేని వాళ్లమని చెప్పినా ఒరిగేది ఏమీ లేదు. ఫైనాన్స్ మినిస్టర్‌గారు బడ్జెట్ రూపకల్పన చేసేటప్పుడు ప్రొఫెసర్ జి.ఆర్. రెడ్డిగారి అభిప్రాయం తీసుకున్నారు. మనకు ఏది బెటర్‌గా ఉంటుందని అన్నాము. కేంద్ర ప్రభుత్వ వైఖరిలో మార్పు రావాలి. బర్త్ కంట్రోల్ చేసుకున్నాము. మన పాపులేషన్ తగ్గింది. తక్కువ జనాభా ఉంటే ఒక రకంగా, ఎక్కువ జనాభా ఉంటే ఒక రకంగా ఉంటుంది. మన పాపులేషన్‌ను బట్టి ఇన్సెంటివ్స్ ఉంటాయి. అందువల్ల మనకు ఉన్న అడ్వాంటేజెస్ కంటే డిజెడ్వాంటేజెస్ ఎక్కువ చూపిస్తాము. రాష్ట్ర ప్రయోజనాల దృష్ట్యా ప్రభుత్వం వ్యూహాత్మకంగా వ్యవహరిస్తుంది. శ్వేత పత్రం కావాలన్నారు. శాసనసభకు ఇవ్వడంలో అభ్యంతరం లేదు. అక్బర్‌గారు కూడా అదే మాట చెప్పారు. వచ్చే బడ్జెట్ కంటే ముందు డిసెంబర్ అకౌంటెంట్ జనరల్ లెక్కలు పూర్తి చేస్తారు. మన అప్పు, మన పద్దు మీద అన్ని వివరాలు బడ్జెట్ కంటే ముందు ఇవ్వడం జరుగుతుంది.

తాటి వెంకటేశ్వర్లుగారు ఏజన్సీ ఏరియా గురించి చెప్పారు. ఏజన్సీ ఏరియాలో ఉండే రైతాంగానికి గిరిజనేతరులకు లోను మాఫీ కావాలంటే గిరిజన ఎమ్‌ఎల్‌ఏలతో సమావేశం పెట్టుకున్నాము. అవన్నీ కన్సిడర్ చేసే సమయంలో చేయడం జరుగుతుంది.

MADAM DEPUTY SPEAKER: The House is adjourned to meet again tomorrow at 10.00 A.M.

(The House then adjourned at 4.21 P.M to meet again at 10.00 A.M on Saturday, the 15th November, 2014.)

* * *

“Published under Rule 310 of the Rules of Procedure and Conduct of Business in the Telangana Legislative Council and Printed at the Assembly Press, Public Gardens, Hyderabad.”